



ESTD: 1999
www.voodayam.com

# వుదయం

ఆదిలాబాద్ | 26-10-2026 సోమవారం | సంపుటి : 14 | సంచిక : 44 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal | Follow us on






# "ఓటు మీదే.. పోరాటం మీదే"



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ఎఎంఎస్) :** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో నవంబరు 1న రామ్‌లీలా మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే ఈ ర్యాలీకి ప్రతిపక్ష నాయకుల కంటే భారతీయ జనతా పార్టీ (భాజపా), దాని మిత్రపక్షాల నాయకులే ఎక్కువ ప్రచారం కల్పిస్తున్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంత ఉత్సాహంగా ర్యాలీని ప్రచారంలోకి తీసుకెళ్తున్నందుకు భాజపా నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఏడు రోజుల పాటు కూడా ఇదే రకమైన సహకారాన్ని, అంకితభావాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు మరియు వ్యాపారులు ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

"దేశప్రజల ఓటు హక్కును అపహరిస్తున్నారు, ఇటువంటి అక్రమాలను ఏమాత్రం సహించేది లేదు. మౌనంగా ఉండే ప్రసక్తే లేదు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది పేర్లను తొలగించారు. ఈ అన్యాయాలపై ప్రశ్నించిన వారిపై లాఠీ ఛార్జ్ చేశారు. ఇప్పుడు వీటన్నిటికీ దేశం తిరుగుబాటుతో సమాధానం చెప్తోంది. అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలి. ఓటు మీదే, దానికోసం చేసే పోరాటం కూడా మీదే" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమాల వేదికగా పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ నిరసన ర్యాలీలో అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశించారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు మూడ్రోజుల పాటు పార్టీ పార్లమెంట్ సభ్యులందరూ న్యూఢిల్లీలోనే అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 1న జరిగే ఈ ర్యాలీకి సుమారు 10 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రాజధానిలో భద్రతను తీవ్రతరం చేసింది. శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించేందుకు శనివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో చర్చించారు.

## ప్రకృతి సాగు, నదుల పునరుజ్జీవనానికి ప్రాధాన్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ఎఎంఎస్) :** పన్నెండేళ్ల క్రితం విజయదశమి పండుగ రోజున ప్రారంభించిన 'మన్‌కీబాత్' ప్రసంగ కార్యక్రమం దేశ ప్రజల విశేష సహకారంతో విజయవంతంగా కొనసాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. రేడియో ద్వారా నిర్వహించిన 139వ 'మన్‌కీబాత్' ప్రసంగంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పంజాబ్ రాష్ట్రంలో సంప్రదాయ వ్యవసాయ అభివృద్ధికి జరుగుతున్న కృషిని, ఉత్తరాఖండ్‌లో మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ ప్రారంభపు రోజులను గుర్తుచేసుకుంటూ.. "పన్నెండేళ్ల క్రితం విజయదశమి పర్వదినాన పునాది పడిన ఈ ప్రయాణం నిరంతరాయంగా సాగుతోంది. ఈ మహత్తర కార్యంలో దేశప్రజలే నాకు మార్గదర్శకులుగా, భాగస్వాములుగా నిలిచారు. ప్రజల కఠిన శ్రమ, ధైర్యం, సేవా భావాన్ని కొనియాడేందుకు ఇదొక చక్కటి వేదికగా ఉపయోగపడుతోంది. తీర్థయాత్రలు మనసుకు ఎలాంటి పవిత్రతను ఇస్తాయో.. ఈ కార్యక్రమం కూడా నాకు అంతటి ఆత్మానందాన్ని అందిస్తోంది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. పంజాబ్‌లోని మాల్వా ప్రాంతంలో 'ఖేతీ విరాసత్ మిషన్' పేరిట ప్రకృతి వ్యవసాయం, పత్తి సాగును ప్రోత్సహిస్తున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రధాని ప్రశంసించారు. అలాగే ఉత్తరాఖండ్ రాష్ట్రం గఢ్వాల్ ప్రాంతంలోని హెవల్ నదికి పునర్జీవం పోసిన స్థానిక యంత్రాంగం, గ్రామస్థుల శ్రమను ఆయన కొనియాడారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా ఎండిపోయిన నదిని తిరిగి జలకళతో సంతరించుకునేలా చేశారని కొనియాడారు.

## తెలంగాణను ఏటీఎంగా మార్చేశారు



**హైదరాబాద్, అక్టోబర్ 25 (వుదయం) :** రాబోయే 2028 శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో భారత్ రాష్ట్ర సమితి (భారాస) మళ్లీ అధికారంలోకి వస్తుందని, తెలంగాణను తిరిగి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెడతామని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం రాహుల్ గాంధీకి నిధులు సమకూర్చే యంత్రంగా మారిపోయిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ కేటీఆర్ సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతను కలసి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటను ఎంతవరకు నిలబెట్టుకున్నారో వెల్లడించాలన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ.4,000 కోట్ల కేటాయింపు, ఆసరా పింఛన్లను రూ.4 వేలకు పెంపు, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేల సహాయం వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ, ప్రశ్నించిన ప్రజలపై అక్రమ కేసులు, బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు శృతిమించాయని, పాలకుల కుటుంబ సభ్యుల భూకబ్జాలు, వ్యాపార ఒప్పందాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రూ.200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకు తమ్ముడికి కట్టబెట్టడం, అమెరికాలోని మరో సోదరుడికి సంబంధించిన రూ.1,000 కోట్ల ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని హితవు పలికారు. ఢిల్లీలో కేంద్రంలో ఉన్న భాజపా మతపరమైన విభజన రాజకీయాలు చేస్తుంటే, తెలంగాణలోని కాంగ్రెస్ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు.

## ఆరు నెలల్లో 23 మరణశిక్షల తీర్పులు

**అలహాబాద్:** కేవలం ఆరు నెలల స్వల్ప వ్యవధిలోనే విభిన్న కేసులకు సంబంధించి 23 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన ఒక న్యాయమూర్తి బదిలీ కావడం ప్రస్తుతం న్యాయవర్గాల్లో చర్చనీయాంశమైంది. అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు సదరు న్యాయమూర్తిని ముజఫర్‌నగర్‌లోని కుటుంబ న్యాయస్థానానికి (ఫ్యామిలీ కోర్టు) బదిలీ చేసినట్లు అధికార వర్గాలు ధ్రువీకరించాయి. ప్రస్తుతం ఆయన వేగవంతమైన విచారణల న్యాయస్థానంలో (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కీలకమైన పలు తీర్పులు వెలువరించడం, అదే సమయంలో తన పరిధిలోని కేసుల ఉపసంహరణ విధానాలపై ఆయన ప్రశ్నలు సంధించిన తరుణంలోనే ఈ బదిలీ ఆదేశాలు వెలువడడం విశేషం. ముజఫర్‌నగర్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించిన రవి కుమార్ దివాకర్.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలోనే 11 కేసుల్లో 23 మందికి మరణశిక్ష విధిస్తూ తీవ్రమైన నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో బరేలీ ప్రాంతంలో పనిచేసిన సమయంలోనూ ఆయన 13 మరణశిక్షల తీర్పులు వెలువరించారు.

## ఇరాన్‌లో చర్చలు జరిపేందుకూ నాయకులు లేరు



**వాషింగ్టన్:** ఇరాన్ దేశంపై తీవ్రమైన సైనిక చర్యలు చేపడతామని హెచ్చరిస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ అగ్రనాయకత్వం పూర్తిగా కనుమరుగైపోయిందని, కనీసం శాంతి చర్చలు జరపడానికి కూడా ఆ దేశంలో ప్రతినిధులు దొరకడం లేదని ఎద్దేవా చేశారు. మధ్యంతర ఎన్నికల ప్రచార సభలో ఆదివారం ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ఇరాన్ వద్ద యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు లేదా సమర్థవంతమైన నాయకులు లేరు. వారి వద్ద ఏమీ మిగలలేదు. అగ్ర శ్రేణితో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా తుడిచిపెట్టుకుపోయింది. దౌత్యపరమైన చర్చలు జరపాలన్నా అవతలి వైపు ఎవరూ కనిపించడం లేదు. అందుకే ప్రస్తుతానికి దాడులను తాత్కాలికంగా నిలిపివేశాం. అయితే శాంతి ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్ తీవ్ర పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది" అని ట్రంప్ హెచ్చరించారు. గతంలో జరిగిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు కీలక మిలిటరీ, రాజకీయ నేతలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నాయకత్వ బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ కూడా తీవ్రంగా గాయపడ్డారనే వార్తలు వచ్చాయి. ప్రస్తుతం తాత్కాలిక అవగాహనతో ఇరుదేశాల మధ్య దాడులు తగ్గినప్పటికీ, హర్మూజ్ జలసంధి ప్రాంతంలో అక్కడక్కడ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. నవంబర్ 3న అమెరికాలో మధ్యంతర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈలోగా ఒప్పందం కుదరకపోతే అమెరికా వైమానిక, నౌకాదళాలు మళ్లీ విరుచుకుపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ పరిణామాలు గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. అమెరికా హెచ్చరికలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు.

## కారులో వచ్చి బలవంతంగా ఎత్తుకెళ్లిన అపరిచితులు

**హైదరాబాద్, అక్టోబర్ 25 (వుదయం) :** నగరంలోని గచ్చిబౌలి రక్షకభట నిలయం (పోలీస్ స్టేషన్) పరిధిలో ఒక మెత్తంశాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగి అపహరణకు గురైన ఉదంతం తీవ్ర కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి ప్రాంతానికి చెందిన శ్యామ్ నాగ్ అనే యువకుడు హైదరాబాద్‌లోని గోపన్‌పల్లి, ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటూ మెత్తంశాల రంగంలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం రాత్రి తన బాల్యమిత్రుడు భార్గవ్‌రాజ్‌తో కలసి గోపన్‌పల్లిలోని మద్యం దుకాణంలో మద్యం సేవించారు. అనంతరం భోజనం చేసేందుకు ఎన్టీఆర్ నగర్‌కు చేరుకోగా, అకస్మాత్తుగా నాలుగుచక్రాల వాహనంలో (కారులో) వచ్చిన కొందరు అపరిచిత వ్యక్తులు శ్యామ్‌నాగ్‌ను బలవంతంగా వాహనంలోకి గుంజుకెళ్లారు. తన మిత్రుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని భార్గవ్‌రాజ్ వెంటనే అత్యవసర సహాయక సంఖ్య 112కు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. తక్షణమే రక్షణ యంత్రాంగం రంగంలోకి దిగి శ్యామ్ నాగ్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, ఆయనను సురక్షితంగా రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## నీటి ట్యాంకర్‌ను ఢీకొట్టిన ఆటో

### అక్కడికక్కడే ఇద్దరు మృతి

**సంగారెడ్డి అక్టోబర్ 25 (వుదయం) :** సంగారెడ్డి జిల్లా కొల్లూరు ప్రాంత సమీపంలో ఉన్న బాహ్య వలయ రహదారిపై చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానిక పోలీసుల సమాచారం ప్రకారం.. కొల్లూరు వద్ద రహదారి మధ్యలోని విభాజకం (డివైడర్)పై ఉన్న మొక్కలకు నీళ్లు పోసే పనిలో నియోజిత కార్మికుడు శ్రీనివాస్ అలియాస్ వీరు నిమగ్నమై ఉన్నారు.

### Documents Lost

రంగారెడ్డి జిల్లా చందానగర్ గ్రామానికి చెందిన వడ్డెబోయిన రవితేజ తండ్రి కృష్ణ హైదరాబాదు నుండి తన అత్తగారైన కలుకోవ గ్రామానికి వస్తున్న సమయంలో అక్టోబర్ 13న 10వ తరగతి మెమో, ఇంటర్ మెమో, బిటెక్ మెమో,డిగ్రీ మెమో యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్ కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు మిస్ అయినవి. కావున ఎవరికైనా దొరికినట్లయితే 9701232468 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు అని మనవి.

## ఇంతే కదా...!










# కరువు రాకముందే ధరల దోపిడీనా?!



## పౌర్ణమి ఆదివారం సందర్భంగా శ్రీ భవాని మందిరంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు

**సదాశివపేట అక్టోబర్ 25 (వుదయం ):**
సదాశివపేట పట్టణంలోని హాట్కర్ పేట భవసాగర్ క్షత్రియ సమాజ్‌కు చెందిన శ్రీ భవాని మందిరంలో పౌర్ణమి ఆదివారం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీ భవాని అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సదాశివపేట పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించారు.

పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ భవాని అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శంకర్ గౌడ్, అర్జున్, తులసి దాస్, హరి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- బియ్యం బస్తాపై రూ.400 వడ్డింపు!
- ఎల్‌నినో పేరుతో ధరల మంట.. సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెంపు
- 14 రోజుల్లోనే రూ.1,600 నుంచి రూ.2,000కు చేరిన ధర.. అధికారుల నిఘా ఏమైంది?
- ప్రజల ఆకలిపై వ్యాపార లెక్కలా? ధరల పెరుగుదలపై విచారణ ఏదీ?

**గద్వాల అక్టోబర్ 25 (వుదయం కరస్పాండెంట్ )**
కరువు ఇంకా ముంచుకొచ్చిందో లేదో తెలియదు.. పంటల దిగుబడులపై ప్రభావం ఎంతన్నది తేలాల్సి ఉంది. కానీ బియ్యం ధరలు మాత్రం అప్పుడే చుక్కలనంటుతు న్నాయి. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్యుడి బతుకు భారమవుతుంటే.. మార్కెట్‌లో జరుగుతున్న పరిణామాలపై అధికార యంత్రాంగం ఏం చేస్తోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎల్‌నినో పేరుతో ధరల పెంపునకు తెరలేపుతున్నారా? నిజమైన కొరత లేకుండానే వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
అక్టోబర్ 10న రూ.1,600గా ఉన్న 25 కిలోల సన్న బియ్యం (సోనామసూరి) బస్తా ధర.. అక్టోబర్ 24నాటికి రూ.2,000కు చేరినట్లు వినియోగదారులు చెబుతు న్నారు. అంటే కేవలం 14 రోజుల్లోనే రూ.400 పెరుగుదల! ఇది చిన్న మార్పు



కాదు.. కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై పడుతున్న అదనపు భారం. ఇప్పటికే నిత్యావసరాల ధరలతో సతమత మవుతున్న ప్రజలకు బియ్యం ధరల పెరుగుదల మరింత గుదిబండగా మారుతోంది. ఎల్‌నినో సాకుతో ఎంతకాలం ఈ బాదుడు? ధరల పెరుగుదలకు కారణం అడిగితే 'ఎల్‌నినో.. కరువు ప్రభావం' అంటూ సమాధానాలు వస్తున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. మరి మార్కెట్‌లో బియ్యం నిల్వలు ఎంత ఉన్నాయి? సరఫరా తగ్గిందా? టోకు ధరలు నిజంగానే పెరిగాయా? లేక అంచనాల పేరుతో ముందుగానే ధరలు పెంచు తున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది. వాతావరణ అంచనాలను చూపించి ధరల పెరుగుదలను సమర్థించలేం. అదే సమయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా వ్యాపారులపై ఆరోప ణలు చేయడమూ సరికాదు. అందుకే మార్కెట్ నిల్వలు, సరఫరా, టోకుచిల్లర ధరలపై తక్షణ విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. మార్కెట్‌పై నిఘా నిద్రపోతోందా? నిత్యావసరాల ధరల్లో ఇంతటి మార్పు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులు అప్రమత్తం కావాలి. ధరల పెరుగుదలకు కారణాలను పరిశీలించాలి. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం లేదా చట్టవిరుద్ధంగా అధిక ధరలకు విక్రయించడం వంటి ఉల్లంఘనలు ఉన్నాయా అన్నది తనిఖీ చేయాలి. తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ధరలు పెరిగిన తర్వాత ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడం.. అధికారులు పరిశీలిస్తామని చెప్పడం.. ఆ తర్వాత పరిస్థితి యథాతథంగా కొనసాగడం పరిపాటిగా మారకూడదు. ప్రజలకు నిత్యావసరాలు అందుబాటులో ఉండేలా చూడటంలో ముందస్తు పర్యవేక్షణే కీలకం. ధరల సెగ.. పేదవాడి వంటింటికే! బియ్యం విలాస వస్తువు కాదు.. ప్రతి కుటుంబానికి నిత్యావసరం. బస్తాపై రూ.400 అదనపు భారం పడితే నెలవారీ ఖర్చులు పెరగకుండా ఎలా ఉంటాయి? రోజువారీ కూలీతో కుటుంబాన్ని నెట్టుకొచ్చే వ్యక్తి నుంచి పరిమిత ఆదాయంతో జీవించే ఉద్యోగి వరకు ఈ పెరుగుదల ప్రభావం చూపుతుంది. ఆదాయం అదే స్థాయిలో ఉండగా ఖర్చులు మాత్రం పెరుగుతుంటే కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోవాల్సిందే.ప్రజా సంక్షేమం అంటే పథకాలు ప్రకటించడమే కాదు.. మార్కెట్‌లో ప్రజలు మోసపోకుండా చూడటం, నిత్యావసరాల ధరలను పర్యవేక్షించడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడం కూడా అంతే ముఖ్యం. ప్రజల సమస్యలు తీవ్రమయ్యాక స్పందించడం కంటే.. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడమే బాధ్యతాయుత పాలనకు నిదర్శనం. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి!బియ్యం ధరల పెరుగుదలపై సమగ్ర విచారణ జరపాలి. అక్టోబర్ 10 నుంచి 24 వరకు ధరల్లో వచ్చిన మార్పునకు కారణాలను గుర్తించాలి. మార్కెట్ నిల్వలు, సరఫరా పరిస్థితులు, టోకుచిల్లర ధరలను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి. అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కరువు వస్తే ప్రజలను ఆదుకోవాలి.. కరువు పేరుతో ధరలు పెరిగితే వాస్తవాలను వెలికితీయాలి. ప్రజల ఆకలిని వ్యాపార లాభాలకు అవకాశంగా మార్చే పరిస్థితులకు తావివ్వకూడదు. ప్రశ్న ఒక్కటే.. పక్షం రోజుల్లో బియ్యం బస్తాపై రూ.400 భారం పడిందన్న ఆందోళన వినిపిస్తుంటే.. ధరల పెరుగుదలకు కారణమేంటో తేల్చే బాధ్యత ఎవరిది? ప్రజల జేబులకు చిల్లులు పడిన తర్వాతే అధికారులు మేల్కొంటారా? కరువు రాకముందే ధరల సెగ.. ప్రజలపై భారం పడుతుంటే పాలనా యంత్రాంగం ఇకనైనా మేల్కొనాలి!

# బసవరాజ్ శ్రీనన్న అంటే ఒక ప్రభంజనం

- పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు
- నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం
- మెగా ఫ్యామిలీ కి అత్యంత ఆప్తుడు మా మెగాస్టార్ చిరంజీవి స్నేహితుడు
- జనసేన పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్
- తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ నీ కలిసిన మెగా అభిమానులు, జనసేన పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బసవరాజ్ శ్రీనివాస్**
హైదరాబాద్ : అంటే ఒక ప్రభంజనమని BSSF సంస్థను స్థాపించి చైర్మన్ గా



ఉంటూ కరోనా టైం నుండి ఇప్పటివరకు నిరంతరం ఎంతోమంది పేద ప్రజల కోసం సహాయం చేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ అని షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా బసవరాజ్ శ్రీనివాస్ నియమితులై తొలిసారి గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మీదుగా వెళుతున్న సందర్భంలో రాజు నాయక్ ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ నీ కలిసిన , జనసేన పార్టీ, కాంగ్రెస్, పార్టీ నాయకులు మెగా అభిమానులు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ప్రజా సేవలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. బసవరాజ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. కష్టకాలంలో కరోనా టైంలో ఎంతోమంది కి తమ ట్రస్టు ద్వారా పేద ప్రజలని ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి బసవరాజ్ శ్రీనివాస్ అన్నారు. అంత మంచి మనసున్న గొప్ప వ్యక్తి నీ తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అష్రఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రూప్లా నాయక్, మెగా అభిమాని పరమేష్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు రామకృష్ణ, పొత్తిగంటి బాలరాజ్, ఓరుగంటి రమేష్, పిట్టల మహేష్, మహేష్, భాస్కర్ నాయక్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో వ్యక్తి అదృశ్యం

- ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి!
- 35 ఏళ్ల ఎలక్ట్రీషియన్ కోసం పోలీసుల గాలింపు
- ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని చేవెళ్ల పోలీసుల విజ్ఞప్తి

**చేవెళ్ల, అక్టోబర్ 25 (వుదయం)**
చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామానికి చెందిన వరకాల నరేష్ (35) అదృశ్యమయ్యాడు.ఈ ఘటనపై అతని భార్య మొకిల బాలమణి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. నరేష్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సుమారు నాలుగేళ్ల క్రితం బాలమణితో వివాహం జరిగింది. వివాహానంతరం కొంతకాలం చేవెళ్లలో అద్దె గదిలో నివసించిన ఈ దంపతులు,అద్దె చెల్లింపులో ఇబ్బందుల కారణంగా బాలమణి తల్లిదండ్రుల గ్రామమైన కౌకుంట్లకు వచ్చి ఉంటున్నారు.ఈ క్రమంలో అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో హాలులో నిద్రిస్తున్న నరేష్ కనిపించకుండా పోయాడు.కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు సమీప పొలాల్లో వెతికినా అతని ఆచూకీ లభించలేదు.



దీంతో భార్య పోలీసులను ఆశ్రయించింది.అదృశ్యమైన వ్యక్తి వివరాలు
పేరు: వరకాల నరేష్
వయస్సు: 35 సంవత్సరాలు
వృత్తి: ఎలక్ట్రీషియన్
ఎత్తు: సుమారు 5 అడుగుల 7 అంగుళాలు
శరీర ఛాయ: చామనఛాయ
ముఖం: గుండ్రని ముఖం
అదృశ్యమైన సమయంలో ధరించిన దుస్తులు: తెల్లటి చొక్కా, నల్లటి ప్యాంటు
తెలిసిన భాషలు: తెలుగు, హిందీ
ఆచూకీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి
అదృశ్యమైన వరకాల నరేష్ ఎక్కడైనా కనిపించినా,అతని ఆచూకీ గురించి ఏదైనా సమాచారం తెలిసినా వెంటనే చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు లేదా 8978855021 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతో అదృశ్యమైన వ్యక్తిని గుర్తించేందుకు సహకరించాలని కోరారు.

# మాగనూరు నూతన ఎస్ఐకి బీఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం




**మాగనూర్ అక్టోబర్ 25(వుదయం న్యూస్)**
మాగనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మహేందర్ రెడ్డిని ఉమ్మడి మాగనూరు మండల పీఏసీఎస్ చైర్మన్ కొత్తపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ బాబు, అమ్మపల్లి సర్పంచ్ నర్సింలు, గురువులింగంపల్లి సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాగనూరు మండల యువజన అధ్యక్షుడు పల్లె మారెప్ప, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఏగునూరు వెంకటేష్, కురువ మారెప్ప, అచ్చంపేట పరుశరాములు, కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణానికి భూమిపూజ

**హకీంపేట నరసింహా రెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమం**

**బషీరాబాద్, (వుదయం అక్టోబర్ 25):**
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన సత్రం ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హకీంపేటకు చెందిన నరసింహా రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన సేవలు అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా స్థానికులు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, పెంటప్ప, ముకుందు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను పాఠశాలలకు పంపించండి!

- తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ రాములు నాయక్ విజ్ఞప్తి

**కోహీర్, అక్టోబరు 25 (వుదయం ప్రతినిధి):**
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని, పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (TSWREIS) ప్రిన్సిపాల్ రాములు నాయక్ విజ్ఞప్తి చేశారు. పిల్లలను ప్రతిరోజూ పాఠశాలలకు క్రమం తప్పకుండా పంపిస్తూ, వారి విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని ప్రిన్సిపాల్ కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా పాఠశాలలో విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరుకావడం వల్ల పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు జ్ఞానం, క్రమశిక్షణ, సామాజిక విలువలను అలవర్చుకుంటారని తెలిపారు. తరగతులకు క్రమం తప్పకుండా హాజరుకావడం వల్ల అభ్యసన సామర్థ్యం పెరిగి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. పిల్లల చదువులకు ఆటంకం కలిగించే పరిస్థితులను తల్లిదండ్రులు నివారించాలని కోరారు.పిల్లలు పాఠశాలకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని రాములు నాయక్ సూచించారు. ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే పాఠశాలల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

# జె యస్ యస్ వర్ధన్





అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారమవుతున్న ది ట్రేటర్స్ షో ఇప్పటికే ఆరు ఉత్కంఠభరితమైన ఎపిసోడ్‌లను పూర్తి చేసుకుంది. ప్రతి ఎపిసోడ్‌లోనూ ఊహించని మలుపులు, ఆసక్తికరమైన వ్యూహాలు, మైండ్ గేమ్స్‌తో షో మరింత ఉత్కంఠగా ముందుకు సాగుతోంది.
"
అదేవిధంగా ప్యాలెస్ లో జరిగే ఆక్టివిటీస్ లో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేస్తూ టాప్ పెర్ఫార్మర్ గా అందరినీ మెప్పిస్తున్నారు. ఎలాంటి ఆక్టివిటీ ఇచ్చిన సక్సెస్ ఫుల్ గా చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు.

ఉన్న అందరి కంటెస్టెంట్స్ లో బుద్ధి, బలం ఉన్న వ్యక్తి వర్ధన్. తన బుద్ధి బలంతో స్ట్రాటజీలతో ట్రైటర్స్ ని కనిపెట్టడం కోసం చాలా కృషి చేశాడు. తన భుజ బలంతో ఉన్న గేమ్స్ నీ కూడా చాలెంజ్ గా తీసుకుని ఆడడంలో ముందున్నాడు.
ఓట్ల లెక్కింపులో మోనిషా తనకు వ్యతిరేకంగా ఉందని తెలిసినా, ఆటలో మోనిషాను గెలిపించి, ఆమెను కాపాడి, తన వైపు తిప్పుకోవాలనే వ్యూహంతోనే రాహత్ ఆమెను ఎంచుకున్నాడనే విషయాన్ని వర్ధన్ స్పష్టంగా వివరించారు. ఇతరులు గమనించని ఈ వ్యూహాన్ని తన బుద్ధిబలంతో విశ్లేషించి, రాహత్ అసలు గేమ్ ప్లాన్‌ను అందరికీ అర్థమయ్యేలా చెప్పి, రాహత్‌ను షో నుంచి బయటకు పంపించడంలో కూడా కీలక పాత్ర పోషించారు!
ఇప్పటి వరకూ అమెజాన్ ప్రైమ్ రిలీజ్ అయిన 6 ఎపిసోడ్స్ ఒక ఎత్తు అయితే, లాస్ట్ ఎపిసోడ్ మాత్రం next లెవెల్... అందరూ సాయి వర్ధన్ వెళ్లిపోతాడు అనుకుంటే , Raahat వెళ్ళిపోవడం ...అసలు ప్లేయర్స్ కి గానీ , ఆడియన్స్ కి గానీ గేమ్ లో ఏమి జరుగుతుందో ..ఏమి అర్థం కాలేదు...పొద్దునే లేచి టిఫిన్ తినడం ఇంత భయంకరం గా ఉంటుందా !! అనేది ప్రతి ప్లేయర్ కి ఉంది. ఇదిలా ఉంటే ఈ షో చూస్తున్న వాళ్ళకి ట్రైటర్స్ స్ట్రాంగ్ ప్లేయర్స్ ను టార్గెట్ చేస్తున్నారు అని అనుకుంటున్నారు.. ఇక 6 వ ఎపిసోడ్ ఎండింగ్ ట్విస్ట్ ఎవరికీ అర్థం కాలేదు... "మై డియర్ ట్రేటర్... దమ్ముంటే ఈరోజు రాత్రి నన్ను బతికించు! రేపు మాత్రం నేను నిన్ను చంపేస్తా!! అని ఎందుకు అన్నారు.. నెక్స్ట్ ఎపిసోడ్ లో యస్ యస్ వర్ధన్ ఉంటారా ? వెళతారా ? అప్పటికే హిట్ లిస్ట్‌లో ఉన్న వర్ధన్‌ను మిషన్‌లో కూడా ఎవరూ కాపాడలేకపోవడంతో, శ్రావ్య, ధనుంజయ లతో పాటు వర్ధన్ కూడా ఆషికా కత్తికి దగ్గరయ్యారు. ఈ ముగ్గురిలో ఎవరు షో నుంచి ఎలిమినేట్ అవుతారనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ ఆసక్తికరమైన ఉత్కంఠకు తెరపడాలంటే వచ్చే గురువారం వరకు వేచి చూడాల్సిందే!

## అక్రమ మట్టి రవాణాపై పోలీసుల కొరడా!



**టిప్పర్ స్వాధీనం.. యజమాని, డ్రైవర్‌పై కేసు**

**గద్వాల అక్టోబర్ 25 (వుదయం కరస్పాండెంట్)**
అక్రమ మట్టి రవాణాపై గద్వాల రూరల్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామునే రంగంలోకి దిగిన పోలీసులు ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మట్టి తరలిస్తున్న టిప్పర్ (TS08UF5564)ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. జమ్మిచేడు గ్రామానికి చెందిన టిప్పర్ యజమాని సత్తన్నతో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. అక్రమ మట్టి రవాణా వ్యవహారాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపునకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసుల చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

**సదాశివపేట అక్టోబర్ 25 (వుదయం ):**
సంగారెడ్డి పట్టణంలో షేక్ మహబూబ్ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు
సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ హోటల్‌లో తెలంగాణ యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన



శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ, షేక్ మహబూబ్ మీడియా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు, సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ (బి వై జె ఎఫ్) నాయకులు, మీడియా మిత్రులు, పాత్రికేయులు, షేక్ మహబూబ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సొంతగూటికి చేరిన వార్డు సభ్యులు ముక్కెర రేణుక, భాస్కర్!



**జగదేవపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ముక్కెర రేణుక, భాస్కర్ తిరిగి ఆదివారం కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. రెండు రోజుల క్రితం తమకు బలవంతంగా బీఆర్ఎస్ కండువా కప్పారని, తాము ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని భాస్కర్ స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తిరిగి పార్టీ కండువా కప్పుకున్న ఆయన, కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడించారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నేతలు

### స్థానిక ఉత్పత్తుల కొనుగోలుకు ప్రాధాన్యమివ్వాలి.. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

**ముషీరాబాద్, అక్టోబర్ 25(వుదయం )**



ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 139వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నివాసంలో ప్రత్యేకంగా వీక్షించారు. డాక్టర్ కె. లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం మోరిస్‌టౌన్ నగర డిప్యూటీ మేయర్ శివ ఎస్. జొన్నాడ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్‌తో పాటు బీజేపీ ఐటీ సెల్ నాయకులు పాల్గొని ప్రధాని ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు.
ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశాభివృద్ధి, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, వైద్య సేవలు, చిరుధాన్యాల సాగు, జాతీయ ఐక్యత వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. దీపావళి పండుగ నేపథ్యంలో స్థానిక చేతివృత్తుల కళాకారులు, చిన్న వ్యాపారులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారి జీవనోపాధికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
అలాగే, దేశంలో టెలీమెడిసిన్ సేవల విస్తరణలో భాగంగా 'ఈసంజీవని' ద్వారా 50 కోట్ల టెలీ కన్సల్టేషన్లు పూర్తయిన విషయాన్ని ప్రస్తావించారు. ఈశాన్య భారతంలోని గ్రామాల్లో చిరుధాన్యాల సాగు మళ్లీ ఊపందుకోవడాన్ని అభినందిస్తూ, సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరాన్ని వివరించారు.
అక్టోబర్ 31న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జాతీయ ఐక్యతా స్ఫూర్తిని చాటాలని ప్రధాని పిలుపునిచ్చారు.
ప్రధాని సందేశాలు ప్రజల్లో దేశభక్తి, స్వదేశీ ఉత్పత్తులపై ఆదరణ, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు పేర్కొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిపై యువత సమరశంఖం!

### నశాముక్త్ భారత్ సైకిల్ ర్యాలీలో రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువత ఆరోగ్యమే దేశానికి బలం



**ముషీరాబాద్, అక్టోబర్ 25 (వుదయం):** మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా.. డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడేందుకు అవగాహన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నశాముక్త్ భారత్ సైకిల్ ర్యాలీ లో ఆయన ఉత్సాహంగా పాల్గొని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతకు సందేశమిచ్చారు.
బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ సమీపంలో ప్రారంభమైన ఈ ర్యాలీ సుమారు 8 కిలోమీటర్లు సాగి అశోక్‌నగర్ చౌరస్తా వద్ద ముగిసింది. డాక్టర్ కె. లక్ష్మణ్ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొనడం ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.
ర్యాలీ ముగిసిన అనంతరం డాక్టర్ కె. లక్ష్మణ్‌తో పాటు పాల్గొన్న వారంతా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా పోరాడుతామని, యువతలో అవగాహన కల్పిస్తూ నశాముక్త్ భారత్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వ్యసనం యువత ఉజ్వల భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతోందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడం ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, కుటుంబాలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు, యువజన సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తూ, యువతను సన్మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.
యువత బలహీనపడితే దేశ భవిష్యత్తు బలహీనపడుతుంది.. యువత ఆరోగ్యంగా, చైతన్యవంతంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. అందుకే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి యువకుడు ఉద్యమంలో భాగస్వామి కావాలని ఈ సైకిల్ ర్యాలీ పిలుపునిచ్చింది.
డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఆరోగ్యకరమైన జీవితానికి స్వాగతం పలకండి.. నశాముక్త్ భారత్ నిర్మాణానికి నడుం బిగించండి!

## గ్యార్మి వేడుకల్లో పాల్గొన్న బొల్లారం నాయకులు



**జిన్నారం అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):** బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ హజరత్ గౌస్ ఈ ఆజాం దస్తగీర్ దర్గాలో మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మి వేడుకల్లో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలు, చాదర్ సమర్పించారు, అనంతరం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ ముస్లిం సఖ్యతకు గ్యార్మి ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ముస్లింలకు గ్యార్మి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ సోదరులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మైనార్టీ సభ్యులు గోస్ లడ్డు అబ్దుల్ కరీం అబ్దుల్ సలీం అప్రోచ్ అబ్దుల్ ఖాదీర్ మక్కాముద్దీన్, అన్వర్, ఫజీల్, అబ్దుల్, సాదిక్, యాకుబ్, ఖదీర్, బాలమణి, లక్ష్మి, నాయుడు, గణేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం



**జిన్నారం అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):** బిజీ లైఫ్ లో ఆరోగ్యంపై శ్రద్ధ కనబరుస్తూ స్థానిక యువత, పెద్దలు యోగాసనాలపై ఆసక్తి కనబరుస్తున్నారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రతిరోజు యువత పెద్దలు ఒకచోట చేరి వివిధ యోగాసనాలు వేస్తున్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని వారు పేర్కొంటున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని, యువతతో పాటు అన్ని వయసుల వారు యోగాపై ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు వివేకానంద, నరసింహారెడ్డి, రామ్మూర్తి చారి, రంగారెడ్డి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

### జీహెచ్ఎంసీ కార్మికుడిని ఢీకొట్టిన ఆటో ట్రాలీ.. ఇద్దరూ దుర్మరణం

### హైదరాబాద్ నుంచి ముత్తంగి వైపు వెళ్తుండగా ఘటన

**రామచంద్రాపురం,అక్టోబర్ 25(వుదయం)**





ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. డివైడర్‌లోని చెట్లకు నీరు పోస్తున్న జీహెచ్ఎంసీ కార్మికుడిని ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కార్మికుడితో పాటు ఆటో నడుపుతున్న వ్యక్తి కూడా మృతి చెందినట్లు తెలిసింది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. జీహెచ్ఎంసీ సిబ్బంది వాటర్ ట్యాంకర్ (నంబరు టీ ఎస్ 12 యూ డి 6099)తో ఓఆర్ఆర్ డివైడర్‌లోని చెట్లకు నీరు పోస్తున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ముత్తంగి వైపు వెళ్తున్న ఆటో ట్రాలీ (నంబరు టీ ఏస్ 07 డబ్ల్యూ 9174) వేగంగా వచ్చి నీరు పోస్తున్న కార్మికుడు శ్రీనివాస్ అలియాస్ వీరు (30)ను ఢీకొట్టినట్లు సమాచారం.

**ప్రమాదంలో ఇద్దరి మృతి**

ఈ ఘటనలో శ్రీనివాస్‌తో పాటు ఆటో నడుపుతున్న శ్రీనాథ్ (సుమారు 25-30 ఏళ్లు) తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి పరిస్థితులపై పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ప్రమాదానికి గల కారణాలు, వాహనాల వేగం, ఘటన జరిగిన తీరుపై పోలీసులు దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. మృతుల పూర్తి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన ఇతర అంశాలు అధికారిక సమాచారం వెలువడిన తర్వాత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## అయ్యప్ప స్వాముల మహా పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం: అక్టోబర్ 25 (వుదయం) :** బీహెచ్ఈఎల్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శబరిమలలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు అయ్యప్ప స్వాములు చేపట్టిన మహా పాదయాత్రను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆదివారం ఉదయం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఈ మహా పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మనిగ్రహాన్ని అలవర్చుకోవడంలో ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి పట్ల అచంచలమైన భక్తిశ్రద్ధలతో చేపట్టే పాదయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని తెలిపారు. శబరిమల యాత్రను భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో కొనసాగిస్తూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి

### బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయప్రసాద్



బాచుపల్లి, అక్టోబర్ 25,(వుదయం ప్రతినిధి ): నిజాంపేట్ సర్కిల్, బాచుపల్లికి చెందిన తలారి శిరీష వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50,000/ఎల్ఓసీ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సిఫారసు మేరకు చికిత్స కోసం ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సీఎం సహాయ నిధి ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం అని,మెరుగైన వైద్య చికిత్స కోసం అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్, బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25,(వుదయం ప్రతినిధి ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప దీక్షాదారుల కోసం 25 అక్టోబర్ నుండి డిసెంబర్ 20 వరకు ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన (నిత్య అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నాచారం మురళి యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, ఇంద్రకుమార్ దేవ్, సతీష్, హరిబాబు, 125 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, అయ్యప్ప స్వామి భక్తులు, దీక్షాదారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డపోతారం బీఆర్ఎస్ నాయకులు

### - దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానం



జిన్నారం అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి) : దసరా పండుగను పురస్కరించుకొని గడ్డపోతారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నగరంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు హరీష్‌రావుతో పండుగ విశేషాలను పంచుకున్నారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. పండుగల సందర్భంగా నాయకులు పరస్పరం కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ఆత్మీయతను, స్నేహభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కుమార్ యాదవ్‌తో పాటు నాయకులు గణేష్,పెంటేష్, సాయి, ధర్మయ్య, నవీన్, సురేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాపూర్ మరియు బీరంగూడలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు



**అమీన్పూర్ అక్టోబర్ 25 వుదయం :** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్‌రావు గారు ఆదివారం పర్యటించారు. బీరంగూడ లోని శ్రీ లక్ష్మీ గణపతి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయానికి దర్శించుకుని.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన మహా రుద్రాభిషేకం, పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన సీనియర్ నాయకులు పెంటేష్



జిన్నారం అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి) : గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెంటేష్ ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావుకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. పండుగ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**IN THE COURT OF THE XI JUNIR CIVIL JUDGE, CCC,AT. SECUNDERABAD**
**O.S.NO. 639 OF 2026**
**Between :**
SMT.SALVERU ANITHA & OTHERS ...PALINTIFFS
**AND**
THE TAHASILDAR & ANOTHER ...DEFENDANTS
To
ALL CONCERNED
Whereas the above named plaintiffs have filed above suit against you . You are hereby summoned to appear in this court in person or by a pleader on 28-10-2026 at 10.30 `O` clock, failing which the matter will be heard and determined in your absence as exparte.
(BY ORDER OF THE COURT)
**Sd/-**
**M/S.Dr.NAGESHPACHIMATLA**
**SMT.P.PUSHPAMALA**
**P.RAJESWARA RAO**
**B.SHANKER,**
**ADVOCATES**
**o/o H.NO.1-34, `A` Block ,**
**S-213,GREEN GOLD APTS,**
**MALKAJGIRI, HYD.47.**
**Cell: 9394755591**

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**M V.OP. NO.3127 OF 2025**
**Between :**
Janga Madhu ...Petitioner
**AND**
Mohmmad Muneer Uddin and Others ...Respondents
1. Mohmmad Muneer Uddin,S/o.Md Basheer Uddin,Occ:Owner of Auto bearing No.TG-13-T-1976,R/o.H.No.18-8-233/77,Riyasath Nagar,Santhosh nagar,Saidabad,Hyderabad. .......Respondent 1
2. N.Shoban,S/o.N.Pandya,Occ:Driver of Auto bearing No.TG-13-T-1976,R/o.Plot No.59,Press Colony,Malakpet,Hyderabad. .......Respondent 3
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favour of the petitioner. The Hon'ble Court posted the above case on 28-10-2026 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
**(BY ORDER OF COURT)**
**Sd/-**
**M/s.G Sai Babu**
**T.Manjula**
**ADVOCATES, Ram Mohan Towers,Huda Complex, Saroor Nagar, HYDERABAD**

ఉష
వుదయం సాహిత్యం

# ఓ మనిషి ప్రయత్నమే ప్రగతికి ప్రథమ సోపానం

ఓ మనిషి
గమ్యం చేరే దారుల్లో
గాయలెన్నో ఎదురైనా
ఆశల రెక్కలు విరిగిపడి
చీకటి నిన్ను ముంచినా
ప్రయత్నం ఆపిన రోజే కదా
అసలైన ఓటమి నీకయ్యేది

చేసే ప్రయత్నంలో
పడిపోవడం తప్పు కాదు
పడిపోయాక లేవక పోవడమే
తప్పు పడిపోయిన ప్రతిసారి
విత్తనంలా మొలకెత్తాలి

కానీ మట్టిలో
కలిసిపోవద్దు
సముద్రపు అలలు
పడిలేస్తూనే ఉంటాయి
వాటిని చూసి స్పూర్తి పొందాలి

అపజయాల అడుగులపైనే
నిర్మించబడుతుంది గెలుపు
కోట
వేగం తగ్గిన పర్వాలేదు
కానీ అడుగులు ఆగిపోకూడదు

అలలు ఎదురవుతున్నాయని
పడవను ఒడ్డున నిలిపేస్తే
సముద్రాన్ని జయించలేము

అలాగే ఓటమి భయముతో
ప్రయత్నాన్ని ఆపేస్తే జీవితంలో
గెలువలేము

నాడు బ్రిటిష్ సైన్యం ముందున్నా
వెనుకడుగు వేయలేదు సుభాష్
చంద్ర బోసు సైన్యం
జాతి స్వేచ్ఛకై పోరాడి
సాధించెను నవ శకం
చరిత్ర నిలిపిన వీరులంతా
నిరంతరం శ్రమించిన వారే
కదా

కరెంటు బల్బును
వెలిగించేందుకు

ఎడిసన్ వేలసార్లు
విఫలమయ్యాడు
ప్రయత్నం ఆపలేదు
కాబట్టే జగత్తుకే
వెలుగులు పంచాడు

అపజయమే నీ తొలి
పాఠమైతే విజయమే
నీ చివరి గమ్యమౌతుంది

కలలు కనండి వాటిని నిజం
చేసుకోండి నిద్రలో వచ్చేవి కావు
కలలు అంటూ అబ్దుల్ కలాం
చెప్పిన మాట యువతను
నడిపించే ప్రగతి బాట కావాలి

లేవండి మేల్కొనండి !గమ్యం
చేరే వరకు విశ్రమించకండి
అన్నాడు వివేకానందుడు
ఆవీరుని మాటలు
నీ ఆయుధాలుగా సాగిపోవాలి
నువ్వు నవ యుగ విజేతగా
చరిత్రలో నిలిచి పోవాలి

యువతరమా? మేల్కొను!
ఇక నీలో ఉంది అంతశక్తి
నిరాశ నీలో నింపకు
ఆందోళన ఊబిలో చిక్కుకోకు
లక్ష్యసాధనలో దూసుకుపో

సడలని సంకల్పంతో
ముందుకు సాగు
నీశ్రమ ఎన్నటికీ వృథా పోదు
సాగే నదికి ప్రవాహమే బలం
పోరాడే మనసుకు ప్రయత్నమే
ప్రాణం ఆశను వదిలి
వెనుకడుగు వేయకు విజయం
నీ కోసం వేచి చూస్తుంది
ఆగిపోతే నువ్వు చరిత్రలో
కలిసిపోతావు

ప్రయత్నిస్తే కొత్త చరిత్ర
సృష్టిస్తావు
కొత్త చరిత్ర సృష్టించడం
నీ లక్ష్యం కావాలి
వేగం తగ్గిన పర్వాలేదు
మీప్రయత్నమనే ప్రయాణాన్ని

ఆపకండిఆగిపోయిన
ప్రవాహానికి
గుర్తింపు లేదు నిరంతరం సాగే
ప్రయత్నానికి ఓటమి లేదు

ఆత్మవిశ్వాసం సంకల్పం
పట్టుదల ఆయుధాలుగా
యువత సాగిపోవాలి
వికసిత భారత లక్ష్య సాధనకై
అభివృద్ధిలో సారథులుగా
ఎదగాలి


నేదునూరి కనకయ్య

# ఊరు వెలవెల.. జ్ఞాపకాలు గుబాళింపు!

## ఉపాధి కోసం వలసబాట పట్టిన మనుషులు.. పలకరింపు కోసం ఎదురుచూస్తున్న పల్లెలు

## దాటని వృద్ధుల చూపులు

సాహితీ ప్రత్యేక కథనం

### తాళం వేసిన ఇళ్లు.. తగ్గిన పిల్లల సందడి.. గడప

ఒకప్పుడు ఆ వీధుల్లో అడుగుల సవ్వడి వినిపించేది. ఇంటి ముందు ముగ్గులు కనిపించేవి. వాకిట్లో పెద్దల మాటలు.. వీధుల్లో పిల్లల ఆటలు.. పొలాల దారిలో రైతుల సందడి.. పండుగొస్తే ఊరంతా ఒక ఇంటిలా మారేది. ఇప్పుడు అదే వీధుల్లో నిశ్శబ్దం పరుచుకుంటోంది. కొన్ని ఇళ్లకు తాళాలు పడ్డాయి. మరికొన్ని ఇళ్ల గోడలు కాలం దెబ్బకు శిథిలమవుతున్నాయి. పిల్లల కేరింతలు తగ్గాయి. పలకరించే మనుషులు పలుచబడ్డారు.ఊరు అంటే కేవలం ఒక చిరునామా కాదు. అది మనిషి బాల్యం. అమ్మ పిలుపు. నాన్న చెమట. అమ్మమ్మ చెప్పిన కథ. స్నేహితులతో ఆడిన ఆటలు. పంట పొలాల నుంచి వీచిన గాలి. చెరువు గట్టుపై గడిపిన సాయంత్రం. ఎక్కడో దూరంగా జీవిస్తున్న మనిషి గుండెల్లోనూ ఈ ఊరు బతికే ఉంటుంది. కానీ అతను తిరిగి వచ్చినప్పుడు, తన జ్ఞాపకాల్లో ఉన్న ఊరే ఎదురుగా కనిపించకపోవచ్చు. ఇది కేవలం పల్లెల రూపం మారిన కథ కాదు. ఉపాధి కోసం వలస వెళ్లిన కుటుంబాల కథ. పిల్లల కోసం భవిష్యత్తును వెతుక్కుంటూ ఊరిని విడిచిన తల్లిదండ్రుల కథ. ఇంటి గడప దగ్గర పిల్లల రాక కోసం ఎదురుచూసే వృద్ధుల కథ. ఒకప్పుడు జనంతో నిండిన గ్రామాలు నేడు ఎదుర్కొంటున్న సామాజిక మార్పుల కథ.బతుకు పిలిచింది.. ఊరు వెనుకబడింది!

ఎవరూ సొంత ఊరిని సులభంగా వదిలిపెట్టరు. కానీ బతుకుదెరువు ముందు అనుబంధాలు కూడా కొన్నిసార్లు దూరమవుతాయి. గ్రామంలో సరైన ఉపాధి దొరకకపోతే యువకుడు పట్టణానికి వెళ్తాడు. పిల్లలకు మంచి చదువు అందించాలని కుటుంబం నగరానికి చేరుతుంది. వ్యవసాయంలో ఆదాయం తగ్గినా, వైద్య అవసరాలు పెరిగినా, అప్పుల భారం ఎక్కువైనా మరో దారి వెతకాల్సి వస్తుంది.మొదట ఉద్యోగం కోసం వెళ్లిన యువకుడు క్రమంగా అక్కడే స్థిరపడతాడు. అద్దె ఇంటి నుంచి సొంతింటి కల వరకు అతని ప్రయాణం సాగుతుంది. పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులు, ఉద్యోగ బాధ్యతలు అతని జీవితాన్ని కొత్త దిశలో నడిపిస్తాయి. ఊరికి డబ్బు పంపిస్తాడు. తల్లిదండ్రుల అవసరాలు తీర్చేందుకు ప్రయత్నిస్తాడు. పండుగకు రావాలని అనుకుంటాడు. కానీ పని, ఖర్చులు, సెలవుల కొరత అతని అడుగులను అడ్డుకుంటాయి.వలస వెళ్లినవారిని ఊరు మరచిపోయిందని అనలేం. వారు ఊరిని ప్రేమించడం మానేశారని కూడా చెప్పలేం. తమ కుటుంబానికి మెరుగైన జీవితం అందించాలనే ఆశతోనే వారు దూరమవుతున్నారు. వారి కష్టాన్ని

### ఊరు మారలేదు.. ఊరిని నింపిన మనుషులే దూరమయ్యారు!

అర్థం చేసుకోవాలి. అదే సమయంలో ఒక ప్రశ్న మనల్ని వెంటాడాలి. బతకడానికి ఊరిని వదిలి వెళ్లాల్సిందేనా?

గ్రామంలోనే ఉపాధి, నాణ్యమైన విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయానికి మద్దతు ఉంటే పరిస్థితి కొంత మారవచ్చు. చిన్న పరిశ్రమలు, స్థానిక వ్యాపారాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు అభివృద్ధి చెందితే యువతకు అవకాశాలు పెరుగుతాయి. గ్రామంలో ఉండాలా, నగరానికి వెళ్లాలా అన్నది మనిషి ఎంపిక కావాలి. అవకాశాల కొరత వల్ల తప్పనిసరిగా తీసుకునే నిర్ణయం కాకూడదు.తాళం వేసిన ఇల్లు.. తెరుచుకోని జ్ఞాపకాలు!

ఊరి చివర ఓ పాత ఇల్లు కనిపిస్తుంది. గోడలపై సున్నం ఊడిపోయింది. కిటికీలకు రంగు వెలిసిపోయింది. గుమ్మం ముందు ఒకప్పుడు వేసిన ముగ్గు లేదు. పెరట్లో మొక్కలు పెరిగాయి. తలుపుకు తాళం వేలాడుతోంది.

ఆ ఇంట్లో ఒకప్పుడు ఎన్ని నవ్వులు వినిపించి ఉంటాయి! పిల్లల పరుగులు.. పండుగల సందడి.. బంధువుల పలకరింపులు.. పంట ఇంటికి వచ్చిన ఆనందం.. గడప మీద కూర్చుని పెద్దలు చెప్పిన కబుర్లు.. అన్నీ ఆ ఇంటి జ్ఞాపకాలే. కాలం గడిచేకొద్దీ కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. చివరకు ఆ ఇల్లు తాళం వేసిన జ్ఞాపకంగా మిగిలింది.

ప్రతి ఖాళీ ఇల్లు వలసల వల్లనే ఖాళీ అయిందని చెప్పలేం. కుటుంబ విభజనలు, ఆర్థిక సమస్యలు, ఆస్తి వివాదాలు కూడా కారణాలు కావచ్చు. అయినప్పటికీ ఉపాధి కోసం కుటుంబాలు దూరమైన చోట్ల పాత ఇళ్లు నిర్లక్ష్యానికి గురవుతున్న దృశ్యాలు కనిపిస్తాయి.ఇల్లు ఖాళీగా ఉండొచ్చు. కానీ దాని కథ ఖాళీ కాదు. ఆ గోడల మధ్య ఒక కుటుంబం జీవించింది. ఆ గుమ్మం నుంచి ఎన్నో కలలు బయలుదేరాయి. ఆ పెరట్లో ఒక తరం బాల్యం గడిచింది. వాటిని గుర్తుంచుకోవడం కూడా ఒక ఊరి చరిత్రను కాపాడటమే.

పాత ఇళ్లను సంరక్షించడం ప్రతి కుటుంబానికీ సాధ్యం కాకపోవచ్చు. కనీసం పాత ఫొటోలు, కుటుంబ అనుభవాలు, గ్రామ చరిత్రను భద్రపరచవచ్చు. ఎందుకంటే చరిత్ర అంటే రాజభవనాల కథలే కాదు.. సామాన్యుల ఇళ్లలో పుట్టి పెరిగిన జీవితాల కథలు కూడా.

గడప దగ్గర చూపులు.. ఫోన్ మోగితే ఆశలు!

పిల్లలు దూరంగా ఉంటే తల్లిదండ్రుల రోజువారీ జీవితం మారిపోతుంది. ఉదయం ఇంటి ముందు పని ముగించుకుని కాసేపు వీధి వైపు చూస్తారు. ఫోన్ మోగితే పిల్లల నుంచి కాల్ వచ్చిందేమోనని ఆశపడతారు. పండుగ దగ్గరపడితే ఇంటిని శుభ్రం చేస్తారు. పిల్లలు వస్తే ఏం వండాలి? మనవళ్లు వస్తే ఏం కొనివ్వాలి? అనే ఆలోచనలు మొదలవుతాయి.

పిల్లలు రావడం, కొద్దిరోజులు ఉండటం, తిరిగి వెళ్లిపోవడం.. ఆ తర్వాత మళ్లీ నిశ్శబ్దం. ఇదే కొందరు వృద్ధుల జీవితంలో పునరావృతమయ్యే అనుభవం. అయితే ప్రతి కుటుంబ పరిస్థితి ఒకేలా ఉండదు. చాలామంది పిల్లలు దూరంగా ఉన్నా తల్లిదండ్రులను శ్రద్ధగా చూసుకుంటారు. అవసరమైనప్పుడు వస్తారు. మందులు, ఖర్చులకు సహాయం చేస్తారు. అయినా రోజూ పక్కన కూర్చుని మాట్లాడే మనిషి లేకపోవడం వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని పెంచవచ్చు.వృద్ధులకు డబ్బు మాత్రమే కాదు.. పలకరింపూ అవసరం. ఆరోగ్యం గురించి అడిగే మాట, పాత జ్ఞాపకాలను వినే ఓపిక, కాసేపు తోడుగా ఉండే మనిషి ఎంతో విలువైనవారు. అనారోగ్యం వస్తే వైద్యం అందుబాటులో ఉండాలి. అత్యవసర సమయంలో సహాయం అందే వ్యవస్థ ఉండాలి. గ్రామాల్లో వృద్ధుల సంక్షేమానికి స్థానిక సహకారం, ఆరోగ్య సేవలు బలపడాలి. పిల్లలు దూరంగా ఉన్నా అనుబంధం దూరం కావాల్సిన అవసరం లేదు. రోజూ మాట్లాడటం, వీలైనప్పుడు ఊరికి రావడం, వైద్య పరీక్షలు ఏర్పాటు చేయడం, పొరుగువారితో సంబంధాలు కొనసాగించడం ద్వారా వృద్ధులకు భరోసా ఇవ్వవచ్చు.ఒక ఊరు వెలవెలబోతే, దాని నిశ్శబ్దం ముందుగా వినిపించేది అక్కడ ఒంటరిగా మిగిలిన మనుషుల మనసుల్లోనే.

పిల్లల సందడి లేని బడి.. రేపటి తరానికి ఏమవుతుంది?

పిల్లలకు మంచి చదువు అందించాలనే ఆశ సహజం. గ్రామాల్లోనూ నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటే కుటుంబాలకు ఎంపికలు పెరుగుతాయి. ఉపాధ్యాయులు, గ్రంథాలయాలు, డిజిటల్ వనరులు, క్రీడా సదుపాయాలు విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడతాయి.

పిల్లలు ఊరికి దూరమవుతుంటే వారి జీవితాల్లో మరో మార్పు కూడా చోటుచేసుకుంటుంది. పెద్దలు చెప్పే కథలు, పాత ఆటలు, జానపద పాటలు, స్థానిక సంప్రదాయాలను తెలుసుకునే అవకాశాలు తగ్గవచ్చు. ఆధునిక విద్య, సాంకేతికత అవసరమే. అదే సమయంలో తమ ఊరి చరిత్రను తెలుసుకోవడం కూడా పిల్లలకు విలువైన అనుభవం.పెద్దలతో పిల్లలు మాట్లాడే కార్యక్రమాలు, పాత ఆటలను పరిచయం చేసే ప్రయత్నాలు, గ్రామ చరిత్రను నమోదు చేసే కార్యక్రమాలు ఈ అనుబంధాన్ని నిలుపుతాయి. పిల్లలు ఎక్కడ చదివినా తమ మూలాలను గుర్తుంచుకునే అవకాశం ఉండాలి.పొలాలకు చేతులు తగ్గితే.. పల్లెకు భవిష్యత్తు ఎలా?

వ్యవసాయం గ్రామీణ జీవితానికి ఆధారం. కానీ భూమి ఉన్నంత మాత్రాన రైతుకు భరోసా ఉండదు. నీరు, పెట్టుబడి, కూలీలు, పంటకు గిట్టుబాటు ధర అవసరం. ప్రకృతి అనుకూలించకపోయినా, మార్కెట్‌లో ధర పడిపోయినా రైతు ఆదాయం దెబ్బతింటుంది.ఈ పరిస్థితుల్లో యువత ఇతర ఉపాధి మార్గాలను వెతుకుతుంది. పట్టణాల్లో కూలి పనులు, పరిశ్రమలు, దుకాణాలు, సేవా రంగాల్లో చేరుతుంది. కుటుంబ ఆదాయం పెరిగినా, గ్రామంలో వ్యవసాయ పనులకు అవసరమైన చేతులు తగ్గే అవకాశం ఉంటుంది. అయితే వ్యవసాయ మార్పులకు వలస ఒక్కటే కారణం కాదు; నీటి కొరత, పెట్టుబడులు, మార్కెట్ పరిస్థితులు కూడా ప్రభావం చూపుతాయి.

వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, నిల్వ సదుపాయాలు పెంచడం, పాడి పరిశ్రమ, ఆహార ప్రాసెసింగ్, చేతివృత్తులు, చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం గ్రామాల్లో ఉపాధికి దోహదపడవచ్చు. యువతకు





నైపుణ్య శిక్షణ, వ్యాపారాలకు అవసరమైన సహాయం అందితే ఊరిలోనే ఆదాయం సంపాదించే మార్గాలు పెరుగుతాయి.

యువతను ఊరిలో ఉండమని కోరడం మాత్రమే పరిష్కారం కాదు. వారికి గౌరవప్రదమైన పని, స్థిరమైన ఆదాయం, ఎదుగుదలకు అవకాశం కల్పించాలి. అప్పుడు పల్లె కేవలం గతాన్ని గుర్తుచేసే ప్రదేశంగా కాకుండా, భవిష్యత్తును నిర్మించుకునే నేలగా నిలుస్తుంది.

పండుగకు తెరుచుకునే తలుపులు.. మళ్లీ నిశ్శబ్దం!

పండుగ వస్తే ఊరి జ్ఞాపకాలు మళ్లీ మేల్కొంటాయి. పట్టణాల్లో ఉన్న పిల్లలు ఇంటికి రావడానికి సిద్ధమవుతారు. తల్లిదండ్రులు ఇంటిని శుభ్రం చేస్తారు. బంధువులు చేరుతారు. పాత స్నేహితులు కలుస్తారు. కొద్దిరోజుల పాటు ఖాళీగా ఉన్న ఇంట్లో మళ్లీ నవ్వులు వినిపిస్తాయి.పండుగ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణం మొదలవుతుంది. పిల్లలు వెళ్లిపోతారు. పెద్దలు గుమ్మం దగ్గర నిలబడి చూస్తుంటారు. వాహనం కనుమరుగైన తర్వాత వీధిలో మళ్లీ నిశ్శబ్దం పరుచుకుంటుంది. కొద్దిరోజులుగా తెరిచి ఉన్న తలుపు మళ్లీ మూసుకుంటుంది.పండుగలు బంధాలను బలపరిచే సందర్భాలు. కానీ అనుబంధం పండుగలకే పరిమితం కాకూడదు. దూరంగా ఉన్నా క్రమం తప్పకుండా మాట్లాడటం, ఊరి కార్యక్రమాల్లో పాల్గొనడం, పెద్దల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం, గ్రామ అభివృద్ధికి తోడ్పడటం ద్వారా బంధాన్ని కొనసాగించవచ్చు. ఊరి జాతరలు, పండుగలు, జానపద కళారూపాలు గ్రామానికి ప్రత్యేకతను ఇస్తాయి. వాటిని నమోదు చేయడం, పాత పాటలను భద్రపరచడం, సంప్రదాయాల వెనుక ఉన్న కథలను తెలుసుకోవడం ద్వారా కొత్త తరాలకు ఆ వారసత్వాన్ని అందించవచ్చు.

ఊరిని కాపాడాలంటే.. అక్కడ భవిష్యత్తు ఉండాలి!

గ్రామం బతకాలంటే అక్కడి ప్రజలకు ఉపాధి, విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండాలి. వ్యవసాయానికి మద్దతు, చిన్న పరిశ్రమలకు అవకాశాలు, మహిళలకు ఉపాధి, యువతకు శిక్షణ అవసరం. ఇవి బలపడితే గ్రామంలోనే స్థిరపడాలనుకునేవారికి భరోసా కలుగుతుంది.

వలస వెళ్లినవారు తమ ఊరితో అనుబంధాన్ని కొనసాగించేందుకు పాఠశాలలకు పుస్తకాలు అందించడం, విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, చెరువుల పరిరక్షణలో పాల్గొనడం, స్థానిక కార్యక్రమాలకు తోడ్పడడం వంటి పనులు చేయవచ్చు. అయితే గ్రామాభివృద్ధి మొత్తం బయట ఉన్నవారి విరాళాలపైనే ఆధారపడకూడదు. మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వాలు, స్థానిక సంస్థల బాధ్యత కూడా.

గ్రామ చరిత్రను నమోదు చేయడం, పాత ఫొటోలను భద్రపరచడం, పెద్దల అనుభవాలను సేకరించడం ద్వారా ఊరి జ్ఞాపకాలను తరతరాలకు అందించవచ్చు. గతాన్ని కాపాడటం అంటే మార్పును అడ్డుకోవడం కాదు. ఆధునిక సదుపాయాలను స్వీకరిస్తూనే, మానవ సంబంధాలను, ప్రకృతి వనరులను, స్థానిక సంస్కృతిని నిలుపుకోవడం.

ఊరు జ్ఞాపకంగా మిగలకూడదు.. జీవనంగా కొనసాగాలి!

మనిషి ఎక్కడికి వెళ్లినా తన ఊరిని పూర్తిగా మరచిపోలేడు. చిన్ననాటి వీధి, పాత ఇల్లు, పాఠశాల, చెరువు గట్టు.. ఏదో ఒక జ్ఞాపకం మనసును తాకుతూనే ఉంటుంది. కానీ జ్ఞాపకాలతోనే గ్రామాలు బతకలేవు. అక్కడి ప్రజలకు ఉపాధి కావాలి. పిల్లలకు నాణ్యమైన విద్య కావాలి. రైతుకు గిట్టుబాటు కావాలి. వృద్ధులకు భద్రత కావాలి. యువతకు ఎదిగే అవకాశం కావాలి.

వలస వెళ్లినవారిని నిందించడం కాదు.. వారు ఎందుకు వెళ్లాల్సి వస్తోందో అర్థం చేసుకోవాలి. గ్రామంలో ఉన్నవారి జీవితాలు మెరుగుపడేలా ప్రయత్నించాలి. దూరంగా ఉన్నవారికి ఊరితో బంధం కొనసాగించే అవకాశాలు కల్పించాలి. గ్రామం పాత రూపంలోకి తిరిగి రాకపోయినా, కొత్త అవకాశాలతో ముందుకు సాగాలి.

ఒకప్పుడు ఊరి వీధుల్లో పరుగులు తీసిన పిల్లలు నేడు నగరాల్లో, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో జీవిస్తున్నారు. వారి ఎదుగుదల వెనుక ఊరి నేల, తల్లిదండ్రుల శ్రమ, పాఠశాల, స్నేహితులు, పల్లె వాతావరణం కూడా ఉన్నాయి. ఆ మూలాలను గుర్తుంచుకోవడం వారి ప్రయాణానికి అర్థాన్ని ఇస్తుంది.ఊరు వదిలిన మనుషు తమ జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లారు. వారు వదిలిన పల్లెలు మాత్రం కొత్త ఆశల కోసం ఎదురుచూస్తున్నాయి. ఆ ఆశ.. వీధుల్లో మళ్లీ పిల్లల నవ్వులు వినిపించాలనే కోరిక. పొలాల్లో ఉపాధి పెరగాలనే ఆకాంక్ష. వృద్ధుల గడపలకు పలకరింపులు రావాలనే తపన. ప్రతి ఇంటికీ రేపటిపై నమ్మకం కలగాలనే ఆకాంక్ష.

ఇళ్లు ఖాళీ కావచ్చు.. వీధులు నిశ్శబ్దంగా మారవచ్చు.. కానీ ఊరి కథ ఆగిపోకూడదు. పల్లెను కాపాడటం అంటే గతాన్ని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు.. అక్కడి మనుషులకు రేపటి జీవితాన్ని అందించడం!


ఎం రవీందర్
7901503777

# ఆరోగ్యానికి 'గుమ్మడి' మేలు: నేడే జాతీయ గుమ్మడికాయ దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే జాతీయ గుమ్మడికాయ దినోత్సవం ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే ఒక అర్థవంతమైన వేడుక. పంటల కాలాన్ని, రైతుల కృషిని, ప్రకృతి ప్రసాదాన్ని గుర్తించు

. గుమ్మడికాయ వంటలోనూ, వైద్యంలోనూ, పండుగల్లోనూ అంతర్భాగమైంది. పాయసం, హల్వా, పాయ్, కేక్, సూప్ వంటి అనేక వంటకాల్లో దీన్ని ఉపయోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా "Pumpkin Pie" అనేది థాంక్స్ గివింగ్ పండుగకు ప్రసిద్ధ వంటకం. జపాన్, చైనా దేశాల్లో దీన్ని పులుసులు, వేపుళ్లు, సూప్‌లలో విస్తృతంగా వాడుతారు. సాంస్కృతికంగా గుమ్మడికాయకు ఉన్న ప్రాధాన్యం అద్భుతమైనది. అమెరికాలో అక్టోబర్ 31న జరుపుకునే హాలోవీన్ పండుగలో గుమ్మడికాయ "జాక్‌ఓలాంటర్న్" రూపంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ప్రజలు గుమ్మడికాయను చెక్కి, అందులో దీపాలు వెలిగించి తమ ఇళ్ల ముందు ఉంచుతారు. ఇది చలికాలం ప్రారంభానికి సంకేతం, అలాగే చెడు శక్తులను నివారించడానికి సంకేతాత్మక సంప్రదాయం. ఈ ఆచారం ఐర్లాండ్‌లో ఉద్భవించి

తరువాత అమెరికాలో ప్రసిద్ధి చెందింది సాంస్కృతికంగా గుమ్మడికాయకు ఉన్న ప్రాధాన్యం అద్భుతమైనది. అమెరికాలో అక్టోబర్ 31న జరుపుకునే హాలోవీన్ పండుగలో గుమ్మడికాయ "జాక్‌ఓలాంటర్న్" రూపంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ప్రజలు గుమ్మడికాయను చెక్కి, అందులో దీపాలు వెలిగించి తమ ఇళ్ల ముందు ఉంచుతారు. ఇది చలికాలం ప్రారంభానికి సంకేతం, అలాగే చెడు శక్తులను నివారించడానికి సంకేతాత్మక సంప్రదాయం. ఈ ఆచారం ఐర్లాండ్‌లో ఉద్భవించి తరువాత అమెరికాలో ప్రసిద్ధి చెందింది.



కోవడమే కాకుండా, ఆరోగ్యపరమైన సత్ప్రయోజనాలను పునరుద్ఘాటించే ఉత్సవం ఇది. అమెరికా దేశంలో ప్రారంభమైన ఈ దినోత్సవం, నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. హాలోవీన్ పండుగకు ముందు రోజు జరుపుకునే ఈ దినం, శరదృతువులో పంటల పండుగ ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.

గుమ్మడికాయ లేదా పుంప్కిన్ అనే ఈ పండు కుకుర్బిటేసి (Cucurbitaceae) కుటుంబానికి చెందినది. ఇది తొలుత అమెరికా ఖండంలో పండించబడినప్పటికీ, ప్రస్తుతం ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలో సాగు జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గుమ్మడికాయల ఉత్పత్తి సంవత్సరానికి సుమారు 2.8 కోట్ల టన్నులుగా నమోదవుతోంది. చైనా, భారతదేశం, రష్యా, అమెరికా, మెక్సికో దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం ఒక్కటే దేశంలో సుమారు 90 శాతం గుమ్మడికాయల ఉత్పత్తి చేస్తుంది.

గుమ్మడికాయ రంగు, ఆకారం, పరిమాణంలో విభిన్నంగా లభిస్తుంది. నారింజ, పసుపు, పచ్చ, తెలుపు రంగుల్లో కనబడే ఈ పండు 90 శాతం నీటిని కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్ A, C, E, పొటాషియం, ఐరన్, ఫైబర్,

గుమ్మడికాయ పంట వ్యవసాయపరంగా అత్యంత లాభదాయకమైనదిగా పరిగణించబడుతుంది. ఇది తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. ఒక్క హెక్టారుకు సగటుగా 20 నుండి 25 టన్నుల దిగుబడి వస్తుంది. భారతదేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు జరుగుతుంది. పంటకాలం శరదృతువు చివరి దశలో ఉండటంతో అక్టోబర్ చివర్లో దీన్ని కోతకు తెస్తారు.

బీటా కేరోటిన్ వంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. బీటా కేరోటిన్ శరీరంలో విటమిన్ Aగా మారి కంటి చూపును మెరుగు పరుస్తుంది. గుమ్మడికాయలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు హృదయ రోగాలను, మధుమేహాన్ని నివారించడంలో దోహద పడతాయి. తక్కువ క్యాలరీలు ఉండటంతో బరువు నియంత్రణకు కూడా ఇది మేలు చేస్తుంది. గుమ్మడికాయ గింజల్లో మగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి మూత్రపిండాల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు తోడ్పడతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదికల ప్రకారం, రోజువారీ ఆహారంలో 100 గ్రాముల గుమ్మడికాయ చేర్చితే శరీరానికి అవసరమైన విటమిన్ A లో సుమారు 245 శాతం అవసరం నెరవేరుతుందని తేలింది.

గుమ్మడికాయ పంట వ్యవసాయపరంగా అత్యంత లాభదాయకమైనదిగా పరిగణించ బడుతుంది. ఇది తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. ఒక్క హెక్టారుకు సగటుగా 20 నుండి 25 టన్నుల దిగుబడి వస్తుంది. భారతదేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు జరుగుతుంది. పంటకాలం శరదృతువు చివరి దశలో ఉండటంతో అక్టోబర్ చివర్లో దీన్ని కోతకు తెస్తారు. ఆ కాలంలో రైతులు తమ పంటను మార్కెట్లోకి తీసుకువచ్చి, సమాజంతో పంచుకుంటూ ఆనందిస్తారు.

అమెరికా, కెనడా దేశాలలో గుమ్మడికాయ పంట కోత సీజన్‌లో పలు పండుగలు నిర్వహిస్తారు. అమెరికాలోని ఇల్లినాయిస్, ఒహియో రాష్ట్రాల్లో ప్రతి ఏడాది "Pumpkin Festival" ఘనంగా జరుగుతుంది. 2016లో న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఫెస్టివల్‌లో ప్రపంచ రికార్డు సృష్టిస్తూ ఒకే వేదికపై 30,581 గుమ్మడికాయలు అలంకరించి ప్రదర్శించారు. అంతేగాక ప్రతి సంవత్సరం "Pumpkin WeighOff" అనే పోటీలు నిర్వహించి, అతిపెద్ద గుమ్మడికాయను ఎంచుతారు. 2023లో అమెరికా మినెసోటా రాష్ట్రానికి చెందిన రైతు ట్రావిస్ గ్యారిసన్ పెంచిన గుమ్మడికాయ 2,749 పౌండ్లు (1,247 కిలోలు) బరువుతో ప్రపంచ రికార్డు సృష్టించింది.

సాంస్కృతికంగా గుమ్మడికాయకు ఉన్న ప్రాధాన్యం అద్భుతమైనది. అమెరికాలో అక్టోబర్ 31న జరుపుకునే హాలోవీన్ పండుగలో గుమ్మడికాయ "జాక్‌ఓలాంటర్న్" రూపంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ప్రజలు గుమ్మడికాయను చెక్కి, అందులో దీపాలు వెలిగించి తమ ఇళ్ల ముందు ఉంచుతారు. ఇది చలికాలం ప్రారంభానికి సంకేతం, అలాగే చెడు శక్తులను నివారించడానికి సంకేతాత్మక సంప్రదాయం. ఈ ఆచారం ఐర్లాండ్‌లో ఉద్భవించి తరువాత అమెరికాలో ప్రసిద్ధి చెందింది.

భారతీయ సంస్కృతిలో కూడా గుమ్మడికాయకు విశిష్టమైన స్థానం ఉంది. వేదపారంపర్యంలో దీన్ని "కూష్మాండ" అని పిలుస్తారు. ఇది దేవతార్చనలో, హోమాల్లో, యజ్ఞాల్లో బలిగా ఉపయోగిస్తారు. చెడు శక్తులను దూరం చేయడానికి 'బలి గుమ్మడికాయ'ను పగులగొట్టడం ఒక ఆచారం. దక్షిణ భారత రాష్ట్రాలలో గుమ్మడికాయ వంటలు, చట్నీలు, పాయసాలు సాధారణంగా ప్రతి ఇంటి వంటలో భాగమవుతాయి. ఆయుర్వేద గ్రంథాలలో కూష్మాండ రసాయనాన్ని శరీర వేడిని తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచే ఔషధంగా పేర్కొన్నారు.

గుమ్మడికాయ వంటలోనూ, వైద్యంలోనూ, పండుగల్లోనూ అంతర్భాగమైంది. పాయసం, హల్వా, పాయ్, కేక్, సూప్ వంటి అనేక వంటకాల్లో దీన్ని ఉపయోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా "Pumpkin Pie" అనేది థాంక్స్ గివింగ్ పండుగకు ప్రసిద్ధ వంటకం. జపాన్, చైనా దేశాల్లో దీన్ని పులుసులు, వేపుళ్లు, సూప్‌లలో విస్తృతంగా వాడుతారు.

జాతీయ గుమ్మడికాయ దినోత్సవం కేవలం పంట పండుగ మాత్రమే కాదు; అది మన జీవన శైలిలో ప్రకృతి పట్ల కృతజ్ఞత భావాన్ని పెంచే సందేశం. గుమ్మడికాయ పంట రైతులకు ఆర్థిక స్థిరత్వం, వినియోగదారులకు ఆరోగ్య రక్షణ, పర్యావరణానికి స్నేహపూర్వక భవిష్యత్తును అందిస్తుంది. ఈ రోజున మనం గుమ్మడికాయతో చేసిన వంటకాలను పంచుకోవడం, రైతుల కృషిని గౌరవించడం, ప్రకృతి వనరులను సంరక్షించడం ద్వారా ఈ ఉత్సవానికి నిజమైన అర్థం ఇవ్వగలం.

గుమ్మడికాయ ప్రకృతి దయగా పుట్టిన పండుగ పండు. ఇది పంటల కాలాన్నీ, ఆరోగ్యాన్నీ, ఆనందాన్నీ కలిపే జీవన ప్రతీక. ప్రతి సంవత్సరం అక్టోబర్ 26 మనకు గుర్తు చేసే సందేశం ఒక్కటే — ప్రకృతి ప్రసాదాన్ని గౌరవించు, రైతు కృషిని గుర్తించు, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవరుచుకో.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్



# జాతీయం-అంతర్జాతీయం





## ఓటు కాపాడండి. దేశాన్ని కాపాడండి

**న్యూఢిల్లీ :**
ఓట్ల చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న నిర్వహించనున్న ఇండియా కూటమి ర్యాలీకి బిజెపికి, దాని మిత్రపక్షాలు విస్తృత ప్రచారం కల్పిస్తున్నాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం గురించి మరింత మందికి తెలిసేలా చేస్తున్నందుకు ఆ పార్టీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఏడు రోజులు కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఎద్దేవా చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, నిబంధనల ఉల్లంఘన, ప్రశ్నించిన వారిపై లాఠీచార్జి వంటి చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ ఆదివారం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజల ఓట్లను దొంగిలించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా సహించబోమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఈ ర్యాలీకి పిలుపునిచ్చారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే 'ఓటు కాపాడండి.. దేశాన్ని కాపాడండి' మార్చ్, మెగా ర్యాలీలో విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు సహా ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ ఉన్నవారంతా పాల్గొనాలని రాహుల్ కోరారు. 'ఓటు మీది.. పోరాటం కూడా మీదే' అని పేర్కొన్నారు. నవంబర్ 1న నిర్వహించే 'ఢిల్లీ చలో మార్చ్'ను ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పార్టీ చేపడుతున్న అతిపెద్ద కార్యక్రమంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్ అభివర్ణించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలోనూ, 'ఓటు దొంగలను అధికారం నుంచి తరిమికొట్టడంలోనూ, ప్రతిపక్ష కూటమి ఐక్యంగా ఉందని తమ నవంబర్ 1 ర్యాలీ బలమైన సందేశాన్ని పంపుతుందని పేర్కొన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకులు అక్టోబర్ 30న సిఇసి జ్ఞానేష్ కుమార్‌పై 'బహిరంగ అభిశంసన' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిపక్ష ఇండియా కూటమి యోచిస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలోని హోటల్ అశోక్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష ఎంపీలు, అగ్రనేతలు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రతిపక్షాలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేయనున్నాయి. ఆయనకు వ్యతిరేకంగా బహిరంగ తీర్పును ప్రకటించనున్నాయి.

## విదేశీ నమూనాలను యథాతథంగా అనుకరించకూడదు

- థియేటరైజేషన్‌పై ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

**న్యూఢిల్లీ :**
విదేశీ నమూనాలను యథాతథంగా అనుకరించకుండా, భారతదేశ ప్రత్యేక భద్రతా అవసరాలకు అనుగుణంగా సైనిక విభాగాల ఏకీకరణ (థియేటరైజేషన్) వ్యవస్థను రూపొందించుకోవాలని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్నారు. యుద్ధ విమానాలను భౌగోళిక ప్రాంతాల వారీగా శాశ్వతంగా విభజించడమే థియేటరైజేషన్ కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని, తద్వారా సైనిక కార్యాచరణ సంసిద్ధతకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. సైనికీకరణపై ఆదివారం మొదటిసారి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న సంఘర్షణలు వైమానిక శక్తి సైనిక ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగలదని మరోసారి నిరూపించాయని ఏపీ సింగ్ తెలిపారు. ఈ నేపథ్యంలో, వాయుసేన సామర్థ్యాలను ఏకీకృత సైనిక నిర్మాణం



లో అత్యంత సమర్థంగా వినియోగించుకోవడంపై దృష్టి పెట్టాలని అన్నారు. అవసరమైన చోట కేంద్రీకృత నియంత్రణ, తగిన సందర్భాల్లో వికేంద్రీకృత అమలు అనే సూత్రంతో ముందుకెళ్లాలని సూచించారు.

ఆపరేషన్ సింధూర్ సందర్భంగా ఉమ్మడి సైనిక వ్యవస్థ సమర్థంగా పనిచేసిందని ఆయన పేర్కొన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), మూడు సైనిక విభాగాల అధిపతుల సమన్వయంతో కీలక వనరులను కేంద్రీకృతంగా కేటాయించడం, అవసరాన్ని బట్టి సకాలంలో తిరిగి కేటాయించడం ఆపరేషన్ ఫలితాల్లో కీలక పాత్ర పోషించాయని చెప్పుకొచ్చారు. వాయుసేన ప్రధాన బలాలు వేగం, విస్తృతి, సౌలభ్యంతోపాటు అవసరమైన సమయంలో పోరాట సామర్థ్యాన్ని వేగంగా ఒకచోట కేంద్రీకరించగలగడమేనని ఏపీ సింగ్ అన్నారు. గగనతలంలోనే ఇంధనం నింపుకునే సదుపాయాలు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, అనుసంధానిత సెన్సార్లు, సమర్థవంతమైన స్థావరాల ద్వారా విమానాలను సుదూర ప్రాంతాల్లోనూ వినియోగించవచ్చని తెలిపారు. ముప్పు తీవ్రతను అనుసరించి వివిధ ప్రాంతాలకు వైమానిక శక్తిని వేగంగా తరలించే వెసులుబాటు ఉండాలని చెప్పారు. భవిష్యత్ యుద్ధ స్వరూపాన్ని అత్యంత కచ్చితత్వంతో ముందుగానే అంచనా వేయాలనుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు. రానున్న సంఘర్షణలు మరింత వేగంగా, స్వయంప్రతిపత్తితో, నెట్‌వర్క్‌లపై అధికంగా ఆధారపడేలా మారవచ్చని పేర్కొన్నారు. అదే సమయంలో యుద్ధ రంగం మరింత పారదర్శకంగా కనిపించినప్పటికీ, మభ్యపెట్టే వ్యూహాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ మార్పులను తట్టుకునేలా సైనిక వ్యవస్థలను రూపొందించుకోవాలని సూచించారు.

## రియాద్ నుండి ప్రారంభమైన విమానాల రాకపోకలు

**రియాద్ :**
ఇటీవల మూసివేసిన రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. అయితే, హౌతీలు మరిన్ని దాడులు చేసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆదివారం తెల్లవారుజామున రియాద్ విమానాశ్రయం నుండి సౌదీ నగరమైన జెడ్డాకు ఒక విమానం బయలుదేరినట్లు పేర్కొన్నారు. విమానాశ్రయంలో ఆదివారం నుండి టెర్మినల్ (1) దేశీయ విమానాలకు, టెర్మినల్ (2) జాతీయ విమానయాన సంస్థల అంతర్జాతీయ విమానాలకు కేటాయించబడుతుందని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయం శనివారం ఎక్స్‌లోపేర్కొన్న సంగతి తెలిసిందే.అయితే, రియాద్ ప్రాంతంలో ఆదివారం




తెల్లవారుజామున రెండు డ్రోన్‌లను కూల్చివేసినట్లు సౌదీ నేతృత్వంలోని సైన్యం తెలిపింది. సౌదీ అరేబియా, యెమెన్‌పై ఇటీవలి కాలంలో దాడులు పెరిగిన సంగతి తెలిసిందే. రియాద్ విమానాశ్రయంపై ఈ నెలలో జరిగిన దాడిలో 13 మంది మరణించగా, 300 మందికి పైగా గాయపడ్డారు. దశాబ్ద కాలంలో ఇదే అత్యంత ఘోరమైన దాడిగా అధికారులు పేర్కొన్నారు.

## ఇరాన్‌తో అనవసర యుద్ధానికి ట్రంప్ కారణం : ఒబామా

**వాషింగ్టన్ :**
అమెరికాను ఇరాన్‌తో అనవసరమైన యుద్ధంలోకి ట్రంప్ ప్రభుత్వం నెట్టిందని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విమర్శించారు. నవంబర్ 3న జరగనున్న మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఒహాయో, మిచిగాన్ రాష్ట్రాల్లో శనివారం డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్‌లో మాజీ డెమొక్రటిక్ సెనేటర్ షెరాడ్ బ్రౌన్‌కు మద్దతుగా జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ ట్రంప్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ ప్రభుత్వం అరాచకం, అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, రిపబ్లికన్ పార్టీని తిరస్కరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ట్రంప్ వరుసగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఒబామా ఆరోపించారు. ఎవరికీ ప్రయోజనం చేకూర్చని అనవసరమైన యుద్ధాన్ని ప్రారంభించడం వాటిలో అత్యంత కీలకమైనదని విమర్శించారు. తన హయాంలో 2015లో కుదిరిన ఇరాన్ అణు ఒప్పందాన్ని ఈ సందర్భంగా సమర్థించా




రు. ఆ ఒప్పందం ద్వారా ఇరాన్ అణ్వాయుధాలను పొందకుండా నిరోధించేందుకు దౌత్యపరమైన మార్గాన్ని అనుసరించామని పేర్కొన్నారు. ట్రంప్ ఆ ఒప్పందం నుంచి వైదొలిగి, ఇప్పుడు యుద్ధానికి దిగారని విమర్శించారు. ఈ సంఘర్షణ కారణంగా అమెరికా, దాని మిత్రదేశాల సైనిక స్థావరాలపై దాడులు, అమెరికన్ల ప్రాణనష్టం, హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకాయానానికి అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఒబామా ఆరోపించారు. వీటి ప్రభావంతో చమురు, డీజిల్ ధరలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సైనిక సంస్కృతిపై రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ దృష్టి సారించడాన్ని కూడా ఒబామా విమర్శించారు. 2009లో ఫోర్ట్ హుడ్‌లో 13 మందిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన నిడాల్ హసన్‌కు ఉరిశిక్ష అమలును ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న పెంటగాన్ ప్రణాళికలపై ఎద్దేవా చేశారు.

**జీవన వ్యయాన్ని పెంచిన సుంకాలు**

ట్రంప్ విధించిన దిగుమతి సుంకాలు అమెరికన్లపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఒబామా విమర్శించారు. దిగుమతి చేసుకున్న భాగాలతో అమెరికాలో తయారైన ఉత్పత్తులు సహా అనేక వస్తువుల ధరలు పెరిగాయని, సుంకాల భారాన్ని చివరకు వినియోగదారులే భరిస్తున్నారని అన్నారు. అమెరికాకు కీలక వాణిజ్య భాగస్వామి అయిన కెనడాతో ట్రంప్ ప్రభుత్వం వాణిజ్య వివాదాలకు దిగడాన్ని ఆయన ప్రశ్నించారు. సుంకాల ద్వారా ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గిస్తామని ట్రంప్ చెప్పినప్పటికీ, అమెరికా జాతీయ అప్పు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని ఒబామా పేర్కొన్నారు. ఈ మొత్తం దేశ ఫెడరల్ ప్రభుత్వానికి పేరుకుపోయిన అప్పును సూచిస్తుందని, ఇది ఒక్క ఏడాది బడ్జెట్ లోటుకు మాత్రమే పరిమితం కాదని వివరించారు.

**ధనవంతులకు ప్రయోజనం చేకూర్చే విధానాలు**

సాధారణ కుటుంబాలు పెరుగుతున్న జీవన వ్యయంతో ఇబ్బందులు పడుతుండగా, ట్రంప్ ప్రభుత్వం సంపన్న అమెరికన్లకు ప్రయోజనం చేకూర్చే విధానాలను అమలు చేస్తోందని ఒబామా ఆరోపించారు. మెడికెడ్ ఆరోగ్య పథకం, ఆహార సహాయం వంటి కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వ వ్యయాన్ని తగ్గిస్తూ, పన్ను కోతలను పొడిగించడాన్ని ఆయన తప్పుబట్టారు. ట్రంప్ ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన పన్నులు, వ్యయాలకు సంబంధించిన చట్టాన్ని ప్రస్తావిస్తూ, గత రెండేళ్లలో ఆమోదించిన ప్రధాన చట్టాల్లో అత్యంత సంపన్న అమెరికన్లకు ప్రయోజనం చేకూర్చే భారీ పన్ను మినహాయింపులకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. సాధారణ ప్రజల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

## వైద్య విద్యా ప్రమాణాల పై 2023 నిబంధనల

**న్యూఢిల్లీ :**
నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) ఈ నెల 17 నుండి అమల్లోకి వచ్చేలా మెయింటెనెన్స్ ఆఫ్ స్టాండర్డ్స్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్, 2023 (ఎంఎస్ఎంఇఆర్2023)ను ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఈ నెల 14న నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్‌ను ఈ నెల 17న గెజిట్‌లో ప్రచురించారు. ఎంఎస్ఎంఇఆర్ 2023 స్థానంలో ఒక్క కొత్త నిబంధన కూడా తీసుకురాలేదు. దానికి బదులుగా, నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం, 2019, ఇతర వర్తించే నిబంధనల ప్రకారం వైద్య కళాశాలలు వార్షిక వెల్లడి నివేదికలను (ఎడిఆర్) సమర్పించాలనే నిబంధన కొనసాగుతుందని ఎన్ఎంసి తెలిపింది. అండర్ గ్రాడ్యుయేట్ వైద్య ప్రవేశ పరీక్షలో మరింత జవాబుదారీతనం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఎన్ఎంసి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధనల ఉపసంహరణతో మూడు కీలక రంగాలలో




లోపాలు తలెత్తవచ్చని ఆరోగ్య కార్యకర్తలు, వైద్య విద్యా నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగదారుల హక్కుల కార్యకర్త, పేషెంట్ సేఫ్టీ అండ్ యాక్సెస్ ఇనిషియేటివ్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ (పిఎస్ఎఐఐఎఫ్) వ్యవస్థాపకడైరెక్టర్ అయిన బెజోన్ కుమార్ మిశ్రా, ఈ ఉపసంహరణ పారదర్శకత, జవాబుదారీతనం, వైద్య విద్య నాణ్యతపై ఆందోళనలను రేకెత్తించిందని అన్నారు. ఎన్ఎంసి చట్టం, 2019, తనిఖీలు, అమలు కోసం చట్టబద్ధమైన అధికారాలను కల్పిస్తున్నప్పటికీ, దానికి సమానమైన రక్షణ చర్యలను స్పష్టం చేయకుండా ఒక వివరణాత్మక నియంత్రణ చట్రాన్ని ఉపసంహరించుకోవడం, సంస్థాగత లోపాలు, తప్పుడు వెల్లడింపులను ఎలా పరిష్కరిస్తారనే దానిపై అనిశ్చితిని సృష్టిస్తుందని ప్రొఫెసర్ మిశ్రా అన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పులపై వివరణకు ఇసి ఆదేశం




**లక్నో :**
ఉత్తరప్రదేశ్ శాసనమండలి ఎన్నికల ఓటర్ల జాబితాలో పేర్లలో తప్పులపై సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (డివిజనల్ కమిషనర్ హోదాలో ఉన్నవారు), అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను ఎన్నికల సంఘం వివరణ కోరింది. ఈ పొరపాట్లపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. శుక్రవారం జరిగిన శాసనమండలి ఎన్నికల ఓటర్ల జాబితాలో "రామ్ నే యాదవ్ కో మారా" బదులుగా "రామ్ నే శర్మ కో మారా" వంటి పేర్లు, ఓటరు తండ్రి పేరు స్థానంలో "బికామ్" అని ఉండటం వంటి లోపాలు వెలుగుచూశాయి. అలహాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో పోలింగ్‌కు ముందు ఈ తప్పులు వెలుగుచూశాయి. శాసన మండలి ఎన్నికల ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చేందుకు ఉత్తర ప్రదేశ్‌లో తొలిసారిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పించారు. "ఏదైనా పనిని మొదటిసారి చేస్తున్నప్పుడు పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. ఓటర్ల జాబితాలోని మొత్తం 14,81,310 నమోదులలో, 158 చోట్ల ఓటర్ల పేర్లు లేదా వారి బంధువుల పేర్లు నమోదులో పొరపాట్ల వల్ల వింతగా కనిపిస్తున్నాయి" అని ఉత్తర ప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి (సిఇఒ) విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆంగ్లంలో టైప్ చేసిన పేర్లను హిందీలోకి అనువదించాల్సిన సాఫ్ట్‌వేర్, ఏదో లోపం కారణంగా వాటిని తప్పుగా అనువదించింది. ఇలాంటి తప్పులను సవరించి, సరిదిద్దాల్సిన బాధ్యత డివిజనల్ కమిషనర్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, సంబంధిత జిల్లా అధికారి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఎఇఆర్ఒ) దని, తప్పులపై వారి వివరణ కోరామని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని 30కి పైగా జిల్లాల పరిధిలోని ఐదు పట్టభద్రుల, ఆరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో 14 లక్షలకు పైగా ఓటర్లు శుక్రవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## యాసిన్ మాలిక్, రషీద్, మరో ఐదుగురిపై విచారణ

- మనీలాండరింగ్ కేసులో అభియోగాల నమోదుకు ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ :**
మనీలాండరింగ్ కేసు (పిఎంఎల్ఎ) లో, జైలులో ఉన్న వేర్పాటువాద నాయకుడు యాసిన్ మాలిక్, బారాముల్లా ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజనీర్ రషీద్, మరో ఐదుగురిపై విచారణకు న్యూఢిల్లీలోని ఒక కోర్టు ఆదేశించింది. పిఎంఎల్ఎ కింద ఏడుగురు నిందితులపై అభియోగాలు నమోదు చేయాలని ప్రత్యేక న్యాయమూర్తి ప్రశాంత్ శర్మ ఆదేశించారు. జమ్ముకాశ్మీర్‌లో వే




ర్పాటువాద కార్యకలాపాల కోసం పాకిస్థాన్ నుండి వివిధ మార్గాల ద్వారా నిందితులు రూ.8.94 కోట్ల ఆదాయాన్ని పొంది, ఉపయోగించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆరోపించింది. నిందితులలో నిషేధిత జమ్మూకాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జెకెఎల్ఎఫ్) నాయకుడు మాలిక్, వేర్పాటువాద నాయకుడు షబీర్ అహ్మద్ షా, బారాముల్లా ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్, మసరత్ ఆలం, జహూర్ అహ్మద్ షా వటాలి, నవల్ కిషోర్ కపూర్, మెస్సర్స్ ట్రైసన్ ఫార్మ్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) నమోదు చేసిన కేసు ఆధారంగా ఇడి మనీలాండరింగ్ ఆరోపణలు చేసింది. మాలిక్ రూ.3 కోట్లకుపైగా విదేశీ నిధులను అందుకుని, నేర కార్యకలాపాలకు మళ్లించారని ఇడి పేర్కొంది. జైలులో ఉన్న ఎంపీ ఇంజనీర్ రషీద్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది.

## పెల్లెట్ గన్ వాడకం, హింసపై 29, 30 తేదీల్లో సుప్రీం ధర్మాసనం వినతుల స్వీకరణ

**న్యూఢిల్లీ :**
నీట్ యుజి పరీక్ష పేపర్ల లీక్‌పై జంతర్ మంతర్లో నిరసనల సందర్భంగా మహిళలుసహా నిరసనకారులపై పోలీసుల హింస, పెల్లెట్ గన్‌ల వినియోగానికి సంబంధించి విచారణకు సుప్రీంకోర్టు నియమించిన ఉన్నత స్థాయి విచారణ కమిటీ (హెచ్‌పిఇసి) ఈ నెల 29, 30 తేదీల్లో ఫిర్యాదులను, సాక్ష్యాలను నమోదు చేసుకోనుంది. న్యూఢిల్లీలోని శిక్షా సదన్, 17 రౌస్ అవెన్యూ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియాలోని తమ కార్యాలయంలో 29, 30 తేదీల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నేరుగా వచ్చి ఫిర్యాదులు లేదా వినతులు సమర్పించవచ్చు లేదా సాక్ష్యాలను చూపించవచ్చునని హెచ్‌పిఇసి పేర్కొంది. పెల్లెట్ గన్‌లు వాడటం, మహిళా నిరసనకారులే లక్ష్యంగా పోలీసుల హింస, వేధింపులు, ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు, ఆస్తి నష్టం వంటి ఆరోపణలను కమిటీ ప్రత్యేకంగా పరిశీలిస్తుందని అధికారులు తెలిపారు.



కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి), విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యాన జరిగిన ఆందోళన సందర్భంగా విద్యార్థి నిరసనకారులపై పోలీసుల దురాగతాలు తదితర అంశాలపై విచారణకు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి అధ్యక్షతన ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శాలిందర్ కౌర్, సిబిఐ మాజీ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, మేఘాలయ రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్.ఆర్. బిష్ణోయ్ కూడా ఉన్నారు. ఈ కమిటీ హెచ్‌పిఇసి.ఎన్ఐసి.ఐఎన్ అనే ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. బాధితులు, సాక్షులు, సంబంధిత వర్గాలు తమ వాంగ్మూలాలు, వినతులు, సహాయక డాక్యుమెంటరీ సాక్ష్యాలను అప్‌లోడ్ చేయడానికి ఈ పోర్టల్‌లో నిర్దేశించిన ఫార్మాట్‌లను ఉపయోగించుకోవచ్చునని ఇప్పటికే కమిటీ ప్రకటించింది. బలహీన సాక్షులకు పూర్తి రక్షణ కల్పించాలని, వారి గుర్తింపు గోప్యంగా ఉండేలా చూడాలని, అదే సమయంలో వారు సమర్పించిన వాంగ్మూలాలు, సాక్ష్యాల విషయంలో అత్యంత గోప్యతను పాటించాలని సుప్రీంకోర్టు హెచ్‌పిఇసిని ఆదేశించింది.




## ఫ్లోరిడాలో కాల్పుల కలకలం

- ఆరుగురు చిన్నారులు సహా 12 మందికి గాయాలు

**టల్లాహాసీ :**
అమెరికాలోని ఫ్లోరిడాలో కాల్పులు కలకలం సృష్టించాయి. టల్లాహాసీలోని ఫుట్‌బాల్ స్టేడియం సమీపంలో జరిగిన ఈ ఘటనలో ఆరుగురు చిన్నారులు సహా 12 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఏ&ఎం యూనివర్శిటీ హోమ్‌కమింగ్ వేడుకల వారాంతంలో ఫుట్‌బాల్ మ్యాచ్ ముగిసిన అనంతరం రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాల్పులకు ముందు అక్కడ ఘర్షణ జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని టల్లాహాసీ పోలీస్ చీఫ్ లారెన్స్ రెవెల్ శనివారం వెల్లడించారు.

బాధితుల్లో 12 మందికి తుపాకీ గాయాలయ్యాయని, వారిలో కనీసం ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. యూనివర్శిటీ ప్రాంగణం సురక్షితంగానే ఉందని యాజమాన్యం తెలిపింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఫ్రాన్స్‌లో మళ్లీ నిరసనల హోరు

- భారీగా బలగాల మోహరింపు
- పలు చోట్ల టియర్ గ్యాస్, లాఠీఛార్జ్

**పారిస్ :**
ఫ్రాన్స్‌లో మళ్లీ నిరసనలు హోరెత్తాయి. ధరల పెరుగుదల, విద్యారంగ సమస్యలు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వేతనాలు, పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం జరిగిన ఈ నిరసనల్లో లక్షలాది మంది కదం తొక్కారు. పారిస్‌తో పాటు లియోన్, మార్సెయ్, గ్రెనోబుల్ తదితర నగరాల్లో ఈ ప్రదర్శనలు జరిగాయి.టీలో విద్యార్థులు, కార్మిక సంఘాల సభ్యులతో పాటు వివిధ రంగాలకు చెదిన వారు భాగస్వాములయ్యారు. దేశవ్యాప్తంగా సుమారు 4.10 లక్షల మంది పాల్గొన్నట్లు పోలీసుల అంచనా. 8లక్షల మంది పాల్గొన్నారని కార్మిక సంఘాలు ప్రకటించాయి. నిరసనల సందర్భంగా వెయ్యి మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. పారిస్‌లో ప్రధాన ర్యాలీపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఇక్కడ భద్రతా కారణాలతో ప్రదర్శన మార్గాన్ని అకస్మికంగా మార్చారు. దీనిపై విద్యార్థి, కార్మిక సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. విద్యార్థులు తలపెట్టిన నిరసనలను అణిచేయడానికి అధ్యక్షుడు మాక్రాన్ మెట్రో స్టేషన్లు మూసేయాలని ఆదేశించారు. అంతేకాకుండా రాత్రిపూట కర్ఫ్యూ విధించారు. 70వేల మంది పోలీసు బలగాలను మోహరించి పారిస్ సరిహద్దులను ప్రభుత్వం మూసేసింది. ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలుంటాయని ప్రకటించింది. అయితే, మాక్రాన్ ప్రభుత్వ నిషేధాజ్ఞలు ధిక్కరిస్తూ ఫ్రాన్స్ యువత పారిస్ నగర వీధుల్లో కదంతొక్కింది. ప్రభుత్వం విధించిన ఆంక్షలు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘిస్తున్నాయని కార్మిక సంఘాలు విమర్శించాయి.భద్రతా వలయంలో నగరాలు..

పారిస్‌లో మోదట బాస్టిల్, నేషన్ మార్గంలో నిరసన ప్రదర్శనకు అధికారులు అనుమతించారు. అయితే, చివరి నిమిషంలో ఆ ప్రాంతాన్ని నిర్బంధించి, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మార్చారు. దీంతో విద్యార్థులు ఆగ్రహించారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆందోళన కొనసాగుతుందని విద్యార్థి సంఘం యుఎన్ఇఎఫ్ తెలిపింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఆయుష్ మిషన్ పోస్టులకు ప్రశాంతంగా నియామక పరీక్ష



**08 పోస్టులకు 229 దరఖాస్తులు..**
**208 మంది అభ్యర్థుల హాజరు**
**జనగామ, అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి) :**

జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలో జిల్లాలో ఎనిమిది పోస్టుల భర్తీకి ఆదివారం నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో పరీక్షను పారదర్శకంగా నిర్వహించారు. ఆయుష్ ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో భాగంగా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఐదు కేటగిరీల్లో ఈ నియామకాలు చేపట్టారు. మొత్తం 229 మంది దరఖాస్తు చేసుకోగా, 208 మంది పరీక్షకు హాజరయ్యారు. మరో 21 మంది గైర్హాజరయ్యారు. కేటగిరీల వారీగా మూడు ఆయుష్ వైద్యాధికారి పోస్టులకు 63 మంది దరఖాస్తు చేసుకోగా, 47 మంది పరీక్ష రాశారు. ఒక ఫార్మసిస్ట్ పోస్టుకు 39 మంది, ఒక మానసిక సామాజిక సలహాదారు పోస్టుకు ఏడుగురు, ఒక యోగా నిపుణుడి పోస్టుకు ఐదుగురు అభ్యర్థులు హాజరయ్యారు. రెండు బహుళ ప్రయోజన సిబ్బంది (ఎంపీడబ్ల్యూ) పోస్టులకు 115 మంది దరఖాస్తు చేసుకోగా, 110 మంది పరీక్షకు హాజరయ్యారు. రాత పరీక్ష అనంతరం ఆయుష్ వైద్యాధికారులు, యోగా నిపుణుల పోస్టులకు సంబంధించి 52 మంది అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వ్యవహరించగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా ఉపాధి అధికారి సభ్యులుగా పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి, జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డా. మమత, ఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

**అదనపు తరగతి గదులు, ఆర్వో ప్లాంట్, బోర్‌వెల్ మోటార్, మరుగుదొడ్ల మరమ్మతులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి.**
**నర్సంపేట వుదయం ప్రతినిధి**
**అక్టోబర్ 25.**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణితో కలిసి నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, కళాశాల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు, నిధుల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్, బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు చేయడం తోపాటు మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మిషన్ భగీరథ ద్వారా కళాశాలకు నీటి సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి తన సహకారంతో 50 కంప్యూటర్లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సహకరిస్తానని స్పష్టం చేశారు. అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతుల కల్పనకు జిల్లా యంత్రాంగం, కళాశాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రిన్సిపాల్‌కు అభినందనలు...
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ విద్యా, పరిపాలనా రంగాల్లో చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ పురస్కారం అందుకోవడం కళాశాలకు, నర్సంపేట ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పడం, విద్యార్థులను ప్రగతి దిశగా ప్రోత్సహించడంలో ఆయన కృషిని ప్రశంసించారు. గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషిచేస్తానని పునరుద్ఘాటించారు

## పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలి

### రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**యాదాద్రి భువనగిరి జిల్లా.,అక్టోబర్25( వుదయం ప్రతినిధి):**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్స ఖర్చుతో సంబంధం లేకుండా సమీపంలోని ఆసుపత్రుల్లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం 2025 కింద పీఎం రాహత్ పథకం అమలుపై రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. పీఎం రాహత్ పథకం అమలు విధానం, ఆసుపత్రుల్లో బాధితులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల, తదితర అంశాలను ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాద బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ (లేదా) పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పీఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ పథకం కింద చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆదేశించారు. పీఎం రాహత్ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లాల్లోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పథకం అమలుకు అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నమోదైన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన బాధితులకు పథకం ప్రయోజనాలు అందకుండా ఉండే పరిస్థితులు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు నమోదైన కేసులకు సంబంధించి ఆసుపత్రుల నుంచి వచ్చే ధ్రువీకరణ అభ్యర్థనలను పోలీసు అధికారులు వెంటనే పరిశీలించి ఈడీఏఆర్ పోర్టల్‌లో ఆమోదించాలని స్పష్టం చేశారుఆసుపత్రులు సమర్పించిన చికిత్స క్లెయిమ్‌లను సంబంధిత పోర్టల్‌లో పరిశీలించి ఆమోదించిన అనంతరం, పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (PFMS) ద్వారా ఆసుపత్రులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సాత్విక్, డీఎంహెచ్ఓ మనోహర్, ట్రాఫిక్ డియస్ పి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే వాసవి క్లబ్ ప్రధాన లక్ష్యం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు అమరజీవి కే.సి. గుప్తా వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులకు ఘన సత్కారం**
**భద్రాచలం 25/10/26 వుదయం ప్రతి-నిధి:**



భద్రాచలం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, అమరజీవి శ్రీ కే.సి. గుప్తా గారి వర్ధంతిని పురస్కరించుకొని భద్రాచలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు Vn KCGF శ్రీ వనమా కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజ సేవకు అంకితమై, వాసవి క్లబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు అమరజీవి కే.సి. గుప్తా గారు సేవా కార్యక్రమాలకు అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V106A పరిధిలో వివిధ హోదాల్లో సేవలందిస్తున్న ప్రముఖ నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ చారుగుళ్ల శ్రీనివాస్ గారు, కేబినెట్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ చింతల వినోద్ కుమార్ గారు, కేబినెట్ సెక్రటరీ (సర్వీసెస్) శ్రీ రేపాక ధనుంజయ రాజ మనోహర్ గారు, డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ శ్రీ ఉడతా నగేష్‌కుమార్ గారు, రీజియన్ చైర్మన్ శ్రీ బండారు కృష్ణయ్య గార్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు అమరజీవి కే.సి. గుప్తా గారు చూపిన సేవా మార్గం నేటికీ అనేకమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి శ్రీ పెనుగొండ సంతోష్ కుమార్ పాల్గొని కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన క్లబ్ నాయకులు, సీనియర్ సభ్యులు, ఇతర సభ్యులందరికీ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అమరజీవి కే.సి. గుప్తా గారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.

## పట్టభద్రుల చూపు కాంగ్రెస్ వైపే... పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు



**31వ డివిజన్‌లో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు,**
**డివిజన్ నేతల భాగస్వామ్యం**
**అభివృద్ధే లక్ష్యం...**
**ప్రజాసేవే ధ్యేయం**
**31వ డివిజన్‌లో జోరుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రచారం:**
**మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు**
**హనుమకొండ సిటీ, అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి) :**

పట్టభద్రుల చూపు కాంగ్రెస్ పార్టీ వైపే ఉత్సాహంగా ఉందని పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు అన్నారు. హనుమకొండ న్యూశాయంపేటలోని 31వ డివిజన్‌లో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... రాబోయే నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఘన విజయాన్నే లక్ష్యంగా చేసుకుని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలలో జరగని అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే చేపడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అంతేకాకుండా నిరుద్యోగ యువత కలలను సాకారం చేసే దిశగా గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్4 తో పాటు ఎస్ఐ (SI), కానిస్టేబుల్, ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్ తదితర శాఖల్లో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడుతూ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని నేరుగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ ఇన్‌చార్జి మార్క విజయ్, డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్, మాజీ అధ్యక్షులు సురేందర్, ముప్పవేణు, డివిజన్ ఎమ్మెల్సీ ఇన్‌చార్జి మామిండ్ల సురేష్, వేల్పుల ప్రవీణ్, కోరుగొప్పుల సంజీవ, మామిండ్ల రమేష్, ఇనుముల రాజకుమార్ లతో పాటు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రహత్' వరం: సీపీ ఎన్. శ్వేత

**ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం**
**వరంగల్ సీపీ ఎన్. శ్వేత**
**వరంగల్ కమిషనరేట్ పరిధిలో 63 ఆసుపత్రుల్లో 'పీఎం రహత్' సేవలు**
**వరంగల్ క్రైమ్, అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి) :**



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో నాణ్యమైన వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం రహత్' (PM RAHAT) పథకాన్ని అర్హులైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ పిలుపునిచ్చారు.
ఈ పథకం కింద వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో మొత్తం 63 ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సీపీ తెలిపారు. అర్హత నిబంధనలకు అనుగుణంగా గరిష్ఠంగా 7 రోజుల పాటు రూ. 1.5 లక్షల వరకు ఉచిత (నగదు రహిత) వైద్య చికిత్స పొందవచ్చు. ప్రమాదం జరిగిన వెంటనే ఉచిత అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు సమాచారం అందించాలి. క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని గుర్తింపు పొందిన (ఎంప్యానెల్డ్) ఆసుపత్రికి తరలించాలి. ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించడంలో ప్రజలు మానవతా దృక్పథంతో స్పందించి, పోలీసులు మరియు వైద్య సిబ్బందికి సహకరించాలని సీపీ కోరారు.

## ఢిల్లీలో 'ఓట్ బచావో – దేశ్ బచావో' సభను విజయవంతం చేయాలి




**ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ రెడ్డి**
**ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి: ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**
**సూర్యాపేట, అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి):**

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 'ఓట్ బచావో - దేశ్ బచావో' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ రెడ్డి అన్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతన ఆదివారం సూర్యాపేట డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల వ్యవస్థపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఓటు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.
ఈ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
అలాగే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,
మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధారావత్ వీరన్న నాయక్, ముస్కు రాంచంద్రరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు వేములపల్లి వాసుదేవరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

## రూ.2 కోట్లతో నిర్మించిన గిరిజన బాలికల వసతి గృహం ప్రారంభం

**విద్యార్థినులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం.**
**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**
**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి**
**నర్సంపేట అక్టోబర్ 25.**





నర్సంపేట పట్టణంలో గిరిజన బాలికల కోసం రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా గదులు సరిపోకపోవడంతో వసతి సమస్యను గుర్తించి నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ వసతి గృహంలో సుమారు 300 మంది విద్యార్థినులు ఉండేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించామని, ప్రస్తుతం దాదాపు 260 మంది విద్యార్థినులు వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులకు మెరుగైన వసతి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారు చదువుపై ఏకాగ్రత పెంచుకుని ఉన్నత విద్యలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థినుల వసతి సమస్యలు తగ్గి, వారికి సౌకర్యవంతమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. బాలికల విద్యాభివృద్ధికి వసతి గృహాలు కీలకం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, విద్యార్థినులకు సౌకర్యవంతమైన వాతావరణంలో వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధిలో వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటే విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించగలరని అన్నారు. నూతన వసతి గృహం ప్రారంభం విద్యార్థినులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఎ. ప్రవీణ, కొత్తగూడ డివిజన్ డిప్యూటీ ఈఈ ఎ. దేవిశ్రీ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో ధాన్యం దిగుబడి బాగుంది

**మంత్రి తుమ్మలతో హమాలీల ముచ్చట్లు..**
**ఆనందం వ్యక్తం చేసిన కార్మికులు**
**కల్లూరు అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి)**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం కల్లూరు వెళ్తూ మార్గమధ్యంలోని బోడిమల్లె వద్ద ధాన్యం కాంటా వేస్తున్న హమాలీలతో ముచ్చటించారు. ధాన్యం దిగుబడి, ధరలు, ఈ ప్రాంతంలో వరి సాగు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ, ముందుచూపుతో గోదావరి జలాలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల తమ ప్రాంతంలో వరి సాగు విస్తారంగా సాగిందని తెలిపారు. గోదావరి జలాల కారణంగా పంటలకు నీటి ఎద్దడి లేకుండా, ధాన్యం దిగుబడి బాగా వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. "మీరు అందించిన గోదావరి జలాలతో మా ప్రాంతంలో ధాన్యం దిగుబడి బాగా వచ్చింది. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం" అంటూ హమాలీలు మంత్రి తుమ్మలతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. మంత్రి మార్గమధ్యంలో వాహనాన్ని ఆపి తమతో ఆప్యాయంగా మాట్లాడటం పట్ల హమాలీలు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం కార్యాలయంలో జిల్లా కార్యవర్గం సమావేశం



**ఖమ్మం వుదయం బ్యూరో**
**అక్టోబర్ 25**

ఈ కార్యక్రమంలో హాజరైన వారు హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ శ్రీ ఎండి సలీం, హౌస్ బిల్డింగ్ సొసైటీ ముఖ్య సలహాదారులు కె కోటేశ్వరరావు అసోసియేట్ అధ్యక్షుడు బి రామారావు గారు జిల్లా కోశాధికారి ఎస్వీ ప్రసాద్ డివిజన్ అధ్యక్షులు లింగంపల్లిగంగన్న , గౌరవ సలహాదారులు నరసింహారావు , కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు శ్రీ కే రాఘవులు కో కన్వీనర్ నాగరాజు కొత్తగూడెం జిల్లా ముఖ్య సలహాదారులు శ్రీ ఆదినారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతు జిల్లాలో అకాల మరణం చెందిన డ్రైవర్ సభ్యులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు ప్రభుత్వ డ్రైవర్లు ఉండి వాహనాలు లేని చోట కొత్త వాహనాలు కొనుగోలు చేయాలి
ఉద్యోగులకు రావలసిన పి.ఆర్.సి, డిఏ బకాయిలు త్వరలో ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరనైనది. ఈ విషయములను TG. జేఏసీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరచనైనది

## అజిత్ 900 పత్తి క్షేత్ర ప్రదర్శన



**ములుగు అక్టోబర్ 25**
**(వుదయం ప్రతినిధి):**

ములుగు జిల్లా సర్గంపల్లి గ్రామంలో రైతు అజ్మీరా శామ్లునాయక్ సాగు చేసిన అజిత్ 900 పత్తి రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ కంపెనీ మేనేజర్ టి. సురేష్ మాట్లాడుతూ ఈ పత్తి రకం వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యంతో పాటు, పెద్ద సైజు కాయలను కలిగి ఉండి రైతులకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. రసంపీల్చేపురుగులు, తెగుళ్లను తట్టుకునే లక్షణాలు, పత్తి తీయడానికి అనువుగా ఉండటం, అధిక దిగుబడికి దోహదపడే గుణాలు అజిత్ 900 రకం ప్రత్యేకతలని తెలిపారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో పత్తి పంట లక్షణాలను పరిశీలించిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, స్థానిక డీలర్లు, వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులతో పాటు కంపెనీ ప్రతినిధులు సీహెచ్. శ్రీనివాస్, జి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.
రైతులకు పత్తి సాగులో మెరుగైన విత్తన రకాలపై అవగాహన కల్పించడమే ఈ క్షేత్ర ప్రదర్శన ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## యతీంద్ర సప్తతి సందర్భంగా ఆచార్య సత్సంగం



**అలకానంద ఫంక్షన్ హాల్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమం.**
**ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారు.**
**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి,**
**అక్టోబర్ 25:**

వరంగల్ నగరంలో యతీంద్ర సప్తతి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నగరంలోని అలకానంద ఫంక్షన్ హాల్‌లో యతీంద్ర సప్తతి ప్రయుక్తంగా ఆచార్య సత్సంగ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారు విచ్చేయడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా నగరంలోని జూ పార్క్ నుంచి అలకానంద ఫంక్షన్ హాల్ వరకు కలశ యాత్ర నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ యాత్రలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. కలశ యాత్రతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. అనంతరం నిర్వహించిన ఆచార్య సత్సంగంలో ఆధ్యాత్మిక అంశాలు, ఆచార్యుల ప్రాముఖ్యత, ధార్మిక విలువలు, సనాతన ధర్మ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఆచార్యుల బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆధ్యాత్మిక చింతన ద్వారా వ్యక్తిలో నైతిక విలువలు, సేవాభావం, క్రమశిక్షణ పెంపొందుతాయని ఈ సందర్భంగా వివరించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారి రాకతో వరంగల్ నగరంలోని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి ఆధ్యాత్మిక సందేశాలను వినేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఇటువంటి సత్సంగ కార్యక్రమాలు ప్రజల్లో ధార్మిక చింతనను పెంపొందించడంతోపాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు భావించారు. యతీంద్ర సప్తతి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. కలశ యాత్ర, ఆచార్య సత్సంగంతో అలకానంద ఫంక్షన్ హాల్ పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. కార్యక్రమాన్ని డాక్టర్ బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి ఎంతో మంది భక్తులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు




## ఓటు బచావో.. దేశ్ బచావో!

- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పిలుపు
- ఓటర్ల జాబితాల్లో పారదర్శకతకు డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిది , అక్టోబర్ 25:వుదయం**

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'ఓటు బచావో – దేశ్ బచావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిజిటల్ వ్యూహకర్త సరల్ పటేల్, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతమ్ నగరి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను నాయకులు ప్రస్తావించారు. ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.

**ఓటు హక్కు దేశ భవిష్యత్తుకు పునాది**

ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి అని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు, ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. 'సేవ్ డెమోక్రసీ – సేవ్ ఓట్', 'ఓటు బచావో – దేశ్ బచావో' నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

### బీరంగూడలో పర్యటించిన
## మాజీ మంత్రి హరీష్ రావు..



- శ్రీ లక్ష్మీ గణపతి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..
- అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ నివాసంలో భోజనం..

**అమీన్పూర్**

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు ఆదివారం పర్యటించారు. బీరంగూడ లోని శ్రీ లక్ష్మీ గణపతి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయానికి దర్శించుకుని.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన మహా రుద్రాభిషేకం, పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ నగర్ ఫేజ్–02లో ఘనంగా
## డాకా రెడ్డి ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు





- రక్తదానంపై యువతలో అపోహలు తొలగాలి
- ర్యాకం ఉదయ్

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో బ్లడ్ వారియర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తం అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్ పాల్గొని రక్తదానం చేసిన దాతలను అభినందించారు.ఈ సందర్భంగా బ్లడ్ వారియర్స్ ఫౌండర్ ర్యాకం ఉదయ్ మాట్లాడుతూ.. యువత రక్తదానంపై ఉన్న అపోహలను వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానంపై సందేహాలు ఉన్నవారు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ప్రజావాణి

- ప్రజల నుంచి వినతుల స్వీకరణకు అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు
- మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి
- ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రేపు (సోమవారం, అక్టోబర్ 26న) మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వినతుల స్వీకరణప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుంది. జిల్లా స్థాయి కలెక్టరేట్‌లో, డివిజన్ స్థాయిలో సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కార్యాలయాల్లో, మండల స్థాయిలో ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు.



**మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి**

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలకు చెందిన అధికారులు ఉదయం 10 గంటలకల్లా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీఓ, ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు, సీడీపీఓలు, అంగన్‌వాడీ, సంక్షేమ శాఖల అధికారులు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు-భవనాలు, సాగునీరు, భూగర్భ జల శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని పేర్కొన్నారు.ప్రజావాణి నిర్వహణకు సమన్వయంతో ఏర్పాట్లుఒకటి కంటే ఎక్కువ మండలాలకు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు తమ పరిధిలోని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత ఎంపీడీఓలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల వినతుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో ప్రజలకు సౌకర్యవంతంగా వినతులు సమర్పించే అవకాశం కల్పించి, కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా, డివిజన్ లేదా మండల స్థాయిలో తమకు సమీపంలోని సంబంధిత కార్యాలయంలో సమర్పించి ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.

## నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఏ ఐ యు కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్

**నారాయణపేట అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా నారాయణపేట జిల్లాలో రైతులు తీవ్ర పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని, తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది.

అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో ఎండిపోయిన పంటలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎం హన్మేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సాధారణంతో పోలిస్తే సుమారు 45 నుంచి 50 శాతం తక్కువ వర్షపాతం నమోదవడంతో వరి, పత్తి, కంది తదితర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని నాయకులు పేర్కొన్నారు. పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో రైతులు పెట్టిన పెట్టుబడులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి రాకపోవడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న పంట రుణాలను ఎలా చెల్లించాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవించే నారాయణపేట జిల్లా రైతాంగాన్ని కరువు పరిస్థితుల నుంచి కాపాడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి

తక్కువ వర్షపాతం, పంటల ఎండిపోవడం, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టానికి తగిన పరిహారం చెల్లించి, వరి పంటకు ఎకరాకు 30,000 వేల రూ,ల చొప్పున నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



పత్తి, కంది తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు 50,000 వేల రూ,ల చొప్పున నష్టపరిహారం చెల్లించి, పంట నష్టాల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతుల పంట రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు, అఖిలభారత ఐక్య రైతు సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, హాజీ మలన్, ఏ. రాములు, ఎం. సుభాష్, వార్డు మెంబర్ రఫీ, దామోదర్, రైతులు రాములు, చుక్కప్ప ,హనుమంతు, కాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంస్థకు రెండేళ్లుగా బిల్లులు పెండింగ్!

- రూ.16 లక్షలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు.. మూతపడే దుస్థితి

**సంగారెడ్డి వుదయం :**

దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఉపాధి కల్పిస్తున్న సంస్థకు రెండేళ్లుగా బిల్లులు చెల్లించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సంగారెడ్డి జిల్లాకు చెందిన జుబేదా బేగం స్థాపించిన దివ్యాంగ్ సోలార్ సొసైటీ, దివ్యాంగ్ గార్మెంట్స్ ద్వారా పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లకు దుస్తులు కుట్టి సరఫరా చేసినందుకు రావాల్సిన రూ.16 లక్షల బిల్లులు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.



**జీతాల చెల్లింపునకు ఇబ్బందులు**

బిల్లులు విడుదల కాకపోవడంతో సంస్థలో పనిచేస్తున్న వారికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు బ్యాంకు రుణాల చెల్లింపులు నిలిచిపోవడంతో సంస్థను మూసివేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తమవుతోంది. దివ్యాంగులు, నిరుపేద మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న సంస్థకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ప్రభుత్వం వెంటనే స్పందించాలిదివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. వారి శ్రమకు సంబంధించిన బిల్లుల విడుదలలో ఎందుకు జాప్యం చేస్తోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.16 లక్షలను తక్షణమే విడుదల చేసి, సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించాలని ప్రభుత్వాన్ని బాధితులు కోరుతున్నారు.

ఈ సమస్యపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఆర్థిక శాఖ) స్పందించి పెండింగ్ బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రమాదకరంగా కోహీర్–పోతిరెడ్డిపల్లి రహదారి నాలా!

**నాలా దెబ్బతిన్నా పట్టించుకోని అధికారులు**

**కోహీర్, అక్టోబరు 25 (వుదయం ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ నుంచి పోతిరెడ్డిపల్లికి వెళ్లే రహదారిపై ఉన్న నాలా తీవ్రంగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. నాలా పైభాగం పగిలిపోవడంతో పాటు రహదారిపై గుంతలు ఏర్పడటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.కోహీర్–పోతిరెడ్డిపల్లి మార్గంలో నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాంటి ప్రధాన రహదారిపై నాలా దెబ్బతినడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో ప్రయాణించే వారు ఈ ప్రాంతం గుండా వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారిపై ఏర్పడిన గుంతలు, నాలా పగుళ్ల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నాలా వద్ద ప్రమాదాలు జరగకుండా కనీసం హెచ్చరిక బోర్డులు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు దెబ్బతిన్న నాలా కనిపించక ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ రహదారిపై నాలా దెబ్బతిని ప్రమాదకరంగా మారినా శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై వాహనదారులు, స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, ముందుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అనంతరం దెబ్బతిన్న నాలాకు మరమ్మతులు చేపట్టి, అవసరమైతే నూతన నాలా నిర్మాణంతో పాటు రహదారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించకుండా,



ముందుగానే చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# అకాల వర్షం అపార నష్టం

- చేతికొచ్చిన పంట నేలపాలు
- రంగాపూర్ రైతు ఆవేదన

**అచ్చంపేట, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)**

ఎలినో ప్రభావంతో దేశమంతా వర్షాభావ పరిస్థితి ఏర్పడి వర్షం రాక అల్లాడుతుంటే ఈ పరిస్థితులతో అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో రైతు పాండ్య నాయక్ పండించిన వరి పంట అకాల వర్షానికి నేలకొరిగింది.గ్రామానికి చెందిన రైతు పాండ్య నాయక్, బలరాం తన ఎకరా పొలంలో వరి సాగు చేశారు. పంట చేతికి వచ్చేందుకు ఇంకా 20 రోజులు మాత్రమే ఉందనగా, శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పంట పూర్తిగా నెలకొరిగింది.ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇలా నోటికాడికి వచ్చి నేలపాలు కావడంతో రైతు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. అసలే ఈ ఏడాది వర్షాలు లేక ఉన్న బోరుతో పంటను కాపాడుకుంటూ వస్తే, ఇప్పుడు ప్రకృతి పగబట్టినట్టుగా వర్షం వచ్చి నష్టం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.






## ఓటు హక్కును కాపాడేందుకే చలో ఢిల్లీ

- కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రవీంద్ర దాస్

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 25:**

పేద ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రవీంద్ర దాస్ తెలిపారు. 'ఓటు బచావో.. దేశ్ బచావో' నినాదంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి 15 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో (సౌభాగ్య గార్డెన్‌లో) ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్టోబర్ 1 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

ఢిల్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో నవంబర్ 1న దేశవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు వివరించారు.కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు నమోదు కాని వారిని గుర్తించి, ఓటు నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎస్ఐఆర్ ఇన్‌చార్జులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సిద్ధేశ్వర, శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జక్క రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గద్వాలలో ఏఐసీసీ కార్యదర్శికి
## కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం!



- గద్వాలలో ఏఐసీసీ కార్యదర్శికి కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం!
- డీసీసీ కార్యాలయంలో రవీందర్ దాసుకు శాలువాతో సత్కారం

**గద్వాల, అక్టోబర్ 25 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి రవీందర్ దాసుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. గద్వాలకు విచ్చేసిన ఆయనను డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గౌరవించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శిని సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి
ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మల్ల శ్రీనివాసులు, సెక్రటరీ మధు నాయుడు, టీపీసీసీ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల శ్రమదానం..
## రహదారికి మరమ్మతులు

**మాగనూర్ అక్టోబర్ 25 (వుదయం న్యూస్)**

మాగనూరు నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో రైల్వే వంతెన వద్ద రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రమదానం చేపట్టారు. రహదారిపై మొరం పోయించి, రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని సిద్ధం చేశారు.

రైల్వే వంతెన వద్ద రహదారి సరిగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రహదారికి మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రజల రాకపోకలకు కొంతమేర సౌలభ్యం కలగనుంది.



ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరామిరెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, నేరడగం నాగప్ప, కొత్తపల్లి, లింగంపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ నగర్ ఫేజ్–02లో ఘనంగా
## డాకా రెడ్డి ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 25)**

తెల్లాపూర్ గ్రామ మాజీ అధ్యక్షులు డాకా రెడ్డి ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్-2లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నగర్ ఫేజ్-2కు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి

- **మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ పిలుపు**

**కేశంపేట 25(వుదయం ప్రతినిధి)**

మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలతో ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా, తమతో పాటు ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్ ప్రక్రియను రద్దు చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

**దామరగిద్ద అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)**

లోపభూయిష్టంగా ఉన్న ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగయ్య డిమాండ్ చేశారు.ఆదివారం దామరగిద్ద మండలం ఉడ్మల్ గిద్ద గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగా మాస్ లైన్ పార్టీ, పి వై ఎల్,పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్వహించిన సభకు అధ్య క్షత పెద్దింటి రామకృష్ణ వహించగా ముఖ్య వక్తలుగా వచ్చిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,పోటు రంగారావు భగత్ సింగ్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి యువకులను విద్యార్థులను, ప్రజల ను ఉద్యేసించి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా స్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం పరిర క్షణ కోసం యువతరం చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు

ప్రస్తుతం దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను



ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు ను కోల్పోకుండా పటిష్ట మైన రక్షణలు కల్పించాలి. సరైన సమాచారం, పారద ర్శకత, న్యాయమైన విధా నాలకు హామీ ఇవ్వాల న్నారు. ప్రజల ఓటు హక్కుకు ఆటంకం కలిగించే పరిస్థితులు ఏర్పడితే వాటిని నివారించాలి. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలించి, ప్రజలకు నష్టం కలిగించే విధానాలపై సంఘటితంగా నిరసన తెలియజేయాలన్నారు.

ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యావైద్య రంగాల్లో అసమానతలు, కార్మికుల సమస్యలు, రైతుల ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. అధికార కేంద్రీకరణకు బదులుగా ప్రజాస్వామ్య విలువలు, జవాబుదారీ తనం, పౌర హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం హన్మేష్, ప్రభాకర్, రామకృష్ణ, పుల్లయ్య, రామయ్య, అశోక్, నారాయణ పేట జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ప్రముఖ అడ్వాకెట్ కాలేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నర్సింహా, కొండా నర్సిములు, గ్రామ ఉపసర్పంచ్ మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి పి తాయప్ప,సి పి ఎం పార్టీ గ్రామ కార్యదర్శి గొర్ల పెంటప్ప నాయకులు సాయి, మధు, మహేష్, పి ప్రకాష్, మల్లేష్, రవి, భీమేష్, వార్డు సభ్యులు భీంశాప్ప, హన్మంతు, నారాయణ, గొల్ల భీమేష్,భరత్, గోవింద్, కృష్ణ, అంజి, ఆనంద్,శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం....

**వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 25....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన పదవ వార్డులో చెన్నా గారి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి కుటుంబ సభ్యులను వార్డు గౌరవ సభ్యులు బుద్ధుల మమత బిక్షపతి ఆ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు ఆర్థిక సాయం గా పదవ వార్డు గౌరవ సభ్యులు బుద్ధుల మమతా బిక్షపతి మూడువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి సుధాకర్. ఎండి కైఫ్. చిన్నగారి మల్లేష్. బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ హైదరాబాద్ భవార్చి ప్రారంభోత్సవం



**ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ 25(వుదయం ప్రతినిధి)**

పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో నూతనంగా శ్రీను ఏర్పాటు చేసిన హైదరాబాద్ భవార్చి హోటల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ హోటల్‌ను తీర్చిదిద్దడం అభినందనీయమని, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారి మన్ననలు పొందాలని,యాజమాన్యానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాణి పాండురంగారెడ్డి మాజీ కౌన్సిలర్ చిన్న యాదగిరి యువ నాయకులు సుధీర్,తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి మాదిగలకే కేటాయించాలి

- **40 ఏళ్ల కాంగ్రెస్ సేవలను గుర్తించి అవకాశం కల్పించాలి**
- **సీనియర్ కాంగ్రెస్ నేత గంగి యాదయ్య విజ్ఞప్తి**

**చేవెళ్ల అక్టోబర్ 25 (వుదయం)**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని ఈసారి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. గత 40 ఏళ్లుగా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న తనకు ఈసారి అవకాశం కల్పించి, తన సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గంగి యాదయ్య మాట్లాడుతూ..



చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవుల కేటాయింపులో గతంలో ప్రధానంగా మాల సామాజిక వర్గానికి ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దృష్ట్యా ఈసారి మాదిగ సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు.తన కుటుంబం కూడా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కలిగి ఉందని తెలిపారు.తన తండ్రి గంగి అంతయ్య సుమారు 30 ఏళ్లపాటు వార్డు సభ్యుడిగా ప్రజలకు సేవలందించారని, తాను సైతం గ్రామ ఉప సర్పంచ్‌గా పనిచేశానని గుర్తుచేశారు.నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ, ప్రజాసేవలో కొనసాగుతున్న తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి కల్పించడం ద్వారా తగిన గుర్తింపు ఇవ్వాలని గంగి యాదయ్య కోరారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని, తన విజ్ఞప్తిని పరిశీలించి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

## చేవెళ్లలో 139వ 'మన్ కీ బాత్' వీక్షణం

- **ప్రజాసేవకు స్ఫూర్తినిస్తున్న ప్రధాని మోదీ సందేశాలు**

**చేవెళ్ల అక్టోబర్ 25 (వుదయం)**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 139వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని చేవెళ్లలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 'మన్ కీ బాత్' కార్యక్రమం దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నేరుగా అనుసంధానించే వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలు సాధిస్తున్న విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, యువతలో స్ఫూర్తిని నింపే విశేషాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారని అన్నారు.దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని నాయకులు స్పష్టం చేశారు.ప్రధానమంత్రి సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, బీజేవై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్‌తో పాటు మండల, మున్సిపాలిటీ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్తీ మిర్చి విత్తనాలతో రైతులకు తీవ్ర నష్టం ఆదుకోవాలి

- **గుంతకోడూరులో 10 ఎకరాల్లో మిర్చి పంట దెబ్బతిన్నది**
- **నష్టపరిహారం చెల్లించాలి - సీపీఎం తాడూర్ మండల కార్యదర్శి అంతటి కాశన్న**

**తాడూర్, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):**

కల్తీ మిర్చి విత్తనాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం తాడూర్ మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. నిరుప పంట చేను కంపెనీ, కలాష్ కంపెనీ, కుబేర్ 305, ఈషా కంపెనీ, రాఖీ రకం మిర్చి యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలోని గుంతకోడూరు గ్రామంలో సుమారు 10 ఎకరాల్లో మిర్చి పంట రైతులకు నష్టం వాటిల్లిందని తెలిపారు. మిర్చి కంపెనీ యాజమాన్యాలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని



డిమాండ్ చేశారు.ఆదివారం గుంతకోడూరు గ్రామంలో మిర్చి పంట రైతుల పొలాలను సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. సీపీఎం మండల కార్యదర్శి అంతటి కాశన్న, మండల కమిటీ సభ్యులు చెన్న శ్యాంసుందర్, ఏనుపోతుల కాశన్న పంటను పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతులు చెన్న మల్లేష్, ఉద్ధారపు భాస్కర్, కొరుపాల బాలరాజ్, ఎం.డి. జాంగిర్, చెన్న శ్యాంసుందర్, చెన్న రాములు, గూల వెంకటయ్య, చింతకాయల చంద్రయ్య, గోరంట్ల పెంటయ్య తదితర రైతుల మిర్చి పంటలను పరిశీలించారు. విత్తనాల నాణ్యతపై రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో పంట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న సమయంలో విత్తనాల నాణ్యతలో లోపాలు ఉంటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అంతటి కాశన్న ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కంపెనీ యాజమాన్యాలు బాధ్యత వహించాలిమిర్చి విత్తనాల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, విత్తనాల నమూనాలను పరీక్షించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి, బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. విచారణలో విత్తనాల నాణ్యతలో లోపాలు తేలితే సంబంధిత కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుని, రైతులకు తగిన నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని అంతటి కాశన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు చెన్న శ్యాంసుందర్, ఏనుపోతుల కాశన్న, చెన్న మల్లేష్, చెన్న రాములు, ఉద్ధారపు భాస్కర్, ఎం.డి. జాంగిర్, గోరంట్ల పెంటయ్య, కొరుపాల బాలరాజు, చింతకాయల చంద్రయ్య, చింతకాయల గణేష్, గూల వెంకటయ్య, బండారి వెంకటయ్య, బండారు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.





## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- **ఐదుగురు అరెస్ట్**

**రూ.35 వేల నగదు,వాహనాలు,మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**వుదయం ప్రతినిధి,కీసర అక్టోబర్ 25.**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తిమ్మాయిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.35,000 నగదు,ఐదు ద్విచక్ర వాహనాలు,ఐదు మొబైల్ ఫోన్లు,పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కీసర స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు



**కప్రా(వూదయం ప్రతినిధి) అక్టోబర్ 25,**

ఈరోజు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య గారు 19వ డివిజన్ నాయకులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి వారికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ గారు, ఇంజ మల్లేష్ గారు, జెమినీ గారు, సమ్మయ్య గారు, సురేష్ గౌడ్ గారు, శ్రీకాంత్ గారు, కిషోర్ గారు, నరేందర్ గారు, కృష్ణ నాయక్ గారు, లాజరు బాబు గారు, పంగ యాకూబ్ గారు, సుధాకర్ గారు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల్లో ఆనందం నింపుతున్న 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్'

**'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' ద్వారా సుమ కనకాల గారు చేస్తున్న సేవలు అభినందనీయం: ఉపాసన కామినేని కొణిదెల**

**-ఘనంగా జరిగిన 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' ఐదో వార్షికోత్సవ వేడుకలు**

**హైదరాబాద్**

ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' ఐదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అందరి జీవితాల్లోనూ పండగ నింపాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా గత ఐదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు వైస్ చైర్‌పర్సన్ CSR అపోలో హాస్పిటల్స్ ఉపాసన కామినేని కొణిదెల, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీత కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ.."సుమ గారిని చూసినప్పుడు నాకు ఎంతో స్ఫూర్తి కలుగుతుంది. ఆమె ఆత్మవిశ్వాసం, పట్టుదల, విజయాలు నిజంగా అభినందనీయం. ఆమెఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్'ను ప్రారంభించి, ఇంత గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నందుకు సుమ గారికి ధన్యవాదాలు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో మందికి మేలు చేస్తాయి. సమాజంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు వెళ్ళాలి.

సునీత కృష్ణ మాట్లాడుతూ.. "సుమ గారు, ఉపాసన గారు నాకు ఎంతో దగ్గరైన వ్యక్తులు. ఉపాసన గారు ఎంతోమందికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించి, నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుంటారు. ఎవరికైనా ఏదైనా అవసరమైతే ముందుకొచ్చి సహాయం చేసే గొప్ప మనసు ఆమెది. మా కార్యక్రమాలకు ఎన్నోసార్లు యాంకరింగ్ చేసిన సుమ గారు, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పారితోషికంగా తీసుకోలేదు. ఇతరులకు ఇవ్వాలనే కృతజ్ఞతాభావం, సేవా దృక్పథం ఆమెకు ఉన్నాయి. 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' ద్వారా ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సుమ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

సుమ కనకాల మాట్లాడుతూ.. "మా దాతలకు, లబ్ధిదారులకు, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం. జీవితం ఒక పాఠశాల లాంటిది. ప్రతిరోజూ ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాం. సునీత కృష్ణ గారు సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపనతో ముందుకొచ్చిన గొప్ప మనిషి. ఆమెను చూసినప్పుడు నాలో ధైర్యం పెరుగుతుంది. ఆమె మా కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఉపాసన కామినేని కొణిదెల గారి పుట్టినిల్లు మెట్టినిల్లు ధాటైనవి, ఆమె అనుకుంటే హాయిగా బ్రతికేవచ్చు. కానీ ఆమె అలా ఆలోచించరు. తన దగ్గర ఉన్న వనరులతో ఎంతమందికి సహాయం చేయగలననే ఆలోచనతో ముందుకు సాగుతారు.



ఆమె చేస్తున్న సేవలు మాకు గొప్ప స్ఫూర్తినిస్తాయి. మేము ఐదేళ్లలో చేసిన సేవలకంటే వంద రెట్లు ఎక్కువగా ఆమె సమాజానికి సేవ చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి బాగా సంపాదించి, అవసరాల్లో ఉన్నవారికి సహాయం చేయాలనే ఆలోచన నాలో ఉండేది. ప్రజల ప్రేమ, ఆదరణ వల్ల నాకు సెలబ్రిటీ స్టేటస్ వచ్చింది. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని సమాజానికి ఉపయోగపడేలా మార్చాలనే ఆలోచన నుంచే 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' పుట్టింది. మనం చెప్పేది ప్రజలు వింటున్నారు, మనల్ని నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్ని మంచి పనుల కోసం ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ ఐదేళ్ల ప్రయాణంలో ఎంతోమంది దాతలు మా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశంలో నేను దాతలకు, లబ్ధిదారులకు మధ్య ఒక వారధిలా, యాంకర్‌లా మాత్రమే వ్యవహరిస్తున్నాను. మన దగ్గర ఉన్న వనరులతో కొంతమందికి సహాయం చేయగలం. మరింతమందికి సాయం చేయాలంటే ఇంకా ఎంతోమంది చేతులు కలవాలి. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. దాతలు ఇచ్చే సహాయం సరైన వ్యక్తులకు చేరుతోందా? అది సరైన విధంగా వినియోగమవుతోందా? అనే విషయాలు కూడా చాలా ముఖ్యం. దాతలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. రానున్న రోజుల్లోనూ మీ అందరి సహకారం మాకు కావాలి. ప్రతి పండుగ మన ఇంట్లోనే కాదు, ఇతరుల ఇళ్లలోనూ వెలుగులు నింపాలి. ఇదే 'ఫెస్టివల్ ఆఫ్ జాయ్' ప్రధాన లక్ష్యం. ఈ ప్రయాణంలో భాగస్వాములైన హీరోలు, దాతలు, శ్రేయోభిలాషులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు"

నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ.. "గొప్ప ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. సుమ తనకు తాను ఎదగడమే కాకుండా, తన చుట్టూ ఉన్నవారికి కూడా అండగా నిలుస్తుంది. ఇతరులకు సహాయం చేస్తూ వారిని ప్రోత్సహిస్తుంది. సుమ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో నిర్వహిస్తూ మరింతమందికి సాయం చేయాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పలువులు ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి హర్షం

- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి హర్షం**
- **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో రూ.14.30 కోట్ల నిధులు మంజూరు**

**అక్బర్ పేట భూంపల్లి అక్టోబర్ 25 ( వుదయం ప్రతినిధి )**



దుబ్బాక నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ రహదారులపై 8 చిన్న వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 14.30 కోట్ల నిధులను మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదల కావడంపై అక్బర్ పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నిధులతో మెట్టు-దౌల్తాబాద్ రోడ్డులో రూ.5.35 కోట్లతో మూడు, భూంపల్లి-దొమ్మాట రోడ్డులో రూ.3.20 కోట్లతో రెండు వంతెనలు నిర్మించనున్నారు. అలాగే భూంపల్లి-లింగుపల్లి రోడ్డుకు రూ.2.10 కోట్లు, రుద్రారం-ఖాజీపూర్-కల్యకుంట రోడ్డుకు రూ.1.90 కోట్లు, లీడ్ రోడ్డు-చందాపూర్ రోడ్డు వంతెనకు రూ.1.75 కోట్లు కేటాయించారు.ఈ వంతెనల నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగి, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ప్రజా అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని జీడిపల్లి రవి పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం





**కప్రా(వూదయం ప్రతినిధి) అక్టోబర్ 25,**

బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఏనుముల మహేష్ కుమార్ గారి సమక్షంలో ఉప్పల్ అసెంబ్లీ పరిధిలోని 20వ డివిజన్, మల్లాపూర్‌లో మేఫ్లవర్ పార్క్ వద్ద ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి మేకల శిల్పా రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాడూరి శ్రీనివాస్ గారు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో Rajesh shukla, k ఆంజనేయులు, పోకల నిర్మల యాదగిరి chary,yellesh Yadav, రంజిత్ కుమార్, సునీల్, వంశీ, Chandan yadav, hari Nitish Kumar, మరియు Mayflower వాసులు పాల్గొన్నారు..

## పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):**

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని సర్పంచ్ సత్తవరం లక్ష్మి కరుణాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ సత్తవరం లక్ష్మి కరుణాకర్ రెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు 44 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధిత కుటుంబ సభ్యులకు భరోసాగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐపై అతిగా ఆధార పడుతున్న యువత..



కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, దానిపై అతిగా ఆధారపడడం యువత మానసిక ఆరోగ్యానికి కొత్త సవాలుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రచనలు చేయడం, సందేహాలకు సమాధానాలు తెలుసుకోవడం, వ్యక్తిగత సమస్యలపై సలహాలు తీసుకోవడం, భావోద్వేగ పరమైన



తోడ్పాటు పొందడం వంటి అవసరాల కోసం చాలామంది ఏఐ చాట్‌బాట్‌లను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఆహారం, సంస్కృతి, కథనాలపై ఆసక్తిగా రచనలు చేసిన ఓ యువ రచయిత.. ఇప్పుడు ఏఐ సహాయం లేకుండా రాయలేకపోతున్నానని చెప్పడం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అయితే, ఏఐని తరచూ ఉపయోగించడం మాత్రమే వ్యసనంగా భావించకూడదు. దాని సహాయం లేకుండా పని చేయలేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం లేదా భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆందోళన చెందాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు కృత్రిమ మేధస్సు (ఏఐ)

వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, దానిపై అతిగా ఆధారపడడం యువత మానసిక ఆరోగ్యానికి కొత్త సవాలుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రచనలు చేయడం, సందేహాలకు సమాధానాలు తెలుసుకోవడం, వ్యక్తిగత సమస్యలపై సలహాలు తీసుకోవడం, భావోద్వేగ పరమైన తోడ్పాటు పొందడం వంటి అవసరాల కోసం చాలామంది ఏఐ చాట్‌బాట్‌లను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఆహారం, సంస్కృతి, కథనాలపై ఆసక్తిగా రచనలు చేసిన ఓ యువ రచయిత.. ఇప్పుడు ఏఐ సహాయం లేకుండా రాయలేకపోతున్నానని చెప్పడం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అయితే, ఏఐని తరచూ ఉపయోగించడం మాత్రమే వ్యసనంగా భావించకూడదు. దాని సహాయం లేకుండా పని చేయలేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం లేదా భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆందోళన చెందాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# సరదాగా జగ్లింగ్ చేద్దాం



జగ్లింగ్... పేరు వినగానే పుట్టినరోజు, మ్యారేజీ ఫంక్షన్లలో అతిథుల్ని ఎంటర్‌టైన్ చేయడానికి గాల్లోకి బంతుల్ని ఎగరేస్తూ అవి కిందపడకుండా రెండు చేతులతో పట్టుకుంటూ చేసే గారడీ షో గుర్తొస్తుంది కదా! కానీ, ఫిట్‌నెస్ నిపుణులేమో ఎక్కడైనా సులభంగా చేసుకోగలిగే వ్యాయామాల్లో ఒకటిగా చెబుతున్నారు. సన్నగా నాజూగ్గా కనిపించాలని జిమ్‌లు, వర్కవుట్లు అంటూ రోజూ చెమటలు చిందించే అమ్మాయిలు వాటితో బోర్ కొట్టినపుడు దీన్ని ప్రయత్నించమంటున్నారు. రోజులో కనీసం ఓ పావుగంట చేసినా శరీరానికీ, మనసుకీ ఏకకాలంలో ఎక్సర్‌సైజ్ అయిపోతుందట. అంతేకాదు, ఇంట్లోనే మీకు నచ్చిన మ్యూజిక్ వింటూ సరదాగా చేసినా కూడా కెలోరీలు కరుగుతాయట. అంతేనా రోజంతా ఆఫీస్ వర్క్, ఇంటి పనులతో అలసిపోయిన మన మెదడుకి ఇది 'యాక్టివ్ మెడిటేషన్'లానూ పనిచేస్తుంది. జగ్లింగ్ చేసేటప్పుడు పూర్తి శ్రద్ధ గాల్లో ఎగిరే బంతులపైనే ఉంటుంది కాబట్టి ప్రతికూల ఆలోచనలు దూరమై యాంగ్జైటీ తగ్గుతుందట. చేతులు నిరంతరం కదలడం వల్ల భుజాలు, చేతుల కండరాలు దృఢంగా మారతాయి. నిలబడి బ్యాలెన్స్ తప్పకుండా జగ్లింగ్ చేయడం వల్ల పొత్తికడుపు, నడుము కండరాలు గట్టిపడతాయి. ప్రసవం తర్వాత వచ్చే నడుము నొప్పి తగ్గుతుందని చెబుతున్నారు నిపుణులు. డెస్క్ వర్క్ చేసే మహిళల్లో పోశ్చర్ పొజిషన్‌ను సరి చేస్తుంది. అంతేనా సైన్స్ ప్రకారం జగ్లింగ్ చేయడం వల్ల మెదడులో 'గ్రే మ్యాటర్ పెరుగుతుందనీ, మహిళల్లో మల్టీటాస్కింగ్ సామర్థ్యాన్నీ, జ్ఞాపకశక్తినీ మెరుగుపరుస్తుందని చెబుతున్నారు పరిశోధకులు.

రెండు చేతుల్లో రెండు బంతులు ఉంచుకుని... ఒకటి పైకి విసిరినపుడు అది కిందకు వచ్చేలోపు రెండో దాన్ని పైకి విసరాలి. అలా త్రో అండ్ క్యాచ్ పద్ధతిలో చేసుకుంటూ వెళ్లాలి. మొదట్లో ఇబ్బందిగా అనిపిస్తే ఒక బంతితో చేయాలి. ఇలా రోజూ ఉదయం లేదా సాయంత్రం 10–15 నిమిషాలు చేస్తే కెలోరీలు కరిగిస్తూనే మనసుకి సాంత్వన కలిగించొచ్చు.

# చక్కని ఆరోగ్యం

## షాపుల్లో శనగపిండి వద్దు.. ఇంట్లోనే ఇలా సులభంగా తయారు చేయొచ్చు..

భారతీయ వంటకాల్లో శనగపిండి (బేసన్)కు ప్రత్యేక స్థానం ఉంది. కఢీ, పకోడీలు, చిల్లా, కారప్పూస వంటి చిరుతిళ్లు, శనగపిండి రొట్టెలు, హల్వా తయారీలో దీనిని విస్తృతంగా ఉపయోగిస్తారు. శరీరానికి ప్రోటీన్ అందించే ఆహార పదార్థాల్లో శనగపిండి కూడా ఒకటి. సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. సాధారణంగా శనగపిండిని శనగపప్పుతో తయారు చేస్తారు. దుకాణాల్లో ప్యాకెట్ల రూపంలో సులభంగా లభిస్తున్నప్పటికీ, ఇంట్లోనే కొద్ది నిమిషాల్లో తాజా శనగపిండిని తయారు చేసుకోవచ్చు.ఇంట్లోనే శనగపిండి తయారు చేసుకునే విధానం చాలా సులభంగా ఉంటుంది. దీనికి 150 గ్రాముల శనగపప్పు, 60 గ్రాముల బియ్యం, 40 గ్రాముల ఎర్ర కందిపప్పు, 40 గ్రాముల పెసరపప్పు అవసరం. శనగపప్పుతోపాటు ఇతర పప్పులు, బియ్యం కలపడం వల్ల పిండి ఆకృతి, రుచిలో మార్పు వస్తుంది. ఈ పదార్థాలను సరైన పరిమాణాల్లో తీసుకుని ఒక ప్లేట్‌లో సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా బాణలిని వేడి చేసి శనగపప్పు, బియ్యం, కందిపప్పు, పెసరపప్పు అన్నింటినీ అందులో వేయాలి. తక్కువ మంటపై నాలుగు నుంచి ఐదు నిమిషాల పాటు పొడిగా వేయించాలి. పదార్థాలు సమానంగా వేగేందుకు మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. వేయించిన తర్వాత వాటిని ఒక ప్లేట్‌లోకి తీసుకుని పూర్తిగా చల్లారనివ్వాలి. అనంతరం మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిగా పట్టుకోవాలి. పిండిలో గరుకుదనం లేకుండా ఉండేందుకు జల్లెడ పట్టాలి.



ఇలా తయారైన తాజా శనగపిండిని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవచ్చు. దీనిని పకోడీలు, చిల్లా, రొట్టెలు, హల్వా వంటి వివిధ వంటకాల తయారీలో ఉపయోగించవచ్చు. ఇంట్లోనే పిండి తయారు చేసుకోవడం ద్వారా పదార్థాలను మనమే ఎంచుకుని, అవసరమైన పరిమాణంలో సిద్ధం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే పిండి నాణ్యత, నిల్వ సామర్థ్యం కోసం ఉపయోగించే పప్పులు, బియ్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వేయించిన పదార్థాలు పూర్తిగా చల్లారిన తర్వాతే పొడి పట్టి, పొడిగా ఉండే గాలి చొరబడని డబ్బాలో భద్రపరుచుకోవాలి. ఇలా చేయడం వల్ల సులభంగా ఇంట్లోనే శనగపిండిని తయారు చేసుకోవచ్చు.

## 90 గంటల పాటు నిరంతరాయంగా ఉపవాసం ఉండడం సాధ్యమేనా..

ముంబైకి చెందిన వ్యాపారవేత్త, సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారి అభిషేక్ అగర్వాల్ తన పుట్టినరోజును వినూత్నంగా జరుపుకున్నారు. దాదాపు 90 గంటల పాటు ఆహారం తీసుకోకుండా ఉపవాసం చేశారు. ఆకలి, మానసిక సంకల్ప శక్తి మధ్య పోరాటాన్ని పరీక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగం చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు. మొదటి రోజు ఉపవాసం సులభంగానే అనిపించిందని, రెండో రోజు నుంచి కష్టంగా మారిందని తెలిపారు. మూడో రోజు మనసు ప్రశాంతంగా అనిపించిందని, నాలుగో రోజు తన పుట్టినరోజున గత కొన్ని నెలల్లో ఎన్నడూ లేనంత స్పష్టంగా ఆలోచించగలిగానని పేర్కొన్నారు. ఉపవాసం ముగిసిన తర్వాత మరింత బలంగా, శక్తివంతంగా ఉన్నట్లు అనిపించిందని, తన మానసిక పరిమితులను తానే అధిగమించిన అనుభూతి కలిగిందని చెప్పారు. అయితే ఆయన అనుభవం ఆధారంగా ఇంతసేపు ఉపవాసం ఉండడం అందరికీ సురక్షితమని లేదా ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిర్ధారించలేమని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం తీసుకోవడం ఆపినప్పుడు శరీరం మొదట రక్తంలో అందుబాటులో ఉన్న గ్లూకోజ్‌ను, కాలేయం, కండరాల్లో నిల్వ ఉన్న గ్లైకోజన్‌ను శక్తి కోసం ఉపయోగిస్తుంది. గంటలు గడిచేకొద్దీ ఈ నిల్వలు తగ్గిపోవడంతో శరీరం ప్రత్యామ్నాయ శక్తి వనరులపై ఆధారపడుతుంది. అప్పుడు నిల్వ ఉన్న కొవ్వును విచ్ఛిన్నం చేసి శక్తిగా వినియోగించడం పెరుగుతుంది. కాలేయం కొవ్వు నుంచి కీటోన్లు అనే పదార్థాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియను కీటోసిస్ అంటారు. ఉపవాసం కొనసాగుతున్న కొద్దీ మెదడు సహా శరీరంలోని కొన్ని అవయవాలు కూడా కీటోన్లను ఎక్కువగా వినియోగించడం ప్రారంభిస్తాయి. కొందరికి ఈ దశలో ఆలోచనలు స్పష్టంగా ఉన్నట్లు అనిపిస్తాయి. అయితే ప్రతి ఒక్కరిలో శరీర స్పందన ఒకేలా ఉండదు. మానసికంగా చురుకుగా ఉన్నట్లు అనిపించడం మాత్రమే దీర్ఘకాల ఉపవాసం ఆరోగ్యానికి మేలు చేస్తుందనడానికి ఆధారం కాదు. ఆహారం తీసుకోకపోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు తగ్గుతాయి. నిల్వ ఉన్న శక్తిని వినియోగించేందుకు శరీరంలో ఇతర హార్మోన్లు పనిచేస్తాయి. అయితే దీర్ఘకాలం ఆహారం అందకపోతే శరీరం కొవ్వుతోపాటు కొంత ప్రోటీన్‌ను కూడా విచ్ఛిన్నం చేసి గ్లూకోజ్ తయారీకి అవసరమైన పదార్థాలను పొందుతుంది. దీనివల్ల కండరాల వంటి శరీరంలోని సన్నని కణజాలంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఉపవాసం సమయంలో కొందరికి ఆకలి తగ్గినట్లు అనిపించినా, మరికొందరిలో అలసట, తలనొప్పి, చిరాకు, వికారం, మలబద్ధకం, ఏకాగ్రత లోపించడం, నిద్ర సమస్యలు కనిపిస్తాయి. నీరు తాగుతున్నప్పటికీ మూత్రం, చెమట, శ్వాస ద్వారా శరీరం ద్రవాలను కోల్పోతుంది.



## కౌమారదశలో ఉన్న వారికి బరువు తగ్గించే శస్త్ర చికిత్సలు అవసరమా..

పిల్లలు, కౌమారదశలో ఉన్నవారిలో ఊబకాయం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తొలిసారిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేసింది. అధిక బరువుతో బాధపడుతున్న పిల్లలకు మందులు, శస్త్రచికిత్సల కంటే క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, జీవనశైలిలో మార్పులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. తొమ్మిదేళ్లలోపు పిల్లలకు ఊబకాయం తగ్గించేందుకు మందులు, బరువు తగ్గించే శస్త్రచికిత్సలు లేదా ప్రత్యేక పరికరాలను ఉపయోగించడాన్ని సిఫార్సు చేయడం లేదని స్పష్టం చేసింది. 10 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సున్నవారికి మాత్రం నిపుణుల పర్యవేక్షణలో సమగ్ర జీవనశైలి మార్పుల కార్యక్రమం ఆశించిన ఫలితాలను ఇవ్వనప్పుడు మాత్రమే ఆమోదిత మందులను పరిగణనలోకి తీసుకోవచ్చని తెలిపింది. తీవ్రమైన ఊబకాయం ఉన్న కౌమారదశ పిల్లలకు నిర్దిష్ట వైద్య ప్రమాణాలు, కఠినమైన నిబంధనలకు అనుగుణంగా మాత్రమే శస్త్రచికిత్సను పరిశీలించాలని పేర్కొంది.



ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, 2024లో ప్రపంచ వ్యాప్తంగా ఐదు నుంచి తొమ్మిదేళ్ల వయస్సున్న సుమారు ఏడు కోట్ల మంది పిల్లలు, 10 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సున్న పది కోట్ల మంది కౌమారదశ యువత ఊబకాయంతో బాధపడుతున్నారని తేలింది. ఐదు నుంచి 19 ఏళ్ల వయస్సున్నవారిలో ఊబకాయం ప్రాబల్యం 1990లో రెండు శాతంగా ఉండగా, 2024 నాటికి ఎనిమిది శాతానికి పెరిగింది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ సమస్య పెరుగుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా తక్కువ, మధ్యస్థ ఆదాయం కలిగిన దేశాల్లో ఊబకాయం పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. కొన్ని అధిక ఆదాయ దేశాల్లో మాత్రం ఈ పెరుగుదల నిలకడకు చేరుతున్న సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ, ఊబకాయం తగ్గుముఖం పట్టే స్థాయికి ఇంకా చేరలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పిల్లలు, కౌమారదశలో ఉన్నవారిలో ఊబకాయాన్ని నియంత్రించాలంటే ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని శారీరక శ్రమ, దీర్ఘకాలం కొనసాగించగల జీవనశైలి మార్పులకు అవసరమైన సహకారం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. ఊబకాయం చికిత్సలో మానసిక ఆరోగ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది.

## పండుగల వేళ జీర్ణ సమస్యలా?

పండుగల సమయంలో పిండివంటలు, నూనెలో వేయించిన చిరుతిళ్లు, స్వీట్లు, మసాలా వంటకాలు ఎక్కువగా తినడం వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సమయంలో పేగుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు ఉండే ప్రోబయోటిక్ ఆహారాలను తీసుకోవడం ఉపయోగపడుతుంది. ఆహారంలోని చక్కెరలు, పిండి పదార్థాలను బ్యాక్టీరియా, ఈస్ట్ వంటి సూక్ష్మజీవులు విచ్ఛిన్నం చేసే సహజ ప్రక్రియను కిణ్వ ప్రక్రియ అంటారు. అయితే కిణ్వ ప్రక్రియకు గురైన ప్రతి ఆహారం ప్రోబయోటిక్ కాదు. ఇడ్లీ, దోశ, ఢోక్లా వంటి పదార్థాలు కిణ్వ ప్రక్రియ ద్వారా తయారైనా, వాటిని ఉడికించడం వల్ల ప్రయోజనకరమైన జీవ బ్యాక్టీరియాలో కొంత భాగం నశిస్తుంది. పేగుల్లో బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడటానికి జీవ సూక్ష్మజీవులు ఉండే ఆహారాలు తోడ్పడతాయి.

ఇంట్లోనే తయారు చేసుకోగలిగే 4 ప్రోబయోటిక్ ఆహారాలు

పులియబెట్టిన అన్నం గంజి: ఉడికించిన అన్నాన్ని శుభ్రమైన తాగునీటిలో వేసి మూతపెట్టి, వాతావరణ పరిస్థితులను బట్టి 8–12 గంటలు ఉంచాలి. మరుసటి రోజు తాజాగానే తీసుకోవచ్చు. కావాలనుకుంటే కొద్దిగా ఉప్పు కలుపుకోవచ్చు. అయితే పరిశుభ్రత పాటించడం, ఆహారం సురక్షితంగా పులిసిందని నిర్ధారించుకోవడం ముఖ్యం.

రాగి గంజి: రాగి పిండిని నీటితో కలిపి మెత్తని గంజిలా ఉడికించాలి. పూర్తిగా చల్లారిన తర్వాత జీవ సూక్ష్మజీవులు ఉండే పెరుగును ఒక చెంచా కలపాలి. శుభ్రమైన పాత్రలో మూతపెట్టి, వెచ్చని ప్రదేశంలో 6–8



గంటలు ఉంచాలి. కిణ్వ ప్రక్రియ పూర్తయ్యాక ఫ్రిజ్‌లో పెట్టాలి.

ఇంట్లో తయారుచేసే గ్రీక్ యోగర్ట్: 500 మిల్లీలీటర్ల పాలను వేడి చేసి, గోరువెచ్చగా అయ్యాక జీవ సూక్ష్మజీవులు ఉండే పెరుగును 1–2 చెంచాలు కలపాలి. మూతపెట్టి 6–10 గంటలు వెచ్చని ప్రదేశంలో ఉంచాలి. పెరుగు గడ్డకట్టిన తర్వాత ఫ్రిజ్‌లో పెట్టాలి. అనంతరం శుభ్రమైన పలుచని వస్త్రంలో 2–4 గంటలు వడకడితే చిక్కగా ఉండే గ్రీక్ యోగర్ట్ సిద్ధమవుతుంది.

## ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి..



వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడం సహజం. అయితే గుండె ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని మార్పులను నిర్లక్ష్యం చేయకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గుండె కొట్టుకునే లయలో అసమానత ఏర్పడే కర్ణిక దడ (ఏట్రియల్ ఫిబ్రిలేషన్ – ఏఎఫ్ఐబీ) సమస్య వయసు పెరిగే కొద్దీ ఎక్కువగా కనిపిస్తోంది. భారత్‌లో దాదాపు 79 లక్షల మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్లు అంచనా. అయితే వయసు పెరిగిన ప్రతి ఒక్కరికీ ఈ సమస్య వస్తుందని భావించకూడదు. దీని లక్షణాలు, కారణాలు, ప్రమాద కారకాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా గుండె క్రమబద్ధమైన లయలో కొట్టుకుంటుంది. అయితే కర్ణిక దడ సమస్యలో గుండెలోని పై గదులైన కర్ణికల్లో విద్యుత్ సంకేతాలు అస్తవ్యస్తంగా ఏర్పడతాయి. సాధారణంగా విశ్రాంతి సమయంలో గుండె నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటుంది. కానీ ఈ సమస్య ఉన్నప్పుడు కర్ణికల్లో నిమిషానికి 450 నుంచి 600 వరకు విద్యుత్ ప్రేరణలు ఏర్పడతాయి. వీటిలో అన్నీ గుండె దిగువ గదులకు చేరవు. దీంతో గుండె కొట్టుకునే వేగం, లయలో మార్పులు కనిపిస్తాయి. వయసు పెరిగే కొద్దీ గుండె కండరాలు గట్టిపడడం, కర్ణికలు సాగి పెద్దవవడం, వాటిలో మచ్చ కణజాలం పేరుకుపోవడం వంటి మార్పులు సంభవిస్తాయి. ఇవి గుండె విద్యుత్ సంకేతాల క్రమాన్ని దెబ్బతీసి అసాధారణ లయకు కారణమవుతాయి. 60 ఏళ్ల వయసులో సుమారు 3 నుంచి 4 శాతం మందికి ఈ సమస్య వచ్చే అవకాశం ఉండగా, 80 ఏళ్ల వయసులో ఈ సంఖ్య సుమారు 8 శాతానికి చేరవచ్చని అంచనా.

ఈ సమస్య ఉన్నవారిలో గుండె వేగంగా కొట్టుకోవడం, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడుస్తున్నప్పుడు తూలుతున్నట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే కొందరిలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు ఉండవు. వృద్ధుల్లో అలసట, ఆయాసాన్ని వయసు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంటుంది. ఇది ప్రమాదకరం. సాధారణ గుండె లయతో పోలిస్తే కర్ణిక దడ ఉన్నవారికి పక్షవాతం వచ్చే ప్రమాదం మూడు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరిలో పక్షవాతం లేదా గుండె వైఫల్యం వచ్చిన తర్వాతే ఈ సమస్య బయటపడే అవకాశం ఉంటుంది. మధుమేహం, దీర్ఘకాలిక అధిక రక్తపోటు, గుండె ధమనుల వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, నిద్రలో శ్వాసకు అంతరాయం కలిగించే స్లీప్ అప్నియా వంటి పరిస్థితులు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. అధికంగా మద్యం సేవించడం, పొగతాగడం, పొగాకు వినియోగం కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారణాలు కూడా ఉంటాయి.

గుండె కొట్టుకునే లయలో అసాధారణమైన లేదా నిరంతర మార్పులు కనిపిస్తే వాటిని వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పులుగా భావించకుండా వైద్యులను సంప్రదించాలి. ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ) పరీక్ష ద్వారా ఈ సమస్యను గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి కొన్ని రోజులపాటు గుండె లయను పర్యవేక్షించే హోల్టర్ మానిటర్ లేదా లూప్ రికార్డర్ వంటి పరికరాలను ఉపయోగించవచ్చు. ఎంపిక చేసిన రోగుల్లో శరీరంలో అమర్చే లూప్ రికార్డర్ ద్వారా మూడు నుంచి ఐదు సంవత్సరాలపాటు గుండె లయను పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. వయసుతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా సాధన, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. అసాధారణ లక్షణాలను తొలిదశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తగిన చికిత్స, నిర్వహణకు మార్గం సుగమమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లాభం రూ.858 కోట్లు

2026–27 సెప్టెంబరు త్రైమాసికంలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రూ.858 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంత క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాల లాభం రూ.561 కోట్లతో పోలిస్తే ఇది 53 శాతం అధికం. మొత్తం ఆదాయం రూ.5,224 కోట్ల నుంచి రూ.6,382 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం రూ.4,511 కోట్ల నుంచి రూ.5,612 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం రూ.2,144 కోట్ల నుంచి 35 శాతం పెరిగి రూ.2,820 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 5.5 శాతం నుంచి 5.8 శాతానికి పెరిగింది. ఆస్తుల నాణ్యతకొస్తే స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.41 శాతం నుంచి 1.99 శాతానికి మెరుగైంది. నికర ఎన్‌పీఏలు కూడా 0.88 శాతం నుంచి 0.81 శాతానికి మెరుగయ్యాయి. కనీస మూలధన నిష్పత్తి 18.78 శాతం నుంచి 18.54 శాతానికి తగ్గింది.




# జర్మనీ సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్



భారత్‌ను కీలక వినియోగదారుల విపణిగానే కాకుండా తయారీ, పరిశోధన–అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ఆవిష్కరణలకు ఒక వ్యూహాత్మక కేంద్రంగా జర్మనీ కంపెనీలు పరిగణిస్తున్నాయని భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. జర్మనీలో రెండు రోజుల పర్యటన ముగించుకున్న అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. సీమెన్స్ హెల్త్‌కేర్, బెర్టెల్స్‌మాన్ ఇన్వెస్ట్‌మెంట్, ఫోక్స్‌వ్యాగన్, స్కోడా వంటి కంపెనీల ప్రతినిధులతో పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో సుమారు 2000 జర్మనీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను పెంచే మార్గాలపై చర్చించేందుకు మంత్రి ఇక్కడికి వచ్చారు. రెండు దేశాల మధ్య సంబంధాలు కేవలం వస్తు, సేవల వాణిజ్యానికే కాకుండా.. నైపుణ్యం, ఆవిష్కరణలు, అభివృద్ధి, తయారీలో పరస్పర సహకారానికి మార్గం చూపుతాయని అన్నారు. మరిన్ని పెట్టుబడులు, పారిశ్రామిక సహకారం, పరిశోధన, అభివృద్ధి దిశగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మార్చడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమన్నారు.
'ప్రపంచ మార్కెట్లలో ఖర్చులను తగ్గించుకుని, మరింత పోటీతత్వాన్ని సాధించడం అనేది నేడు జర్మన్ పరిశ్రమ ముందున్న అతిపెద్ద సవాలు.. అందువల్ల వాళ్లు భారత్‌లో తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. భారత్‌లో ఇప్పటికే పెద్ద యెత్తున ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీలు)లో లక్షలాది మంది ప్రతిభావంతులైన యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని దాదాపు ప్రతి కంపెనీ చెబుతోంద'ని ఆయన వివరించారు. జర్మనీ కంపెనీలు గణనీయమైన విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నాయని, దాదాపు 2–5 ఏళ్లలో తమ కార్యకలాపాలను రెట్టింపు లేదా మూడింతలు చేయాలని చాలా కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త వ్యాపారాలు, కొత్త ఆర్డర్లు, అధిక పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలపై భారత్–ఐరోపా కూటమి మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద విజయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. భారత్–ఐరోపా కూటమి వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది చివరి నాటికి సంతకాలు జరగనున్నాయి. వచ్చే ఏడాది ఇది అమల్లోకి రావచ్చు.

# ₹48,056 కోట్ల ఎఫ్‌పీఐల విక్రయాలు నిధులు వెనక్కి




దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరగడం, కార్పొరేట్ కంపెనీల రెండో త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోడం, ద్రవ్యోల్బణ భయాలు.. ఇవన్నీ ఎఫ్‌పీఐలను ప్రభావితం చేశాయి.
ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్‌ల నుంచి ఉపసంహరించుకున్నారు. అక్టోబర్ 23 నాటికి రూ.48,056 కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నారు.
ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రూ.3.08 లక్షల కోట్ల నిధులను దేశీయ ఈక్విటీల నుంచి విదేశీ మదుపర్లు మళ్లించారు. గతేడాది మొత్తంగా జరిపిన ఎఫ్‌పీఐల విక్రయాలు రూ.1.66 లక్షల కోట్లతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ.
అయితే, అక్టోబర్ 23తో ముగిసిన వారంలో రెండు రోజులు ఎఫ్‌పీఐలు నికర కొనుగోలుదారులుగా మారడం కాస్త ఊరటనిచ్చే అంశంగా మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు దేశీయ మదుపర్ల కొనుగోళ్లు, సిప్‌లలో పెట్టుబడులు మార్కెట్‌కు కలిసొచ్చే అంశమని తెలిపారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఓపెన్ మార్కెట్ కమిటీ నిర్ణయాలు, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, అమెరికా జీడీపీ (GDP)డేటా, చమురు ధరలు ఇవన్నీ ముమ్ముందు విదేశీ మదుపర్లను ప్రభావితం చేసే అంశాలుగా పేర్కొన్నారు.

# 21.5% తగ్గిన బీపీసీఎల్ లాభం




ప్రభుత్వ రంగ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సెప్టెంబరు త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.4,863 కోట్ల నికర లాభం పొందింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాల లాభం రూ.6191 కోట్లతో పోలిస్తే 21.5 శాతం తగ్గినట్లయింది. ఆదాయం మాత్రం 29.8 శాతం పెరిగి రూ.1.58 లక్షల కోట్లకు చేరింది. ఎబిటా లాభం 13.4 శాతం తగ్గి రూ.9,647 కోట్లకు పరిమితమైంది. ప్రతి బ్యారెల్ ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చడం ద్వారా 32.53 డాలర్లను సంస్థ ఆర్జించింది. 2025–26 ఇదే త్రైమాసికంలో స్థూల రిఫైనింగ్ మార్జిన్ 10.78 డాలర్లుగా నమోదైంది. 5 నెలలు రిటెయిల్ ధరలను స్థిరంగా ఉంచడంతో ఆర్జించిన లాభాలు తుడిచిపెట్టుకుపోయాయి. మార్కెటింగ్ ఇన్వెంటరీ నష్టం రూ.330 కోట్లు, ఫారెక్స్ ఒడుదొడుకుల నష్టం రూ.397 కోట్లుగా నమోదైంది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నంలో ఏడాదికి 10 మి.టన్నుల సామర్థ్యం కలిగిన కొత్త రిఫైనరీ, పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి ప్రభుత్వం, చట్టబద్ధమైన సంస్థలు, నియంత్రణ సంస్థల నుంచి అవసరమైన అనుమతులు పొందాల్సి ఉంది.

# చైనా ఆంక్షలు.. మన కంపెనీలకు తిప్పలు



భారత వాహన, వాహన విడిభాగాల కంపెనీలు తమ చైనా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలనుకుంటున్నాయి. అయితే వాణిజ్యపరంగా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చైనా తన ఎగుమతులపై విధిస్తున్న ఆంక్షల వల్ల అంతర్జాతీయ ఆటోమోటివ్ సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో మన కంపెనీలు కొత్త వ్యూహాన్ని ఎంచుకున్నాయి.
ఇప్పటిదాకా చైనా నుంచి సరఫరా అవుతున్న వాహన విడిభాగాలకు ఉన్నట్లుండి ఆంక్షల మూలంగా దిగుమతులు క్లిష్టతరమయ్యాయి. ఇందుకోసం పలు ఆలోచనలు చేస్తున్నాయి. ముఖ్యంగా చైనాలో ఒక కేంద్రం ఏర్పాటు చేయడం, ప్రొక్యూర్‌మెంట్ కార్యకలాపాల ద్వారా చైనా సరఫరాదార్లతో సన్నిహితంగా మెలగడం వంటివి చేయడంపై దృష్టి పెట్టాయి. ఇందులో ఏథర్ ఎనర్జీ, సియట్, ల్యుమాక్స్ ఆటో టెక్నాలజీస్ వంటివి ఉన్నాయి. అరుదైన భూ అయస్కాంత సరఫరాలపై గతేడాది ఏప్రిల్‌లో చైనా ఎగుమతి లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావడం ఇందుకు నేపథ్యం.
ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సరఫరా వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి, కీలక ప్రొక్యూర్‌మెంట్ నిమిత్తం ఏథర్ ఎనర్జీ హాంకాంగ్‌లో ఒక పూర్తి స్థాయి అనుబంధ కంపెనీని ఏర్పాటు చేసింది. అలాగే భారీ భూ అయస్కాంత లోహాలతో పనిలేకుండా ఉండే ఒక మోటార్‌ను ఏథర్ అభివృద్ధి చేసింది. తద్వారా దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకుంటోంది. ఇక టైర్ల తయారీ కంపెనీ సియట్.. చైనాలో తన ఉనికిని పెంచుకుంటోంది. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో సోర్సింగ్ సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి, ప్రత్యామ్నాయ సరఫరాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తోంది. ఇక ల్యుమాక్స్ ఆటో టెక్నాలజీస్ చైనాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది. సోర్సింగ్, టూలింగ్ సామర్థ్యాలను పెంచుకోవడానికి, సాంకేతిక భాగస్వామ్యాలు పెంచుకోవడానికి, కొత్త వ్యాపారావకాశాలను ఒడిసిపట్టుకోవడానికి దీనిని ఉపయోగించుకోనుంది. భారత వాహన విడిభాగాల సరఫరాలో చైనా అంతకంతకూ బలాన్ని పుంజుకుంటోంది. 2025–26లో భారత వాహన విడిభాగాల దిగుమతుల్లో ఈ దేశం వాటా 36 శాతానికి చేరింది. అంతక్రితం ఏడాది 32 శాతంగానే ఉంది. కీలక విద్యుత్ వాహన విడిభాగాల సరఫరాల్లో అడ్డంకులు, అల్యూమినియం, రాగి ధరలు పెరగడంతో సరఫరాదార్లను అందుబాటు ధరలో దక్కించుకోవడంపై తయారీదారులపై ఒత్తిడి ఉంటోంది. దీంతో చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.
భారత సరఫరాదార్లు ఇప్పటికే పలు దేశాల నుంచి దిగుమతికి యత్నాలు మొదలుపెట్టాయి కూడా. ఉదాహరణకు సుప్రజిత్ ఇంజినీరింగ్ తన ప్లాంట్లను భారత్, చైనా, మెక్సికో, హంగేరీ, మొరాకోలకు విస్తరించింది. ఇదే బాటలో హైవే రూప్ ప్రెసిషన్ టెక్నాలజీస్, ఎస్‌పీఆర్ ఆటో టెక్నాలజీస్, టెన్నెకో వంటివి తమ అంతర్జాతీయ తయారీ, ఇంజినీరింగ్‌ను విస్తరించుకుంటున్నాయి. ఒకే దేశం నుంచి బదులు పలు దేశాల నుంచి సరఫరాకు వీలు కల్పించుకుంటున్నాయి. చైనాలో ఉనికిని విస్తరించుకోవడం వల్ల కంపెనీలు మెరుగైన ఒప్పందాలు చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నా, దేశీయంగా కూడా విడిభాగాల ఉత్పత్తిలో పెట్టుబడులు పెరగాల్సిన అవసరాన్ని తాజా పరిణామాలు గుర్తు చేస్తున్నాయి.







## రాముకు స్వర్ణం

జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ కుర్రాడు రాము అదరగొట్టాడు. 400 మీటర్ల పరుగులో అతడు 46.80 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం చేజిక్కించుకున్నాడు. ఇదే టోర్నీలో ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అథ్లెట్ ప్రదీప్ వర్మ ఆకట్టుకున్నాడు. తెలంగాణకే చెందిన ఈ కుర్రాడు ట్రయథ్లాన్‌లో 2784 పాయింట్లతో కాంస్యం దక్కించుకున్నాడు. ప్రదీప్ 60 మీటర్ల పరుగులో 713, లాంగ్‌జంప్‌లో 921, బ్యాక్‌త్రోలో 1150 పాయింట్లు సాధించాడు. 60 మీటర్లలో ఆర్యన్‌బాబు (తెలంగాణ) 7.07 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కాంస్యం అందుకున్నాడు. రాఘవేంద్ర వర్మన్ (7.09సె, తెలంగాణ) త్రుటిలో పతకం కోల్పోయాడు.

# ఆట మధ్యలో తెలుగు మాట



భారత జట్టు ఆడే క్రికెట్ మ్యాచ్ సందర్భంగా మైదానంలో తెలుగు మాటలు వినిపిస్తే వినడానికి ఆసక్తిగానే ఉంటుంది కదా! శనివారం అదే జరిగింది. కివీస్‌తో రెండో టీ20లో కీలక భాగస్వామ్యంతో జట్టును గెలిపించిన తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి తెలుగులో సంభాషించుకోవడం కెమెరాల్లో రికార్డయింది. పరుగు తీసే క్రమంలో చిన్న సమన్వయ లోపం తలెత్తడంతో ఇద్దరూ కొంచెం గట్టిగా తెలుగులో మాట్లాడుకున్నారు. ''నువ్వు కాల్ ఇవ్వలేదు'' అని తిలక్ అంటే.. ''నువ్వు వచ్చేసేయ్ నేను వచ్చేస్తా ఆరాంసే'' అని నితీశ్ బదులిచ్చాడు. తర్వాత తిలక్.. ''రేయ్ రెండు అని చెప్పురా పోనీ నేను ముందొచ్చి వెయిట్ చేస్తా నీకోసం'' అని గట్టిగా అన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతమవుతోంది. విశేషమేంటంటే.. ఇద్దరు తెలుగు కుర్రాళ్లు మ్యాచ్ గెలిపించిన నేపథ్యంలో ఈ మ్యాచ్ గురించి టీవీ విశ్లేషణ చేస్తూ మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేశ్ కార్తీక్, వ్యాఖ్యాత హర్ష భోగ్లే, నటి సయామీ ఖేర్ కూడా తెలుగులో మాట్లాడారు. కార్తీక్ తమిళనాడు వాసి అయినప్పటికీ అతను తెలుగు కుటుంబానికి చెందిన వాడే. హర్ష హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగాడు. సయామీ తెలుగులో రేయ్, వైల్డ్‌డాగ్, హైవే చిత్రాల్లో నటించింది.

తెలుగు భాష మాధుర్యాన్ని చాటిచెప్పారు: మంత్రి లోకేశ్

న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టును విజయతీరాలకు చేర్చిన తెలుగు క్రికెటర్లు తిలక్‌వర్మ, నితీశ్‌కుమార్‌రెడ్డికి ఏపీ మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. చక్కనైన తెలుగులో మాట్లాడుకుంటూ సమన్వయంతో మ్యాచ్‌ను ముగించారన్నారు. తెలుగోడి సత్తా, తెలుగు భాష మాధుర్యాన్ని న్యూజిలాండ్ వేదికగా ప్రపంచానికి చాటిచెప్పారని లోకేశ్ కొనియాడారు.

# వాళ్లకు మనసులో మాటిచ్చా.. గెలిపించా: తిలక్‌వర్మ



న్యూజిలాండ్‌తో రెండో టీ20లో టీమ్ ఇండియా కష్టాల్లో పడిన సమయంలో జట్టు ఎలాగైన గెలిపించాలన్న లక్ష్యంతో తిలక్ వర్మ బరిలోకి దిగాడు. ఈ విషయాన్ని నితీశ్ రెడ్డితో కలిసి బీసీసీఐ టీవీతో మాట్లాడుతు ఆయనే వెల్లడించారు. పిచ్ సహకరించక పోవడంతో తొలి టీ20 వలే భారీ సిక్సర్లు సాధ్యం కాకపోవచ్చని తనకు వెంటనే అర్థమైపోయిందన్నాడు.
''వికెట్ సవాళ్లు విసురుతోందని అర్థమైపోయింది. ముఖ్యంగా మైదానం కూడా పెద్దది. మరోవైపు స్లోపిచ్. కానీ, బౌన్సర్లు మాత్రం వేగంగా మీదకు వస్తు న్నాయి. దీంతో అనుకున్నప్పుడల్లా సిక్సర్లు కొట్టడం సాధ్యం కాదని తెలిపోయింది. నిజాయతీగా చెబుతున్నాను.. తొలి మ్యాచ్‌లో చాలా సులభంగా సిక్సర్లు బాదాము. కానీ, ఈ పిచ్‌పై మా ఫిట్‌నెస్ స్థాయి ఏమిటో చూపించాలని నిర్ణయించుకొన్నాం. సింగల్స్, డబుల్స్‌తో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాలని భావించాము. నమన్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో భారీ షాట్లకు యత్నించాలని భావించాను. కానీ, మనసులో మాత్రం మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళతానని గౌతమ్ సర్, కొటక్ సర్‌కు మాటిచ్చాను'' అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. వాస్తవానికి 11వ ఓవర్ చివరికి నమన్, తిలక్ చెరో పరుగుతో క్రీజులో ఉన్నారు. కానీ, మూడు ఓవర్ల తర్వాత నమన్ 30 పరుగులు, తిలక్ ఆరు పరుగులకు చేరుకొన్నారు. ఆ తర్వాత తిలక్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌కు విజయం అందించాడు.

# ఆ స్థానంలో వైభవ్ ఇబ్బంది పడ్డాడు: అశ్విన్



నంబర్ 3 స్థానంలో వైభవ్ సూర్యవంశీ ఇబ్బంది పడ్డాడని.. అతడి బ్యాటింగ్ ఆర్డర్ మార్చాలని మాజీ ఆల్‌రౌండర్ అశ్విన్ జట్టు మేనేజ్‌మెంట్‌కు సూచన చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా యువ సంచలనం వైభవ్ స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరడంపై స్పందించాడు.
''వైభవ్‌ను అలవాటులేని స్థానంలో పంపడంతో అతడు ఇబ్బంది పడ్డాడు. ఇక్కడ వేరే ఆప్షన్ లేకపోవడంతో అతడు విఫలమయ్యాడనే చెప్పాలి. నీటి నుంచి బయటపడిన చేపలా అతడి పరిస్థితి మారింది. భారీ షాట్లకు ప్రయత్నించి వికెట్ సమర్పించుకున్నాడు. టైమింగ్ విషయంలో ఇబ్బంది పడుతున్న వేళ.. అతడికి సీనియర్ అండ ఉండటం చాలా కీలకం. టెన్షన్ లేకుండా.. నిలబడటంపై దృష్టిపెట్టాలని ఆసమయంలో అతడికి చెప్పాల్సింది. ఆరో ఓవర్‌లో బ్యాటింగ్‌కు దిగడం అతడికి సరిపడే విషయం కాదు. అభిషేక్, సంజు, వైభవ్ జట్టులో ఉంటే.. సంజు మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు రావాలి. వైభవ్‌ను వన్‌డౌన్‌లో ఆడేందుకు జట్టులోకి తెచ్చారని నేను అనుకోను'' అని అశ్విన్ విశ్లేషించాడు. ఇక భారత్ లోయర్ మిడిల్ ఆర్డర్ చాలా బలంగా ఉందన్నాడు. తిలక్ వర్మకు అద్భుతమైన టెంపర్‌మెంట్ ఉందన్నాడు.
ఇషాన్ గాయపడడంతో ఈ మ్యాచ్‌లో అవకాశం అందుకున్న వైభవ్ (4) నిరాశపరిచాడు. తన శైలికి భిన్నంగా ఓపికగా ఆడుతూ 8 బంతులు ఎదుర్కొన్న అతడు.. స్మిత్ బౌలింగ్‌లో మిచెల్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

# ముంబయి కోచ్‌గా పొలార్డ్

ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ (ఎమ్ఐ)కు కొత్త కోచ్ వచ్చేశాడు. ప్రధాన కోచ్‌గా కీరన్ పొలార్డ్‌ను నియమిస్తున్నట్లు శనివారం ముంబయి యాజమాన్యం ప్రకటించింది. మహేల జయవర్దనె నిష్క్రమణతో కోచ్ పదవికి ఖాళీ ఏర్పడిన సంగతి తెలిసిందే. ముంబయితో పొలార్డ్‌ది 18 ఏళ్ల సుదీర్ఘ బంధం. 2009 నుంచి 2022 వరకు జట్టులో ఆటగాడిగా కొనసాగిన అతడు.. కొన్ని సీజన్ల నుంచి బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. ఎమ్ఐ అయిదు టైటిళ్లు నెగ్గడంలో ఆల్‌రౌండర్‌గా పొలార్డ్ కీలక పాత్ర పోషించాడు. ''నా జీవితంలో, కెరీర్లో ముంబయి ఇండియన్స్‌కు ప్రత్యేక చోటు ఉంది. ఆ జట్టులోని ఆటగాళ్లతో ఎన్నో మధురానుభూతులు పంచుకున్నా. ప్లేయర్‌గా, బ్యాటింగ్ కోచ్‌గా జట్టుతో నా ప్రయాణం మరువలేనిది. ప్రధాన కోచ్‌గా ముంబయిని నడిపించడం గొప్ప బాధ్యతగా భావిస్తా. ఈ సీజన్‌లో మేం ఆశించిన ప్రదర్శన చేయలేకపోయాం. ఈ నేపథ్యంలో జట్టుకు ఏది అవసరమో గుర్తించడం నా మొదటి పని. జట్టులో భారీ మార్పులుంటాయని నేను అనుకోవడం లేదు'' అని 39 ఏళ్ల పొలార్డ్ పేర్కొన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో ముంబయి తొమ్మిదో స్థానంలో నిలిచింది. 2020 తర్వాత ఆ జట్టు మరో టైటిల్ నెగ్గలేదు. మరి కీరన్ కోచింగ్‌లో వచ్చే ఏడాది కప్పు కొడుతుందేమో చూడాలి. ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య జట్టును వీడతాడని కొంత కాలంగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.



# ఆర్ఆర్ఆర్ కంటే వారణాసి పెద్ద సినిమా





**ఉదయం సినిమా:** ఆర్ఆర్ఆర్' కన్నా 'వారణాసి' సినిమా చాలా పెద్దది అంటున్నారు రాజమౌళి. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమార ప్రధాన పాత్రలు పోషించారు. ఎస్ఎస్ కార్తికేయ, కేఎల్ నారాయణ నిర్మించిన ఈ టైమ్ ట్రావెల్ అండ్ మైథలాజికల్ యాక్షన్ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. కాగా, బ్రెజిల్‌లో జరుగుతున్న 50వ సావో పాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొన్న రాజమౌళి ఆ వేదిక పై 'వారణాసి' గురించి మాట్లాడుతూ– ''ఆర్ఆర్ఆర్' సినిమాను 315 రోజుల్లో చిత్రీకరించాం. 'ఆర్ఆర్ఆర్' కన్నా 'వారణాసి' ఐదారు రెట్లు పెద్ద సినిమా. అయితే 'వారణాసి'ని మేం 275 రోజుల్లోనే పూర్తి చేశాం. ఆ 40 రోజుల షూటింగ్ సమయాన్ని మేం ఆదా చేశాం. 'వారణాసి' షూటింగ్ ప్రారంభించడానికి ముందే చాలా పేపర్ వర్క్ చేశాం. ప్రిపరేషన్‌ను పక్కాగా ప్లాన్ చేశాం. 'వారణాసి' పెద్ద సినిమా అయినప్పటికీ పక్కా ప్లాన్‌తో షూటింగ్ సమయాన్ని ఆదా చేయగలిగాం. 'ఆర్ఆర్ఆర్' సినిమా షూటింగ్ అనుభవం ఇలా 'వారణాసి' చిత్రీకరణకు తక్కువ సమయం పట్టేలా చేసింది'' అని పేర్కొన్నారు.

## ఉదయం సినిమా MOVIE TIME!

# 'రామాయణం' నుంచి పాట రిలీజ్



**ఉదయం సినిమా:** నమిత్ మల్హోత్రా ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణం' నుంచి మరో అందమైన సంగీత కానుక 'రంగులు రంగులే' పాట విడుదలైంది. శ్రీరాముడు, సీతమ్మ ప్రేమకథను అద్భుతమైన విజువల్స్‌తో ఆవిష్కరిస్తూ, వారి ప్రయాణంలోని మధురమైన క్షణాలను ఈ పాటలో చూపించారు. తెలుగులో రాఘవ్ కౌశిక్, వైశాలి సామంత్ తమ గాత్రాన్ని అందించగా, ఏ.ఆర్. రెహమాన్ సంగీతం సమకూర్చారు. రాకేందు మౌళి తెలుగు సాహిత్యాన్ని అందించారు.నమిత్ మల్హోత్రా 'రామాయణం' ప్రపంచాన్ని మరో సంగీత అనుభూతితో పరిచయం చేస్తూ వచ్చిన 'రంగులు రంగులే' పాటలో శ్రీరాముడు, సీతమ్మ ప్రయాణంలోని అందమైన ఘట్టాలను చూపించారు. అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, వైభవోపేతమైన రాజప్రాసాదాలు, శ్రీరాముడు, సీతమ్మ వివాహ వేడుకలకు సంబంధించిన దృశ్యాలు ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి అనుబంధంలోని అందం, భావోద్వేగాలను ఈ విజువల్స్ చక్కగా ఆవిష్కరించాయి.శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతమ్మగా సాయిపల్లవి నటిస్తున్న ఈ పాట ప్రస్తుతం వరల్డ్ ఆఫ్ రామాయణ, టీ–సిరీస్ యూట్యూబ్ ఛానళ్లలో అందుబాటులో ఉంది. అన్ని మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలోనూ విడుదలైంది.

# 'అక్క' ట్రైలర్ విడుదల



**ఉదయం సినిమా:** అధికారం, వారసత్వం, ప్రతీకారం నేపథ్యంలో సాగే ఉత్కంఠభరితమైన గ్యాంగ్‌స్టర్ కథా సిరీస్ 'అక్క' ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. ఈ సిరీస్‌లో కీర్తి సురేష్, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. YRF ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ సిరీస్‌కు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. మహిళలే అధికారాన్ని శాసిస్తూ, తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి పోరాడే ఒక విభిన్నమైన ప్రపంచాన్ని ఈ సిరీస్ ఆవిష్కరించనుంది. ఈ సిరీస్ అక్టోబర్ 30న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. పెర్నూరు అనే రాజ్యం, అక్కడి శక్తివంతమైన వంశాల చుట్టూ ఈ కథ సాగుతుంది. తరతరాలుగా మహిళలే ముందుండి నడిపిస్తూ, తమ అధికారాన్ని, ఆధిపత్యాన్ని కాపాడుకుంటున్న ఈ రాజ్యంలో పైకి కనిపించే క్రమశిక్షణ, బలమైన వ్యవస్థ వెనుక అనేక ఉద్రిక్తతలు దాగి ఉన్నాయి. ఎప్పటి నుంచో కొనసాగుతున్న వారసత్వాన్ని ఒక బయటి వ్యక్తి సవాలు చేయడంతో, విధేయతలు పరీక్షకు గురవుతాయి, ప్రత్యర్థిత్వాలు మరింత తీవ్రమవుతాయి, గతంలోని గాయాలు మళ్లీ బయటపడతాయి. దీంతో ఆ రాజ్యాన్ని నిలబెట్టిన సమతుల్యత క్రమంగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. 'అక్క' కథలో భవాని (కీర్తి సురేష్), రుద్ర (రాధికా ఆప్టే) ప్రధాన పాత్రలు. విభిన్నమైన ఆశయాలు, నమ్మకాలు కలిగిన ఈ ఇద్దరు శక్తివంతమైన మహిళల మధ్య ఏర్పడే పోరాటమే కథకు కేంద్రబిందువు. వీరి మధ్య సంఘర్షణ అక్కడి వ్యవస్థను కుదిపేసే స్థాయికి చేరుకుంటుంది. అధికారం, విధేయత, కుటుంబం, ప్రతీకారం వంటి అంశాలను ఈ సిరీస్ లోతుగా ఆవిష్కరించనుంది. కీర్తి సురేష్, రాధికా ఆప్టేతో పాటు తన్వీ ఆజ్మీ, మహేష్ మంజ్రేకర్, అన్షుమన్ పుష్కర్, మోనికా పన్వార్ తదితరులు ఈ సిరీస్‌లో కీలక పాత్రలు పోషించారు.నెట్‌ఫ్లిక్స్ ఇండియా సిరీస్ హెడ్ తన్యా బామి మాట్లాడుతూ... "ప్రేక్షకులను ప్రత్యేకమైన ప్రపంచాల్లోకి తీసుకెళ్లే, వారి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పాత్రలను పరిచయం చేసే కథలను అందించడానికి నెట్‌ఫ్లిక్స్ ఎప్పుడూ ప్రయత్నిస్తుంటుంది. 'అక్క' ద్వారా ప్రేక్షకులు పెర్నూరు అనే కల్పిత ప్రపంచంలోకి అడుగుపెడతారు.

# 'నాన్న కుట్టి' నుంచి ఎమోషనల్ సాంగ్



**ఉదయం సినిమా:** కంటెంట్ బేస్డ్ చిత్రాలతో విజయ్ ఆంటోని ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారు. ఆయన ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ మరోసారి ఆడియెన్స్‌ని మెప్పించేందుకు రెడీ అయ్యారు. జయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ము. మారన్ దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. ఈ సినిమాకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, సాంగ్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను పెంచేశాయి. 'నాన్నలా లోకములో' అంటూ సాగే ఈ ఎమోషనల్ సాంగ్ అందరినీ కదిలించేలా ఉంది. విజయ్ ఆంటోని బాణీ.. భాష్య శ్రీ సాహిత్యం.. మౌష్మి నేహా గాత్రం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నాన్న గొప్పదనం చాటి చెప్పేలా సాగే ఈ పాట తెరపై కంటతడి పెట్టించేలా ఉండబోతోందని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మదన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు.యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. నవంబర్ 20న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# "శనార్తి" రెగ్యులర్ షూట్ ప్రారంభం



**ఉదయం సినిమా:** ఆదిత్య మూవీస్ సమర్పణ లో సంపత్ నంది టీమ్ వర్క్స్, శ్రీ ధనలక్ష్మి ప్రోడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో రాజ్ వెడ్స్ రాంబాయ్ ఫేమ్ అఖిల్ రాజ్, ఫోక్ క్వీన్ నాగదుర్గ హీరో, హీరోయిన్‌లుగా రాబోతున్న చిత్రం "శనార్తి" రెగ్యులర్ షూట్ కరీంనగర్ జిల్లా వెలిచాల లో పూజ కార్యక్రమం తో ఘనంగా మొదలయింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు సంపత్ నంది, ప్రొడ్యూసర్ శ్రీధర్ రెడ్డి, ఇతర నటీనటులు పాల్గొన్నారు. సుమారు నెల పాటు వెలిచాల, గట్టు భూత్కూర్ లో జరగనుంది. ఈ చిత్ర దర్శకులు గణేష్ రాజ్ ఉప్పునూటి గంగాధర మండలం, గట్టు బూత్కూర్ చెందిన వారు కావడం విశేషం. తెలంగాణ సంప్రదాయ, సాంస్కృతిక మూలాల్ని గుర్తు చేసే ఈ చిత్రం ఒక మరిచిపోలేని మైలురాయి గా నిలవనుంది.రచయితగా, కథకుడిగా, షోరన్నర్‌గా తనకున్న ప్రతిభతో పేరుగాంచిన దర్శకుడు సంపత్ నంది 'ఓదెల' ఫ్రాంచైజీతో సహా విజయవంతమైన కథలు, ఫ్రాంచైజీలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 'శనార్తి'తో ఆయన అనుబంధం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను పెంచుతోంది.తన విలక్షణమైన సంగీతంతో శంసలు పొందిన సురేష్ బొబ్బిలి ఈ చిత్రానికి సంగీతపరంగా మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. ఈ చిత్రానికి విశ్వనాథ్ రెడ్డి డీవోపీ, బేబీ సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.

# "ప్రతిరూపం" ప్రి-రిలీజ్ ఈవెంట్



**ఉదయం సినిమా:** శ్రీ వినాయక వెంకటేశ్వర ఫిలిమ్స్ పతాకంపై ఎస్. నరేష్ దర్శకత్వంలో శ్రీమతి బి. కళావతి కన్నడలో నిర్మించిన చిత్రం "ఇనియన్ ఆత్మ". కన్నడలో మంచి విజయం సాధించిన ఈ చిత్రాన్ని తెలుగులో "ప్రతిరూపం" పేరుతో అనువదించి విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రి–రిలీజ్ వేడుకకు ప్రముఖ నటీమణి కె.దివ్యవాణి చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, ప్రముఖ బిజినెస్ కో–ఆర్డినేటర్ నారాయణ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు చిత్రబృందం మొత్తం బెంగుళూరు నుంచి తరలివచ్చింది.చిత్ర నిర్మాత శ్రీమతి బి. కళావతి, చిత్ర దర్శకుడు నరేష్, ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించిన బి.సుస్మిత, "రేణుక–ఎల్లమ్మ" సీరియల్ ఫేమ్ అనన్య వి.ఎస్., నయన, మధుశ్రీ, మంత్రవాది ఆది, రవి కిరణ్, కిట్టు ఈ వేడుకలో పాల్గొని, తెలుగులోనూ ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.కన్నడ సినిమా రంగంతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ఆత్మీయంగా నెమరువేసుకుని, చిత్రబృందంతో కన్నడలో అనర్గళంగా మాట్లాడిన దివ్యవాణి... "ప్రతిరూపం" చిత్రం తెలుగులో పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథులు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ మాట్లాడుతూ... "తెలుగు ప్రేక్షకులకు భాషాభేదం ఉండదని, కంటెంట్ బాగుంటే బ్రహ్మరథం పడతారని పేర్కొన్నారు. అతిథులకు చిత్రబృందానికి నిర్మాత శ్రీమతి బి.కళావతి కృతజ్ఞత తెలిపారు. త్వరలో తెలుగులో స్ట్రెయిట్ సినిమా తీసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రకటించారు.

# కాస్టింగ్ కాల్ ప్రకటించిన "రామభద్రుడు" సినిమా టీమ్




**ఉదయం సినిమా:** "యంగ్ అండ్ డైనమిక్", "మా రాముడు అందరివాడు" వంటి పలు హిట్ చిత్రాల్లో హీరోగా నటించిన డైనమిక్ హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా "రామభద్రుడు". ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ గా షూటింగ్ ప్రారంభోత్సవం జరుపుకుంది. "రామభద్రుడు" టైటిల్తోనే ఈ సినిమా అందరిదృష్టినీ ఆకర్షిస్తోంది.శ్రీరామ్ హీరోగా నటిస్తున్న ఈ 14వ సినిమా నుంచి ప్రతిభ గల కొత్త నటీనటులకు ఆహ్వానం పలుకుతూ కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేశారు. 20 నుంచి 60 ఏళ్ల వయస్కులైన 20 మంది మేల్ నటులు, 15 నుంచి 45 ఏళ్ల వయసుల గల 15 మంది నటిలు, 5 నుంచి 10 ఏళ్ల వయసున్న పిల్లలు 5 గురు ఈ సినిమాలో మంచి పాత్రలకు తీసుకుంటామని "రామభద్రుడు" సినిమా టీమ్ తెలిపారు. ఆసక్తి గల నటీనటులు మీ పోర్ట్ ఫోలియా, వీడియోస్ ను 9347209006, 9849680717 నెంబర్స్ కు వాట్సాప్ చేయవచ్చు లేదా sriramulup 1991@gmail.com మెయిల్ చేయవచ్చు. వచ్చే నెల 13,14,15 తేదీల్లో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెం.3లో గల గోల్డెన్ గ్లోరీ గెస్ట్ హౌస్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆడిషన్స్ జరుగుతాయి.

# 'ఆకాశంలో ఒక తార' నుంచి బిజిలీగా రుహానీ శర్మ ఫస్ట్ లుక్

**ఉదయం సినిమా:** వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్ బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మరో ముఖ్యమైన పాత్రను మేకర్స్ పరిచయం చేశారు. ఈ సినిమాలో బిజిలీగా నటిస్తున్న రుహానీ శర్మ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కిటికీ పక్కన కూర్చుని కనిపిస్తున్న ఆమె సంప్రదాయ దుస్తుల్లో సింపుల్‌గా, అందంగా ఆకట్టుకున్నారు. ప్లజెంట్ ప్రెజెంటేషన్‌లో రుహానీ సహజమైన అందంతో మెరిసింది. బిజిలీ పాత్ర సినిమాలో ఎలాంటి మలుపులు తీసుకొస్తుందనే ఆసక్తిని ఈ ఫస్ట్ లుక్ పెంచుతోంది.అనుకోని సమయంలో కథలోకి ప్రవేశించి, అప్పటివరకు సాగుతున్న ప్రయాణానికి కొత్త వెలుగును తీసుకొచ్చే పాత్రగా బిజిలీని మేకర్స్ పరిచయం చేశారు. అనుకోకుండా ఎదురయ్యే ఓ పరిచయం.. ఆ ప్రయాణంలో ఊహించని అందమైన అనుభూతులను తీసుకొస్తుంది.ఇటీవల విడుదలైన 'ఆకాశంలో ఒక తార' టీజర్‌కు మంచి ఆసక్తి నెలకొంది. పెద్ద కలలతోముందుకు సాగాలనుకునే ఓ పల్లెటూరి అమ్మాయి చుట్టూ ఈ కథ తిరుగుతుంది. తన కలలను నిజం చేసుకునే ప్రయాణంలో హీరో ఆమెకు అండగానిలుస్తాడు. భావోద్వేగాలకు ప్రాధాన్యమిస్తూ, ఆశయాలు, అనుబంధాల నేపథ్యంలో ఈ సినిమా సాగనున్నట్లు టీజర్ సూచించింది.ఈ చిత్రానికి సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.